

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

30-8-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 211 పేజీలు : 10+4 వెల : 6.50



25 యేళ్లలోపు పెళ్లి చేసుకుంటే రివార్డు 5లో

ఇమ్రాన్‌కు తోషాఖానా కేసులో శిక్ష నిలిపివేత


# ఎల్‌పిజి సిలిండర్ రూ.200 తగ్గింపు

మధ్యతరగతి వంటింట్లో మందహాసం


సిసిఇఎ కీలక నిర్ణయం: కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్

'ఉజ్వల్' సబ్సిడీ రూ.400కు పెంపు

ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల వేళ కేంద్రం ప్రకటన

నిత్యావసరాల ధరలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు ఊరట






**న్యూఢిల్లీ, ఆగస్టు 29:** వంటగ్యాస్ సిలెండర్ ధరను తగ్గిస్తూ ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ (సిసిఇఎ) మంగళవారం కీలక నిర్ణయం తీసుకుంది. సిలెండర్ ధర రూ. 200 తగ్గించాలని కేంద్ర కేబినెట్ నిర్ణయించినట్లు కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్ మంగళవారం ఇక్కడ మీడియా సమావేశంలో వెల్లడించారు. తాజా తగ్గింపుతో పిఎం ఉజ్వల యోజన (పిఎంయువై) కింద పంపిణీ చేసే సిలెండర్లపై సబ్సిడీ రూ. 400కు పెరిగింది. ఉజ్వల స్కీమ్ కింద గృహావసరాలకు వినియోగించే సబ్సిడీ ఎల్‌పిజి సిలెండర్లను యేడాదికి 12 వరకూ తీసుకోవచ్చు. 14.2 కిలోల ఎల్‌పిజి సిలెండర్ ధర ప్రస్తుతం ఢిల్లీలో రూ. 1,103గా ఉందని ఇండియన్ ఆయిల్ కంపెనీ తెలిపింది. డొమెస్టిక్ ఎల్‌పిజి సిలెండర్ల ధర రూ. 200 తగ్గించాలని ప్రధానమంత్రి మోడీ నిర్ణయం ≫2



## జాబిల్లిపై ఖనిజాలు!

### కనుగొన్న ప్రజ్ఞాన్ రోవర్

**శ్రీహరికోట (తడ), ఆగస్టు 29 ప్రభాతవార్త:** ఇస్రో ప్రయోగించిన చంద్రయాన్-3 ప్రపంచ రికార్డు సాధించడమే కాకుండా దాని ఫలితాలు కూడా శాస్త్రవేత్తలకు అందుతున్నాయి. మంగళవారం సాయంత్రం ఇస్రో ప్రకటించిన మేరకు రోవర్ చంద్రుని దక్షిణ ధ్రువంపై ఖనిజాలు ఉన్నట్లు కనుక్కుంది. రోవర్‌లోని లేజర్ ఇండ్యూస్డ్ బ్రేక్ డౌన్ స్పెక్ట్రోస్కోప్ (ఎల్ఐబిఎస్) చంద్రుని దక్షిణ ధ్రువం వద్ద సల్ఫర్ ఉందని తొలిసారి కనుక్కుంది. ఎల్ఐబిఎస్ ఉపకరణం ఇప్పటికే జాబిల్లిపై హుషారుగా పరిశోధన ప్రారంభించేసింది. సల్ఫర్‌తో పాటు అల్యూమినియం, ≫2

## నేడు బిజెపిలోకి మాజీ మంత్రి కృష్ణయాదవ్

**హైదరాబాద్, ఆగస్టు 29 ప్రభాతవార్త:** మాజీ మంత్రి కృష్ణయాదవ్ బిజెపిలో చేరేందుకు సిద్ధమయ్యారు. బుధవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి సమక్షంలో చేరనున్నారు. బిఆర్ఎస్ పార్టీ బిసిల వ్యతిరేకం అంటూ బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆయన బిజెపిలో చేరాలని నిర్ణయించారు. మహారాష్ట్ర మాజీ గవర్నర్ సిహెచ్ విద్యాసాగర్ కుమారుడు వికాస్‌రావు కూడా కాషాయకండువా కప్పుకోనున్నారు. కాగా ఆయన వేములవాడ నుంచి బరిలో నిలువనున్నట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి బండిసంజయ్, ఓబిసి మోర్చా జాతీయ అధ్యక్షులు లక్ష్మణ్, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌లు పాల్గొననున్నారు.

## అర్చకుల గౌరవ వేతనం రూ.10 వేలకు పెంపు

### సిఎం కెసిఆర్‌కు మంత్రి ఇంద్రకరణ్ కృతజ్ఞతలు

**హైదరాబాద్, ఆగస్టు 29 ప్రభాతవార్త:** అర్చకులకు దూపదీప నైవేద్య పథకం కింద గౌరవ వేతనాన్ని రూ.6000 నుంచి రూ. 10000లకు పెంచుతూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినందుకు దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి కృతజ్ఞతులు తెలిపారు. ఉమ్మడి పాలనలో అర్చకులకు ధూపదీప నైవేద్య పథకం కింద రూ. 2500 మాత్రమే అందేవని, అర్చకులు ఇబ్బం దులు పడడం గుర్తించిన సిఎం కెసిఆర్ కెసిఆర్ రూ.2500 గౌరవ వేతనాన్ని రూ.6000పెంచారని అన్నారు. దూపదీప నైవేద్య అర్చకులు వేతనాలను రూ.6000 నుంచి రూ.10000లకు పెంచుతామని సిఎం కెసిఆర్ ప్రకటించి, ఇప్పుడు దానిని ≫2

## నల్లగొండ సీటు త్యాగం చేస్తా

### కాంగ్రెస్ ఎంపి కోమటిరెడ్డి



**హైదరాబాద్,ఆగస్టు 29,ప్రభాతవార్త:** వెనుకబడిన తరగతుల రాజకీయ సామాజిక అభివృద్ధికి నల్లగొండ సీటు త్యాగం చేస్తానని ఎంపి కొమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రకటించారు. గాంధీభవన్‌లో పిఈసి సమావేశంకు హాజరై ఆయన మాట్లాడుతూ బిసిలకు మద్దతు ప్రకటించారు. తన నియోజకవర్గంలో ఆరు దరఖాస్తులు వచ్చాయని అందరి బలాబలాలు పరిశీలిస్తామని ఆయన తెలిపారు. సమర్థులైన వారికే టికెట్లు ఇస్తామని తెలిపారు. పిఈసి సభ్యులతో ఏఐసిసి వన్ ≫2

# ఉరుములు, మెరుపులు!

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు29:** బిఆర్ఎస్ ముందస్తు టిక్కెట్ల ఖరారు అత్యధిక సిట్టింగ్‌లకు సంతోషంగా ఉన్నా, టిక్కెట్లు కోల్పోయిన సిట్టింగ్‌లు మాత్రం ఇంకా ఆందోళన చెందుతున్నారు. ప్రత్యక్షంగా పరోక్షంగా నిరసనలు వ్యక్తం చేస్తూనే ఉన్నారు.' నన్ను కోసి పడేశారు.. నేను చేసిన తప్పే ఏంటీ? ఉప్పల్ ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో కష్టనష్టాలకోర్చి ఉప్పల్‌లో పార్టీని కాపాడుకున్నామన తెలిపారు. బండారి లక్ష్మారెడ్డి పార్టీ జెండా ఎత్తారా? అని అడిగారు. బండారి లక్ష్మారెడ్డికి టిక్కెట్ ఇస్తారని ప్రశ్నించారు. లక్ష్మారెడ్డి ట్రస్టు పేరుతో కార్యక్రమాలు చేస్తున్నారని సుభాష్‌రెడ్డి విమర్శించారు. తాను,బొంతు రామ్మోహన్ ఉద్యమకారులమని ఆయన అన్నారు. టికెట్ ఖరారు చేసే ముందు కనీసం తనతో చర్చించలేదన్నారు. నన్ను కోసి పడేశారు. నేను చేసిన తప్పు ఏంటీ? అని ప్రశ్నించారు. మేకను బలిచ్చే ముందు కూడా దానికి నీళ్ల తాగిస్తారని అన్నారు. పార్టీ పేరుతో గుండాయిజం చేసిన వారు ఉన్నారు. డబ్బులు సంపాదించిన వారు ఉన్నారు. ఇంకా వారం పది రోజులు ఆగుదం, మార్పులు, చేర్పులు అని పెద్దలు అంటున్నారని తెలిపారు. పార్టీ పెద్దలు నన్ను ఎందుకు కలవడం లేదు? అని ప్రశ్నించారు. ప్రజలు వెంటే ఉంటా అని అన్నారు. తనను ఎందుకు తొలగించారో చెప్పాలని బిఆర్ఎస్ చీఫ్‌ను ప్రశ్నించారు. తన క్యాడర్‌ను ఆందోళనకు గురి చేయబోనని చెప్పారు. 10 రోజుల్లో భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తానని వెల్లడించారు. పార్టీ మారే విషయంపై ఇంకా నిర్ణయం తీసుకోలేదన్నారు. పార్టీలకతీతంగా పనిచేయాలని బిఆర్ఎస్ తనకు చెప్పలేదన్నారు. ఇతర పార్టీల నుంచి తనకు ఎలాంటి ఆఫర్ రాలేదన్నారు. అయితే బేతి సుభాష్‌రెడ్డి పార్టీ మారేందుకు సిద్ధమయ్యారనే ప్రచారం జరుగుతోంది, సుభాష్‌రెడ్డికి కాంగ్రెస్,బిజెపి నుంచి ఆఫర్లు ఉన్నాయని ఆయన వర్గం చెబుతోంది. భేతి సుభాష్‌రెడ్డి,బొంతు రామ్మోహన్‌లలో ఒకరికి టికెట్ వస్తుందని చాలా మంది అంచనా వేశారు. అయితే బిఆర్ఎస్ నాయకత్వం బండారి లక్ష్మారెడ్డికి టికెట్ కేటాయించింది. దీనిపై ఇరు వర్గాలు కూడా అసంతృప్తితో ఉన్నాయి, భేతీ సుభాష్‌రెడ్డి మంగళవారం కార్యకర్తలు,ముఖ్య అనుచరులతో సమావేశమయ్యారు. రాజకీయ భవిష్యత్తుపై కీలక నేతలతో చర్చలు జరిపారు.

తెలంగాణలో ప్రస్తుతం సాధారణ బదిలీలు లేనప్పటికీ రాజకీయ కారణాలతో ఎస్పీని బదిలీ చేసినట్లు సమాచారం. ఎమ్మెల్యే అల్లుడు కావడం వల్లే ఆయనపై బదిలీ వేటు పడిందనే చర్చ సాగుతోంది. మహబూబాబాద్ జిల్లా ఎస్పీగా ఉన్న శరత్ చంద్ర పవార్ తాజాగా ఆకస్మికంగా బదిలీ అయ్యారు. ఆయనను తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడమీ డిప్యూటీ డైరెక్టర్‌గా బదిలీ చేస్తూ సిఎస్ శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన స్థానంలో డిజిపి కార్యాలయంలోని మల్టీ ఏజెన్సీ ఆపరేషన్ సెంటర్(కమాండ్ కంట్రోల్) ఎస్పీగా ఉన్న గుండేటి చంద్రమోహన్‌ను ఎస్పీగా నియమించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఖానాపూర్ ప్రస్తుత ఎమ్మెల్యే రేఖానాయక్‌కు ఎస్పీ శరత్ చంద్ర పవార్ అల్లుడు.డిసెంబర్ 26,2021న మహబూబాబాద్ ఎస్పీగా బాధ్యతలు చేపట్టారు. అయితే ఆయన హఠాత్తుగా బదిలీ కావడం వెనుక రాజకీయకోణం దాగి ఉందనేప్రచారం జరుగుతోంది. బిఆర్ఎస్ ≫2



నన్ను కోసి పడేశారు... నేను చేసిన తప్పేంటి?: ఉప్పల్ ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి ఆవేదన



అసంతృప్తి ఎమ్మెల్యే రేఖా నాయక్ అల్లుడు ఎస్పీ శరత్‌చంద్ర పవార్‌పై హఠాత్తుగా బదిలీ వేటు



రాజయ్య మంత్రి పదవి పోవడానికి పాత్రధారి,సూత్రధారి కడియం శ్రీహరి: మందకృష్ణ మాదిగ

నర్సాపూర్ టికెట్ ఎందుకు పెండింగ్‌లో పెట్టారో అర్థం కావడం లేదు: ఎమ్మెల్యే మదన్‌రెడ్డి



పల్లా రాజేశ్వర్‌రెడ్డి చేష్టలు సిఎం కెసిఆర్ సంకల్పానికి విరుద్ధం: ఎమ్మెల్యే ముత్తిరెడ్డి



## నివాస ధ్రువీకరణ పత్రం చాలు

### స్థానికతపై హైకోర్టు కీలక తీర్పు

### మెడికల్ సీట్లరిజర్వేషన్లు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు29:** రాష్ట్రంలో మెడికల్ సీట్ల రిజర్వేషన్ల విషయంలో హైకోర్టు కీలక తీర్పు వెల్లడించింది. నాలుగు సంవత్సరాలు తెలంగాణలో చదివిన లేదా నివసించే వారే స్థానికులు అన్న నిబంధనను హైకోర్టు తప్పుపట్టింది. రాష్ట్రంలో శాశ్వతంగా ఉన్న వ్యక్తులకి ఆ నిబంధన వర్తించదని ప్రకటించింది. ఈ అంశంలో సంబంధిత అధికారుల నుంచి నివాస ధృవీకరణ పత్రం సమర్పిస్తే సరిపోతుందని స్పష్టం చేసింది. తెలంగాణ ప్రజలు తప్పనిసరి పరిస్థితులు ఎదురైనప్పుడు ఇతర ప్రాంతాల్లో చదివినంత మాత్రాన స్థానికత వర్తించదనడం తగదని తీర్పు ఇచ్చింది. రాష్ట్రం ఏర్పడ్డాక వైద్య కాలేజీల సంఖ్య 56కు పెరిగింది. దీంతో సీట్లు మొత్తం 8440కి చేరుకుంది. పాత విధానమే కొనసాగితే కొత్తగా నిర్మించిన 36 మెడికల్ కాలేజీల్లోనూ 15శాతం ≫2

# వచ్చేవారం 'స్క్రీనింగ్' కమిటీ భేటీ

15 నాటికి కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపిక పూర్తి

ప్రారంభమైన గెలుపు గుర్రాల ఎంపిక ప్రక్రియ



**హైదరాబాద్,ఆగస్టు 29 ప్రభాతవార్త:** తెలంగాణ శాసనసభ ఎన్నికల బరిలో నిలిపే అభ్యర్థుల ఎంపిక కోసం సెప్టెంబర్ మొదటి వారంలో స్క్రీనింగ్ కమిటీ సమావేశమై అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేయనున్నది. మంగళవారం గాంధీ భవన్‌లో టిపిసిసి అధ్యక్షుడు పిఈసి ఛైర్మన్ రేవంత్ రెడ్డి అధ్యక్షతన ప్రదేశ్ ఎన్నికల కమిటీ సమావేశం జరిగింది. సిఎల్‌పి నేత భట్టీ విక్రమార్క, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, సిడబ్ల్యుసి సభ్యులు దామోదర్ రాజనర్సింహా, ఎంపిలు ఉత్తంకుమార్‌రెడ్డి,కొమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎమ్మెల్యేలు శ్రీధర్‌బాబు, జగ్గారెడ్డి, సీతక్క, వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్ గౌడ్, అంజన్‌కుమార్ యాదవ్, మాజీ టిపిసిసి అధ్య క్షుడు పొన్నాల లక్ష్మయ్య, హనుమంతరావు, షబ్బీర్ అలీ, ప్రచార కమిటి ఛైర్మన్ మధుయాష్కీగౌడ్, రేణుక చౌదరి, బలరామ్‌నాయక్, సంపత్‌కుమార్,వంశిచందర్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి,ప్రేమసాగర్, సునితారావ్, శివసేనారెడ్డి, బలమూరి వెంకట్, జితేందర్ కమిటీ సభ్యులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.ఎంపిక అభ్యర్థుల జాబితా స్క్రీనింగ్ కమిటీకి నివేదిస్తారు. స్క్రీనింగ్ కమిటీ నివేదిక ఆధారంగా కేంద్ర ఎన్నికల కమిటి అభ్యర్థుల జాబితాను ప్రకటించే అవకాశం వుంటుంది. కేంద్ర ఎన్నిక కమిటీ దీనికి గాను ఐదు రోజులలోపు సమయం తీసుకొనే అవకాశం వుంది. సెప్టెంబర్ 15లోగా119 నియోజకవర్గాల అభ్యర్థుల పేర్లు ప్రకటించాలనే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం యోచిస్తున్నది.రాష్ట్రంలో గెలుపే దిశగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ అడుగులు వేస్తున్నది. బిఆర్ఎస్‌కు ధీటుగా ప్రజాబలం అర్థబలం ఉన్న అభ్యర్థులను బరిలో నిలుపనుంది. ఆగస్టు 17 నుంచి 25వరకు వెయ్యికి పైగా ఔతాహికుల దరఖాస్తుచేసుకున్నారు.రాష్ట్ర కాంగ్రెస్ ప్రదేశ్ ఎన్నికల కమిటి, టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అధ్యక్షతన మంగళవారం గాంధీ భవన్‌లో ఎన్నికల కమిటీ సమావేశం అయింది.దీనిలో పాల్గొన్న ఏఐసిసి రాష్ట్రవ్యవహారాల ఇంచార్జీ మాణిక్‌రావ్ ఠాక్రే ఏఐసిసి ఇంచార్జీ ≫2

## సెప్టెంబర్ 4న మురళీధర్ రాక

### ఎస్సీఎస్టీ బిసిలకు తొలిజాబితాలో టిక్కెట్లు

**హైదరాబాద్,ఆగస్టు 29ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల పేర్లు ఖరారు చేసేందుకు సెప్టెంబర్ 4న స్క్రీనింగ్ కమిటీచైర్మన్ మురళీధర్ సభ్యులు బాబాసిద్దికి జిగ్నేష్‌మేవాని హైదరాబాద్ రానున్నారని టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్ కుమార్‌గౌడ్ తెలిపారు. మంగళవారం ప్రదేశ్ ఎన్నికల కమిటి సమావేశం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిందని 119 నియోజకవర్గాలకు వచ్చిన 1006 దరఖాస్తులను పరిశీలించామని గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ తెలిపారు. గాంధీభవన్‌లో సెప్టెంబర్ 2న పిఎసి సమావేశం జరుగుతుందని ఆయన తెలిపారు. స్క్రీనింగ్ కమిటీ చైర్మన్, బృందంలోని సభ్యులు మూడు రోజులు హైదరాబాద్‌లో వుండి నాయకులతో మాట్లాడి నివేదిక ≫2

## స్వతంత్ర భారత వజ్రోత్సవాల ముగింపు వేడుకలకు సిద్ధం



### 1న ఘనంగా నిర్వహణకు ఏర్పాట్లు: సిఎస్ శాంతికుమారి

**హైదరాబాద్, ఆగస్టు 29 ప్రభాతవార్త:** స్వతంత్ర భారత వజ్రోత్సవ ముగింపు వేడుకలను సెప్టెంబరు 1వ తేదిన హెచ్ఐసిసిలో అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి తెలిపారు. స్వతంత్ర భారత వజ్రోత్సవ ముగింపు వేడుకల నిర్వహణ ఏర్పాట్లపై డా.బి. ఆర్ఎస్, అంబేడ్కర్ సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు డా.కెవి.రమణచారి, దేశపతి శ్రీనివాస్, డిజిపి అంజనీకుమార్‌లతో సహా పలువురు కార్యదర్శులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాంతికుమారి మాట్లాడుతూ ఈ వజ్రోత్సవ ముగింపు ఉత్సవానికి ముఖ్యమంత్రి కెసిఆర్ ముఖ్యఅతిథిగా హాజరు అవుతున్నారన్నారు. శుక్రవారం మధ్యాహ్నం జరిగి ఈ సమావేశానికి మంత్రులు, పార్లమెంటు సభ్యులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్యేలు, వివిధ కార్పోరేషన్‌ల చైర్మన్‌లు, మేయర్‌లు, మున్సిపల్ చైర్ పర్సన్లు, జిల్లా పరిషత్ చైర్మన్లు, జెడ్‌పిటిసిలు, మండల పరిషద్ అధ్యక్షులు, డిసిసిబి, రైతుబంధు సమితిల అధ్యక్షులు, ఆల్ ఇండియా సర్వీసు అధికారులతో సహా పలువురు ప్రముఖలు పాల్గొంటాని వివరించారు. ఈ కార్యక్రమంలో దాదాపు గంటసేపు దేశభక్తి, స్వాతంత్రోద్యమ స్ఫూర్తిని కలిగించే పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. అనంతరం ముఖ్యమంత్రి సందేశం ఉంటుందన్నారు. ఈ వజ్రోత్సవ ముగింపు వేడుకలకు ఏవిదమైన ఇబ్బందులు కలుగకుండా ≫2

# తెలంగాణలో టిడిపి ఒంటరి పోటీ



రాబోయే రోజుల్లో పరిస్థితులను బట్టి పొత్తులు

ఎపిలో 'ముందస్తు' పై చర్చ

న్యూఢిల్లీలో చంద్రబాబు

**అమరావతి, ఆగస్టు 29, ప్రభాతవార్త ప్రతినిధి:** రానున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో తెదేపా పోటీ చేస్తుందని పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. అంతేకాకుండా తమ పార్టీ ఒంటరిగానే ఎన్నికల బరిలోకి దిగుతుందని చెప్పారు. తన న్యూఢిల్లీ పర్యటనలో భాగంగా మంగళవారం ఆయన జాతీయ మీడియా చిట్‌చాట్‌లో పాల్గొన్నారు. ఎన్నిస్థానాల్లో ఎక్కడెక్క పోటీ అనేదానిపై కమిటీ వేశామన్నారు. తెలంగాణలో భాజపాతో పొత్తుపై ఇప్పటికే ఆలస్యమైందని తెలిపారు. అంతేకాకుండా ఎపిలో పొత్తులపై కీలక వ్యాఖ్యలు చేశారు. రాబోయే రోజుల్లో పరిస్థితులనుబట్టి పొత్తులుంటాయన్నారు. అంతేకాకుండా ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణమే మా లక్ష్యం అని చంద్రబాబు పేర్కొన్నారు. గత నాలుగున్నరేళ్లలో ఎపి సర్వనాశనం అయ్యిందన్నారు. రాష్ట్రంలో జగన్ గ్రాఫ్ విపరీతంగా పడిపోయిందని వ్యాఖ్యానించారు. ప్రజలు జగన్‌ను ఇంటికి పంపేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. జగన్‌లాంటి చెత్త రాజకీయాలు చేసే నాయకుడు ఎవరూ లేరని అన్నారు. ఆయన ఓ సైకో అని సొంత బాబాయినే చంపించారన్నారు. జగన్‌కారణంగా ఎపి పూర్తిగా నాశనమైందని అన్నారు. అంతేకాకుండా నాపై చాలా కేసులు పెట్టారని, అసలు ఎన్ని కేసులు ఉన్నాయో నాకే తెలియదని అన్నారు. ఎపి బాగుపడాంటే జగన్‌ను గద్దె దించాలన్నారు. జగన్ రాజకీయాల్లో ఓ పిల్లోడని, రాజకీయంగా అనుకున్న అనుభవం ఎంతా? అని ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్‌లో కూడ ముందస్తు ఎన్నికలు అనే చర్చ జరుగుతోందని చెప్పారు.

# బల్దియా వద్ద ఉద్రిక్తత

### పెండింగ్ బిల్లులు చెల్లించాలంటూ పట్టుబట్టిన కాంట్రాక్టర్లు

### కుటుంబ సభ్యులతో కలిసి ఆందోళన.. అరెస్టులు

**హైదరాబాద్, ఆగస్టు 29 ప్రభాతవార్త:** తమకు పెండింగ్‌లో ఉన్న బకాయిలను చెల్లించాలని, పెద్ద కాంట్రాక్టర్లకు మాత్రమే మద్దతు ఇస్తున్నారని ఆరోపిస్తూ బల్దియా కాంట్రాక్టర్లు మంగళవారం ఉదయం హైదరాబాద్ మహానగర పాలక సంస్థ(జిహెచ్ఎంసి) ప్రధాన కార్యాలయాన్ని ముట్టడించారు. జిహెచ్ఎంసి వ్యవహరిస్తున్న తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిరసన చేపట్టారు. జిహెచ్ఎంసి కార్యాలయ ముందు ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. కార్యాలయానికి పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎవరిని జిహెచ్ఎంసి కార్యాలయంలోని అనుమతించలేదు. పెండింగ్‌లో ఉన్న బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేస్తూ కాంట్రాక్టరు జిహెచ్ఎంసి కార్యాలయాన్ని ముట్టడించారు. రూ.1000కోట్ల వరకు బిల్లులు బకాయిలు ఉన్నాయని, తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. బల్దియా కాంట్రాక్టర్లు వారి కుటుంబ సభ్యులతో కలిసి ధర్నాకు దిగారు. ఈ క్రమంలో పరిస్థితులు ఉద్రిక్తతకు దారితీయడంలో పోలీసులు పలువురు కాంట్రాక్టర్లను అదుపులోకి తీసుకున్నారు. ఇప్పటికే రూ.1000కోట్ల రూపాయల వరకు బకాయిలు ఉన్నాయని, పనులు చేసి బిల్లుల కోసం నెలల తరబడి ఎదురుచూడాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. చిన్నచిన్న తాము అప్పులు చేసి పనులు చేస్తూ తొమ్మిది నెలల నుంచి బిల్లులు చెల్లించలేదన్నారు. పెద్ద కాంట్రాక్టర్లకు మాత్రమే బిల్లులు చెల్లిస్తున్నారని, తమ లాంటి చిన్న కాంట్రాక్టర్లకు బిల్లులు ఇవ్వాలని లేకపోతే పనులు బంద్ చేసి వరుసగా ఆందోళన చేపడతామన్నారు. ధర్నాలో జిహెచ్ఎంసి కాంట్రాక్టర్ల అసోసియేషన్ రామకృష్ణారెడ్డి, సెక్రటరీ సురేందర్‌సింగ్, హస్మంత్‌సాగర్‌లు పాల్గొన్నారు.



భారత్‌లోని అరుణాచల్ తమ దేశంలో చూపుతూ చైనా అధికారకంగా రిలీజ్ చేసి మ్యాప్

# జమ్మూ కాశ్మీర్‌కు 'యూటీ' హోదా శాశ్వతం కాదు

## సుప్రీంకోర్టులో సమాధానం ఇచ్చిన కేంద్రం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు29:** జమ్మూ కశ్మీర్‌కు కేంద్ర పాలిత హోదా శాశ్వతం కాదని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. ఇందుకు సంబంధించి పూర్తి సమాచారాన్ని ఆగస్టు 31న ధర్మాసనం ముందు ఉంచుతామని వెల్లడించింది. జమ్ముకశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరించడానికి ఏదైనా కాలపరిమితి ఉందా? అని భారత సర్వోన్నత న్యాయస్థానం అడిగిన ప్రశ్నకు కేంద్రం ఈ విధమైన సమాధానం ఇచ్చింది. ఆర్టికల్ 370 రద్దును సవాలు చేస్తూ దాఖలైన పిటీషన్లపై సుప్రీంకోర్టు మంగళవారం విచారణ కొనసాగించింది. ఈ సందర్భంగా వాదనలు విన్న చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం... జమ్మూ కశ్మీర్‌లో ఎన్నికల ప్రజాస్వామ్యంమ ఎంతో ముఖ్యమని పేర్కొంది. రాష్ట్ర హోదా పునరుద్ధరణ ఎంతో కీలకమని ధర్మాసనం స్పష్టం చేసింది. ఇందుకు సంబంధించి కేంద్రం వద్ద ఎటువంటి ప్రణాళిక ఉందని ప్రశ్నించింది. కేంద్రం తరఫున సోలిసిటర్ జనరల్ తుషార్ మెహతా బదులిచ్చారు.' జమ్మూ కశ్వీర్‌కు కేంద్ర పాలిత హోదా శాశ్వతం కాదు. లద్దాఖ్‌కు సంబంధించినంత వరకు యూటీ హోదా మరికొంతకాలం కొనసాగే అవకాశం ఉంది' అని తుషార్ మెహతా పేర్కొన్నారు. అయితే, ఇందుకు సంబంధించి పూర్తి వివరణను ఆగస్టు 31న ధర్మాసనానికి తెలియజేస్తానని అన్నారు. సొలిసిటర్ జనరల్ అభ్యర్థనను విన్న సుప్రీం కోర్టు ధర్మాసనం...ఎజాతీయ భద్రత అంశం దృష్ట్యా రాష్ట్ర పునర్వవస్థీకరణను అంగీకరిస్తున్నప్పటికీ... ప్రజాస్వామ్యం ముఖ్యం. సరైన కాలపరిమితితో ప్రస్తుత పరిస్థితికి ముగింపు పలకాల్సిన అవసరం ఉంది. ఎప్పటిలోగా వాస్తవిక ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరిస్తారో మాకు చెప్పాలి' అని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ప్రభుత్వ స్పందనను తెలియజేయాలని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతాతో పాటు అటార్నీ జనరల్ ఆర్. వెంకటరమణిలకు సుప్రీం ధర్మాసనం సూచించింది.

# అక్టోబర్ 2 నుంచి 'ఆడుదాం ఆంధ్ర'

**తాడేపల్లిగూడెం,ఆగస్టు29,ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి క్రీడలను ప్రోత్సహించే విధంగా అక్టోబర్ 2 నుంచి ,ఆడుదాం ఆంధ్రా" పేరుతో ప్రత్యేక కార్యక్రమం చేపట్టారని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్) డైరెక్టర్ కర్రి విజయలక్ష్మి భాస్కర్‌రావు వెల్లడించారు. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో మంగళవారం జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. మన పిల్లలు చదువుతో పాటు క్రీడల్లోను జాతీయ,అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా రాణించాలనే లక్ష్యంతో సిఎం జగన్ క్రీడల ప్రోత్సహానికి అనేక కార్యక్రమాలు చేపట్టారని ఆమె పేర్కొన్నారు. సిఎం కప్ పేరుతో గ్రామ నుంచి జిల్లా స్థాయి వరకు క్రీడా పోటీలు నిర్వహిస్తూ క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నారన్నారు. ఇపుడు తాజాగా అక్టోబర్ 2వ తేదీ నుంచి సరికొత్తగా ఆడుదాం ఆంధ్రా పేరుతో ప్రత్యేక కార్యక్రమం చేపట్టారన్నారు. ఇందులో భాగంగా జిల్లాలోని 535 సచివాలయాలు ద్వారా ఆడుదాం ఆంధ్రా లో ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. గాంధీ జయంతి రోజైన అక్టోబర్ 2వ తేదీన ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. 17 సంవత్సరాలు దాటిన వారికి క్రికెట్, ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, బ్యాడ్మింటన్ ఇలా ఐదు ప్రధాన క్రీడాంశాలలో పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామ స్థాయి నుంచి పట్టణం, నియోజకవర్గం, జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయిలో ఈ పోటీలు జరుగుతాయని తెలియజేసారు. పోటీలలో విజేతలకు మంచి బహుమతులు అందజేస్తారని చెప్పారు.

# సెప్టెంబర్‌లోనూ ఎండ మంటలే

## వర్షాలు అంతంతే అంటున్న వాతావరణ శాఖ

**హైదరాబాద్, అగస్టు 29, ప్రభాతవార్త:** వచ్చే సెప్టెంబరు నెలలో కూడా ఎండల మంటే మండనున్నాయి. నైరుతి రుతుపవనాలు ఆలస్యంగా రాష్ట్రంలో ప్రవేశించినప్పటికీ కొన్ని రోజుల పాటు కుండపోత వర్షాలు కురిసి తదుపరి మాయం అయ్యాయి. పది రోజుల్లోనే అవసరానికి మించి కురిసిన వర్షాలతో రైతులకు కడగండ్లే మిగిలాయి. ఇక వర్షం చూసి నాట్లు వేసిన రైతులు ఇప్పుడు ప్రతీ రోజూ ఆకాశం వైపు చూస్తూ మబ్బులు, వర్షాల కోసం ఎదురు చూస్తున్నా ఫలితం మాత్రం కనిపించడం లేదు. ఈ పరిస్థితుల్లో వచ్చే నెలలో కూడా ఎండలు మండుతాయని వాతావరణ కేంద్రం వెల్లడించింది. 1972 తర్వాత అగస్టు నెలలో రాష్ట్రంలో ఈ సారే అత్యల్పంగా వర్షపాతం నమోదైంది. ఈ నెలలో కేవలం 74.4 మిల్లీ మీటర్ల వర్షపాతం మాత్రమే రికార్డయింది. ఇది సాధారణం కంటే 60 శాతం తక్కువ కావడం గమనార్హం. కనీసం సెప్టెంబరు నెలలో అయినా మంచి వర్షాలు కురుస్తాయని ఆశతో ఉన్న రైతులకు వాతావరన శాఖ చేదువార్త అందించింది. వచ్చే నెలలోనూ వర్షాభావ పరిస్థితులు ఉంటాయని అంచనా వేసింది. దాదాపు ఎనిమిదేళ్ల తర్వాత ఈ ఏడాది రుతుపవనాలు అత్యంత బలహీనంగా మారాయి. ఎల్‌నినో ప్రభావం కారణంగా సెప్టెంబరు నెలలోనూ వర్షాలు ఎక్కువగా కురిసే అవకాశం కనిపించడం లేదని తెలిపింది. వాస్తవానికి ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు ఆలస్యంగా వచ్చాయి. దీంతో దేశంలో ఈ ఏడాది జూనన నెలలో లోటు వర్షపాతం ఏర్పడింది. తదుపరి రుతుపవనాలు చురుగ్గా మారడంతో దేశ వ్యాప్తంగా మంచి వర్షపాతం నమోదైంది. కానీ తెలంగాణల మాత్రం వర్షం కొన్ని జిల్లాలకే పరిమితమైంది. కనీసం సెప్టెంబరు నెలలో అయినా వర్షాలు కురుస్తాయని కళ్లల్లో వత్తులు పెట్టుకుని ఎదురు చూస్తున్న రైతులకు ఈ నెల కూడా అంతంత మాత్రం వర్షాలే అని వాతావరణ శాఖ అందించిన సమాచారం వారిని తీవ్ర నిరాశకు గురిచేస్తోంది.

# ఎల్‌పిజి సిలిండర్ రూ.200 తగ్గింపు

≫ తీసుకున్నారని, రక్షాబంధన్ కానుకగా దేశంలోని మహిళలందరికీ మోడీ ఇచ్చిన కానుక ఇదని కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ తెలిపారు. మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్, రాజస్థాన్ సహా మొత్తం 5 రాష్ట్రాలకు త్వరలో అసెంబ్లీఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ఎల్‌పిజి సిలెండర్ ధరను కేంద్రం తగ్గించడం ప్రాధాన్యత సంతరించుకుంది.మధ్యతరగతి జీవులకు కేంద్రం ఉపశమనం కలిగించింది. నిత్యావసరాల ధరలన్నీ కొద్ది నెలలుగా పెరుగుతూ పోతున్న నేపథ్యంలో వీరికి కాస్త ఊరట కలగనున్నది. ఎల్‌పిజి సిలెండర్ ధరను తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం. సిలెండర్ ధర రూ. 200 మేరకు తగ్గించనుందని, రాబోయే 24 గంటల్లో కేంద్రం ఈ మేరకు నిర్ణయం కీలక ప్రకటన చేయనున్నది. ప్రస్తుతం ఎల్‌పిజి సిలెండర్ ధర రూ. 1,100 వరకూ ఉన్నది. రాగల కాలమంతా ఎన్నికల సీజన్ కావడం, ఆకాశన్నంటుతున్న నిత్యావసరాల ధరల వ్యవహారం ఎన్నికల అంశం కానుండటంతో కేంద్రం ఎల్‌పిజి ధరల తగ్గింపు నిర్ణయాన్ని సీరియస్‌గా తీసుకున్నట్లు చెబుతున్నారు. టమోటా ధరలు ఇప్పటికీ వార్తల్లో నిలుస్తుండగా, భవిష్యత్తులో ఉల్లిపాయల ధరలు టమోటా ధరలను మించిపోనున్నాయని బలంగా వినిపిస్తోంది. కేంద్ర ప్రభుత్వం ధరలపై అదుపునకు పలు చర్యలు తీసుకుంటున్నప్పటికీ ఆశించిన స్థాయిలో ధరలు తగ్గలేదనే అభిప్రాయం కూడా వినియోగదారుల్లో వ్యక్తం అవుతోంది.

**ధరల తగ్గింపుతో కమలదళానికి ఏ మేరకు లాభం?**

ఎల్‌పిజి ధరల తగ్గించడం వల్ల త్వరలో జరగనున్న మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్, రాజస్థాన్ ఎన్నికల్లో బిజెపికి లాభించే అవకాశాలు ఉండవచ్చని చెబుతున్నారు. మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శివరాజ్‌సింగ్ సోమవారం పలు ఎన్నికల హామీలు ఇచ్చారు. రూ. 450 కే సిలెండర్ ఇస్తామన్న హామీ ఇందులో ఒకటి. శ్రావణ మాసంలో సిలెండర్ రూ. 450కే ఇస్తున్నామని, 1.25 కోట్ల మంది మహిళలకు రూ. 250 చొప్పున వారి ఖాతాల్లో నేరుగా వేస్తున్నామని ప్రకటించారు. తక్కిన రూ. 1000 (లాడ్లీ బెహ్నా యోజన) సెప్టెంబరులో జమ చేస్తామని ప్రకటించారు.

# ఉరుములు, మెరుపులు!

≫ అధినేత,సిఎం కెసిఆర్ ఇటీవల అసెంబ్లీ అభ్యర్థులను ప్రకటించినా రేఖా నాయక్ పేరు జాబితాలో లేదు. ఆమె స్థానంలో భూక్యా జాన్సన్ నాయక్‌కు టికెట్ కేటాయించారు. దీంతో ఆమె తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. బిఆర్ఎస్ నాయకత్వం తనను మోసం చేసిందని మండిపడ్డారు. టిక్కెట్ ఇవ్వకునా మళ్లీ పోటీ చేస్తానన్నారు. ఈ నేపథ్యంలో ఆమె కాంగ్రెస్‌లోకి వెళ్లేందుకు సిద్ధమయ్యారు. గాంధీభవన్‌లో ఆమె తరఫున దరఖాస్తు కూడా సమర్పించారు. రేఖా నాయక్ భర్త శ్యామ్ నాయక్ ఇటీవలే కాంగ్రెస్‌లో చేరారు. తాను కాంగ్రెస్ నుంచి వచ్చానని, మళ్లీ కాంగ్రెస్‌లోకి వెళ్తానని ఆమె చెప్పారు. ఆమె ప్రకటన వెలువడిన కొద్దిసేపటికే ఆమె అల్లుడు శరత్‌చంద్ర పవార్‌ను హఠాత్తుగా బదిలీ చేశారు.

స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ స్థాయి మాదిగల అస్తిత్వ,ఆత్మగౌరవ సదస్సులో ఎమ్మెల్సీ కడియం శ్రీహరిపై మందకృష్ణ మాదిగ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆనాడు రాజయ్య డిప్యూటీ సిఎం పదవి పోవడానికి, నేడు ఎమ్మెల్యే టికెట్ రాకపోవడానికి కడియం శ్రీహరి కారణం అంటూ ఆయన విమర్శించారు. కడియం శ్రీహరి గుంటనక్కలాంటోడని, అంతకన్నా హీనమైన వ్యక్తి, అక్కడ దొర కెసిఆర్ అయితే, ఇక్కడ దొర కడియం శ్రీహరి అంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశాడు. రాజయ్యను బర్తరఫ్ చేసినప్పుడు కారణం చెప్పలేదని, రాజయ్యపై చేసింది కేవలం ఆరోపణలు మాత్రమేనని మహిళా కమిషన్ రుజువు చేసిందని ఆయన అన్నారు. మాదిగల ఆస్తిత్వం,ఆత్మగౌరవం మీద దెబ్బ తీసే కుట్ర చేసిన వ్యక్తి కడియం శ్రీహరి అంటూ మందకృష్ణ ఆరోపించారు. ఎమ్మెల్యే రాజన్నకే మళ్లీ టిక్కెట్ కేటాయించాలని 99శాతం మంది కోరుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. ఈనెల 21న ప్రకటించిన బిఆర్ఎస్ అభ్యర్థుల జాబితాలో నర్సాపూర్ టికెట్ పెండింగ్‌లో పార్టీ అధిష్టానం పెట్టింది. గత వారం నుంచి ఎమ్మెల్యే వరుసగా ఆందోళనలు చేస్తున్నారు. ఈసారి నర్సాపూర్ టికెట్ నాకే రావాలని, టికెట్ ఎందుకు ఆపారో నాకు తెలియదన్నారు. సునీతా లక్ష్మారెడ్డిపై మదన్‌రెడ్డి వ్యాఖ్యలు చేశారు. ఆమెకు మహిళా కమిషన్ ఛైర్మన్ పదవి ఇచ్చి కేబినెట్ హోదా కల్పించారని, ఆమెకు ఎమ్మెల్సీ ఇచ్చినా నాకు ఇబ్బంది లేదన్నారు. నాకు మాత్రం నర్సాపూర్ టిక్కెట్ కావాలని అంటూ ఆయన డిమాండ్ చేశారు. జనగామ ఎమ్మెల్సీ ముత్తిరెడ్డికి కూడా ఈసారి టికెట్ ప్రకటించలేదు. దీంతో ఆయన ఆవేదన చెందుతున్నారు. ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డిపై ఆయన తీవ్ర విమర్శలు చేస్తున్నారు. ఈ మధ్య పల్లా రాజేశ్వర్‌రెడ్డి డబ్బు సంచులతో స్థానిక నాయకులను ప్రభావితం చేసే ప్రయత్నం చేస్తున్నారని యాదగిరిరెడ్డి ఆరోపించారు. పల్లా చేష్టలు సిఎం కెసిఆర్ సంకల్పానికి విరుద్ధంగాఉన్నాయని పేర్కొన్నారు. ప్రతిపక్షాలకు సవాల్ విసురుతున్నా... ముత్తిరెడ్డి జనగామ నియోజకవర్గంలో ఎక్కడ కబ్జా చేసిండో నిరూపిస్తే ప్రాణ త్యాగానికైనా సిద్దంగా ఉన్నానని ఆయన పేర్కొన్నారు.




జమ్మూలో మంగళవారం ఆందోళన చేస్తున్న పాక్‌ఆక్రమిత కాశ్మీర్ శరణార్థులు

# వచ్చేవారం 'స్క్రీనింగ్' కమిటీ భేటీ

≫ కార్యదర్శులతో పాటు 26 మంది ప్రదేశ్ కమిటీ సభ్యులు పార్టీ అనుబంధసంఘాల ప్రతినిధులు కలిసి దరఖాస్తులను పరిశీలించడంతోపాటు ఎంపిక ప్రక్రియను మొదలు పెట్టారు. పెద్దపల్లి జిల్లా మంథనిలో శ్రీధర్‌బాబుకు పోటీగా ఒక దరఖాస్తు వచ్చింది. కొడంగల్ అసెంబ్లీ స్థానంకు రేవంత్ రెడ్డిది ఒకే ఒక్క దరఖాస్తు వచ్చింది. జగిత్యాలలో కూడా ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి వ్యతిరేకంగా ఎవరు కూడా పోటీలో బరిలో వుంటానని దరఖాస్తు చేసుకోలేదు. 34 నియోజకవర్గాలలో పదికన్నా ఎక్కువ మంది సీటుకోసం ఆర్జీలు పెట్టుకున్నారు. మిగితా 85 నియోజకవర్గాలలో సింగిల్ డిజిట్ దరఖాస్తులు వచ్చాయి. ఔత్సాహికుల సీనియార్టీ పార్టీ పట్ల వారి విధేయత, విజయావకాశాలు పరిణగణలోకి తీసుకొని మూడు పేర్ల చొప్పున ఎంపిచేస్తారు. వివాదరహిత, ఒకేదరఖాస్తు సీనియర్ నాయకుడు తదితర అంశాలను పరిగణలోకి తీసుకొని 35 నుంచి 40 నియోజకవర్గాల వరకు ఒకే అభ్యర్థిని ప్రతిపాదించే అవకాశం ఉన్నట్లు గాంధీభవన్ వర్గాలు చెబుతున్నాయి.మిగిలిన స్థానాలకు ముగ్గుర్ని ఎంపిక చేసి స్క్రీనింగ్ కమిటీకి నివేదిస్తుంది. స్క్రీనింగ్ కమిటీ ఔత్సాహిక అభ్యర్థుల పూర్తి సమాచారం తెప్పించుకొని పరిశీలిస్తుంది. సెప్టెంబర్ మొదటి వారంలో స్క్రీనింగ్ కమిటి సమావేశం కానున్నది. తరువాత తొలి జాబితా విడఉదల చేసే అవకాశం వున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడిస్తున్నాయి. వీలైనంత తొందరగాసెప్టెంబర్ 15 లోగా 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో అభ్యర్థులను ప్రకటించనున్నారు.

# స్వతంత్ర భారత వజ్రోత్సవాల ముగింపు వేడుకలకు సిద్ధం

≫ సంబంధిత అధికారులందరూ విస్తృతస్థాయిలో ఏర్పాట్లు చేయాలన్నారు.ఈసమావేశంలో ముఖ్యకార్యదర్శులు శైలజారామయ్యర్, సందీప్‌కుమార్ సుల్తానియా, జితేందర్, కార్యదర్శులు శ్రీనివాసరాజు, రిజ్వీ, బుద్ధ ప్రకాష్, సైదరాబాద్ పోలీసు కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, జలమండలి ఎండి దానకిషోర్, జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్ రోస్, ఫైర్ సర్వీస్ డిజి నాగిరెడ్డి, సమాచార పౌర సంబంధాల స్పెషల్ సెక్రటరీ అశోక్‌రెడ్డి, టిఎస్ఐఐసి ఎండి నర్సింహారెడ్డి, పురపాలక శాఖ డైరక్టర్ పమేలా సత్పత్తి, పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ హనుమంతరావు, సాంస్కృతికశాఖ సంచాలకులు మామిడి హరికృష్ణలు పాల్గొన్నారు.

# నివాస ధ్రువీకరణ పత్రం చాలు

≫ ఉమ్మడి కోటాను పాత 20 కాలేజీలకే పరిమితం చేస్తూ నిబంధనలను సవరించింది. రాష్ట్ర విద్యార్థులకు డాక్టర్ కావాలనే వారికి మార్గం సులభం చేసిందని, స్థానికంగా ఉండేవారికి లాభం చేకూరేలా నిబంధనలు సవరించిందని వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. అదనంగా వచ్చిన వైద్య సీట్లను ప్రతి ఒక్క విద్యార్థి వినియోగించుకోవాలని కోరారు. రాష్టం ఏర్పడిన తర్వాత వైద్య విద్యలో తెలంగాణ ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు.

# 2న ఎపి సిఎం జగన్ విదేశ పర్యటన

**విజయవాడ,ఆగస్టు29,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ సీఎం జగన్ సెప్టెంబరు2న విదేశీపర్యటనకు వెళ్ళనున్నారు.ఇందుకోసం ఇప్పటికే సీబీఐ కోర్టు అనుమతి కోసం పిటిషన్ దాఖలు చేసారు.ఈ నెల 30న ఇందుకు సంబంధించి సీబీఐ కోర్టు తన నిర్ణయాన్ని వెల్లడించనున్నది.కొద్దినెలల కితం సీఎం జగన్‌కు విదేశాలకు వెళ్ళేందుకు సీబీఐ కోర్టు అనుమతినిచ్చింది.అయితే సీఎం జగన్ అప్పట్లో తన పర్యటన వాయిదా వేసుకున్నారు.ఇప్పుడు ఆయన విదేశీ పర్యటనకు సతీసమేతంగా వెళ్ళేందుకు సన్నద్ధమవుతున్నారు, ప్రస్తుతం అందుబాటులోకి వచ్చిన విదేశీ పర్యటనను అనుసరించి, ఆయన సెప్టెంబరు1 నాటికే కడప జిల్లాకు చేరుకుంటారు.సెప్టెంబరు2 ఉదయం ఆయన ఈడ్పులపాయలో తన తండ్రి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి కార్యక్రమాల్లో పాల్గొంటారు.,ఆ తరువాత ఆయన లండన్ పర్యటనకు బయలుదేరి వెళ్తారు,సీఎం జగన్ అక్కడ చదువుకుంటున్న తన కుమార్తె వద్దకు వెళ్ళనున్నట్లు సమాచారం!

## SINGAM KUIL GREEN TUESDAY

DrawDate on:29/08/23

DAY - SINGAM SERIES Dr No:202
1st Prize Rs.100000/- 521426
2nd Prize Rs.7000/- 51775
3rd Prize Rs.3500/-
13074 13510 18628 21392 32548
38467 39683 64004 75816 78542
4th Prize Rs.200/-
0845 1167 1214 1794 1870 5595 7298
8521 8685 9921
5th Prize Rs.100/-
0005 0219 0913 1750 3464 4113 6522
6881 8243 8551
6th Prize Rs.50/-
0018 1227 3111 4974 6750 7982 9370
0064 1494 3268 5332 6824 8088 9396
0273 1573 3370 5379 6851 8202 9495
0414 1701 3400 5511 6875 8360 9526
0419 2040 3415 5612 6884 8477 9537
0708 2102 3700 5889 6987 8549 9604
0741 2135 3752 5906 7010 8609 9723
0848 2185 4471 5944 7351 8799 9751
0872 2215 4533 5977 7582 8818 9822
0874 2284 4535 6103 7672 8911 9977
0911 2533 4579 6109 7687 9011
0945 2625 4581 6268 7733 9022
1085 2980 4597 6310 7809 9223
1142 3013 4703 6611 7811 9258
1177 3092 4843 6731 7945 9296

DAY - KUIL SERIES Dr No:202
1st Prize Rs.100000/- 418397
2nd Prize Rs.7000/- 06574
3rd Prize Rs.3500/-
13879 22381 32609 49439 53847
64484 68333 70669 80940 94561
4th Prize Rs.200/-
0319 0648 0914 1610 4906 5180 6721
6944 9279 9448
5th Prize Rs.100/-
0121 0970 4373 4452 4972 5907 5997
7250 8809 9451
6th Prize Rs.50/-
0069 1775 3209 4567 6438 7822 9009
0122 1886 3262 4604 6460 7835 9165
0267 2004 3349 4627 6835 7890 9353
0282 2316 3623 4717 7024 7909 9360
0350 2351 3726 4888 7101 7951 9582
0593 2377 3833 5114 7110 8179 9677
0687 2402 3977 5144 7121 8236 9727
0768 2738 4024 5208 7182 8282 9761
0979 2783 4082 5215 7379 8297 9868
1241 2811 4108 5495 7468 8341 9968
1405 2849 4322 5545 7591 8447
1504 2924 4348 5803 7605 8486
1534 3027 4410 5897 7763 8536
1709 3053 4458 6133 7806 8543
1741 3086 4495 6289 7807 8586

## ROSA DEAR SUPER TUESDAY

DrawDate on:29/08/23

DAY - ROSA SERIES Dr No:202
1st Prize Rs.100000/- 387180
2nd Prize Rs.7000/- 91349
3rd Prize Rs.3500/-
19002 21907 22005 39080 40940
46484 58654 63051 83238 93338
4th Prize Rs.200/-
1251 2563 3465 3602 3922 4252 4352
4374 6422 7795
5th Prize Rs.100/-
0246 1483 2070 3659 6877 7502 8106
8190 9658 9730
6th Prize Rs.50/-
0050 1501 2877 4516 5560 7109 8907
0099 1639 2890 4653 5629 7128 9019
0262 1953 3067 4704 5632 7131 9173
0277 1987 3072 4782 5654 7836 9377
0436 2064 3489 4967 5660 7843 9516
0466 2092 3612 4986 5851 7948 9601
0585 2134 3643 4998 5872 8144 9668
0847 2166 3721 5021 5916 8189 9687
1112 2243 3816 5039 6023 8236 9786
1137 2331 3902 5202 6067 8332 9867
1211 2348 3977 5274 6119 8397
1221 2705 4019 5277 6139 8443
1289 2730 4254 5299 6557 8449
1310 2753 4259 5531 6653 8594
1327 2816 4411 5547 6829 8626

DAY - DEAR SERIES Dr No:202
1st Prize Rs.100000/- 978400
2nd Prize Rs.7000/- 95525
3rd Prize Rs.3500/-
07784 20860 28174 31273 33381
33540 60102 69015 86216 95964
4th Prize Rs.200/-
0708 1059 1370 3952 5156 5584 6786
7158 8525 9807
5th Prize Rs.100/-
0729 3387 4509 5546 5969 6069 6470
7739 7897 7917
6th Prize Rs.50/-
0087 1053 1956 4030 6088 7270 8842
0170 1175 2014 4072 6138 7485 8916
0193 1197 2210 4266 6166 7495 8942
0221 1265 2302 4267 6173 7555 9496
0257 1275 2611 4403 6214 7601 9502
0276 1301 2844 4594 6230 7676 9507
0320 1322 3147 4617 6295 7681 9550
0505 1422 3481 4970 6526 7771 9662
0515 1426 3564 5395 6560 7865 9742
0591 1620 3656 5396 6567 8468 9892
0671 1681 3668 5424 6954 8545
0690 1734 3842 5536 7148 8624
0742 1793 3865 5925 7167 8727
0920 1862 3962 5998 7190 8767
0926 1919 4025 6012 7226 8824

## THANGAM VAIRAM CHANCE TUESDAY

DrawDate on:29/08/23

DAY - THANGAM SERIES Dr No:202
1st Prize Rs.100000/- 795539
2nd Prize Rs.7000/- 85504
3rd Prize Rs.3500/-
03024 07595 43461 51884 57335
62467 78261 85361 85988 93823
4th Prize Rs.200/-
3518 4854 6677 6764 6961 7165 7328
9271 9368 9678
5th Prize Rs.100/-
0252 2612 3041 5263 5881 6536 6779
6819 7161 7700
6th Prize Rs.50/-
0195 1929 3537 4753 6483 7952 8823
0326 2147 3644 5052 6605 7959 9036
0475 2263 3858 5068 6620 8094 9090
0880 2349 4015 5129 6627 8124 9097
0888 2419 4066 5164 6796 8155 9396
0906 2563 4094 5377 6866 8172 9470
0963 2625 4124 5793 6926 8295 9509
0989 2678 4213 5922 6959 8317 9793
1094 2802 4256 5943 6964 8335 9902
1252 2863 4268 6097 6981 8343 9940
1311 2920 4294 6199 7179 8471
1368 3125 4394 6229 7203 8520
1375 3332 4589 6245 7275 8666
1515 3445 4656 6451 7751 8736
1585 3487 4744 6453 7759 8795

DAY - VAIRAM SERIES Dr No:61
1st Prize Rs.50000/- 984265
2nd Prize Rs.7000/- 30419
3rd Prize Rs.3500/-
05946 26566 26973 36875 48235
62280 70716 81959 94016 97764
4th Prize Rs.200/-
0045 0402 0496 1392 3665 4139 7187
7973 8281 9339
5th Prize Rs.100/-
0357 0857 2662 3363 3762 3875 5056
8215 9227 9327
6th Prize Rs.50/-
0005 1598 3072 4351 5939 7693 8741
0062 1621 3161 4425 6031 7811 8861
0082 1748 3468 4586 6081 7842 9066
0293 1919 3478 4707 6109 7869 9167
0311 1935 3672 4730 6123 7883 9449
0333 2097 3735 4750 6284 8220 9552
0426 2191 3744 4889 6432 8233 9571
0536 2480 3783 4915 6613 8324 9657
0605 2499 3845 4942 6689 8384 9886
0646 2665 3863 5044 7022 8400 9901
0657 2783 3918 5265 7068 8410
0826 2988 4112 5284 7382 8458
0932 3020 4137 5340 7479 8507
1316 3036 4317 5342 7554 8693
1437 3054 4330 5901 7665 8713

## NALLANERAM MANI CHANCE TUESDAY

DrawDate on:29/08/23

DAY - NALLANERAM SERIES Dr No:202
1st Prize Rs.50000/- 214948
2nd Prize Rs.7000/- 60353
3rd Prize Rs.3500/-
00526 01686 03742 05613 06156
19250 40168 57487 66457 72283
4th Prize Rs.200/-
0768 1195 1656 2604 3636 4855 8298
9159 9353 9950
5th Prize Rs.100/-
1570 1738 2460 3078 5390 6030 7267
8150 8172 8449
6th Prize Rs.50/-
0018 1016 2487 4789 5739 8170 9240
0058 1516 2544 4796 5795 8237 9252
0065 1658 2622 4821 5828 8301 9264
0198 1695 2720 4894 6023 8406 9393
0210 1765 2738 4974 6032 8473 9453
0223 1770 3016 5070 6205 8742 9721
0359 1773 3126 5116 6298 8762 9856
0464 1881 3138 5159 6616 8775 9869
0704 1893 3291 5231 6992 8821 9874
0731 1987 3333 5312 7294 8871 9878
0747 1990 3511 5356 7423 8891
0783 2233 3577 5358 7518 9020
0803 2442 3794 5543 7606 9028
0885 2466 4287 5588 7918 9092
0949 2486 4635 5690 8092 9226

DAY - MANI SERIES Dr No:61
1st Prize Rs.50000/- 449108
2nd Prize Rs.7000/- 19342
3rd Prize Rs.3500/-
07921 25351 41261 62532 69792
72161 73663 75318 81649 83844
4th Prize Rs.200/-
1284 2791 3965 4996 5161 6927 7054
7262 8069 8176
5th Prize Rs.100/-
0117 0719 0766 3297 5213 5249 5655
7431 7755 7943
6th Prize Rs.50/-
0035 1370 3081 4371 5774 6932 8663
0180 1493 3175 4382 5856 6969 8816
0234 1585 3195 4445 5874 7068 9076
0352 1640 3207 4521 5946 7439 9195
0512 1743 3226 4600 5985 7528 9414
0655 1753 3342 4821 5997 7675 9443
0669 1895 3385 4909 6110 7873 9619
0857 2302 3510 4925 6236 7876 9686
1042 2306 3528 4931 6292 7932 9696
1065 2388 3693 5058 6469 7979 9887
1072 2717 3930 5059 6522 8132
1165 2739 4149 5359 6566 8230
1168 2865 4172 5370 6646 8283
1239 2886 4297 5552 6706 8359
1331 3045 4326 5745 6802 8415

## KUMARAN VISHNU MOON TUESDAY

DrawDate on:29/08/23

DAY - KUMARAN SERIES Dr No:202
1st Prize Rs.50000/- 726100
2nd Prize Rs.7000/- 38331
3rd Prize Rs.3500/-
00994 15838 38663 60251 62290
65255 88441 93498 95386 97483
4th Prize Rs.200/-
1462 2673 4205 7402 7545 7564 8878
9583 9634 9636
5th Prize Rs.100/-
0303 2046 2971 4954 5909 5915 5928
6174 6455 8062
6th Prize Rs.50/-
0006 0947 2129 3386 5196 7612 8962
0081 0983 2271 3786 5312 7661 9071
0108 1007 2279 3890 5324 7810 9180
0138 1050 2369 4031 5467 7859 9184
0140 1066 2486 4041 5665 7956 9272
0192 1144 2519 4047 5897 7967 9818
0490 1249 2604 4180 6016 8023 9834
0502 1370 2630 4488 6276 8312 9873
0572 1388 2757 4490 6307 8328 9929
0585 1525 2765 4518 6385 8443 9957
0686 1528 2813 4830 6520 8477
0732 1559 3003 4889 6691 8592
0779 1880 3155 4923 7179 8743
0780 1915 3163 4969 7414 8899
0839 2037 3263 5156 7473 8915

DAY - VISHNU SERIES Dr No:202
1st Prize Rs.50000/- 134842
2nd Prize Rs.7000/- 62610
3rd Prize Rs.3500/-
00362 34424 46533 51350 52871
59190 63025 64210 85133 91959
4th Prize Rs.200/-
0562 1029 1944 3222 3907 4176 7572
7730 8275 8723
5th Prize Rs.100/-
1648 2355 2699 3393 3736 5088 5390
5935 7610 8960
6th Prize Rs.50/-
0236 1277 2917 4181 6565 7757 8790
0240 1292 2925 4397 6595 7793 9117
0316 1451 2985 4477 6609 7805 9226
0359 1476 3008 4581 6629 7960 9281
0449 1655 3306 4646 6707 8016 9390
0605 1717 3320 4873 6775 8060 9446
0630 2042 3396 5055 6837 8085 9448
0700 2058 3464 5194 7049 8188 9758
0796 2150 3506 5299 7121 8207 9897
0800 2224 3765 5418 7202 8218 9920
0822 2475 3920 5469 7271 8435
0869 2549 3939 5997 7287 8484
1054 2553 4030 6076 7576 8547
1077 2684 4075 6099 7669 8610
1258 2773 4092 6500 7672 8653

## SWARNALAXMI LION CORAL TUESDAY

DrawDate on:29/08/23

SWARNALAXMI SERIES Dr No:202
1st Prize Rs.50000/- 952812
2nd Prize Rs.7000/- 96738
3rd Prize Rs.3500/-
17970 28405 39712 41318 52227
63421 63831 74204 74815 85133
4th Prize Rs.200/-
1422 1727 2817 3263 4824 6397 6674
7583 8630 9549
5th Prize Rs.100/-
0025 0939 1561 2599 2852 3112 4629
5023 7012 8741
6th Prize Rs.50/-
0022 1502 2635 4050 5629 7249 8996
0180 1503 2773 4085 6008 7304 9278
0210 1728 2841 4088 6162 7352 9283
0238 1812 2905 4421 6186 7429 9307
0331 1858 3015 4448 6213 7881 9341
0478 2078 3037 4857 6350 7955 9582
0656 2097 3176 5104 6373 7976 9659
0824 2143 3223 5155 6551 8027 9788
0847 2219 3235 5180 6755 8110 9883
0957 2223 3347 5247 6806 8134 9993
1197 2312 3441 5262 6816 8220
1275 2448 3526 5277 6967 8691
1276 2532 3573 5321 7002 8758
1298 2557 3601 5490 7156 8797
1308 2573 3970 5519 7224 8948

DAY - LION SERIES Dr No:61
1st Prize Rs.50000/- 984995
2nd Prize Rs.7000/- 16333
3rd Prize Rs.3500/-
27140 27813 38754 49109 49632
51407 73149 73646 84470 95958
4th Prize Rs.200/-
0166 0905 3154 3725 3809 6529 8728
9049 9259 9607
5th Prize Rs.100/-
1173 2490 5495 6503 6523 6779 7038
7900 8269 9550
6th Prize Rs.50/-
0048 1730 3605 4074 6163 7153 8917
0126 1818 3606 4080 6260 7254 8921
0140 1941 3652 4278 6299 7284 8932
0380 2152 3696 4681 6470 7400 9062
0412 2155 3698 4724 6541 7502 9126
0452 2287 3745 4742 6615 7522 9419
0623 2290 3750 4935 6637 7572 9439
0996 2647 3782 5205 6674 7634 9549
1122 2733 3796 5389 6702 7663 9630
1264 2747 3831 5698 6808 7676 9719
1305 2914 3837 5862 6863 8244
1514 3061 3998 5969 6911 8353
1532 3422 4035 5974 6917 8671
1682 3558 4038 5976 6924 8762
1705 3567 4039 6067 7117 8847

# వారం - వర్జ్యం

**30-8-2023 బుధవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, నిజ శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తె మఖ
చతుర్దశి ఉ.10-06; ధనిష్ఠ రా.09-40
వర్జ్యం తె.04-21 ల 05-50
రా.కా. మ.12-00 ల 1-30
యమగండం ఉ.7-30 ల 9-00 వ
దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

# వార్తాఫలం

**మేషం:** కుటుంబ సమస్యలు పరిష్కారం. క్రయ-విక్రయాలు యథాతథం.

**వృషభం:** సామాజిక సంఘర్షణకు లోనవుతారు. వ్యాపారులకు యథాతథం.

**మిథునం:** దేశాంతర ప్రయాణ సూచన. బంధు, మిత్రులను కలుసుకుంటారు.

**కర్కాటకం:** వృత్తి వ్యాపారులకు బాగుంటుంది. ఉద్యోగులకు ఉత్సాహం.

**సింహం:** ఆర్థికంగా అంతంత మాత్రంగా ఉంటుంది. వాహన యోగం.

**కన్య:** అన్ని వ్యవహారాల్లో విజయం సాధిస్తారు. ఆకస్మిక ధన లాభం.

**తుల:** వృత్తి వ్యాపారులకు లాభం. ఉద్యోగులకు ఉన్నతాధికారం లభిస్తుంది.

**వృశ్చికం:** రుణాలు చేస్తారు. ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది.

**ధనస్సు:** సామాన్యంగా ఉంటుంది. వృత్తి వ్యాపారులకు ఆర్థికంగా బాగుంటుంది.

**మకరం:** స్త్రీలకు సమస్యలుంటాయి. వివాదాలకు దూరంగా వుంటే మంచిది.

**కుంభం:** స్త్రీల వల్ల సమస్యలుంటాయి. ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకండి.

**మీనం:** కుటుంబంలో మనస్పర్థలు. శారీరక శ్రమ అధికం.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# జాబిల్లిపై ఖనిజాలు!

≫ కాల్షియం, ఐరన్, క్రోమియం, టైటానియం, మాంగనీస్, సిలికాన్, ఆక్సిజన్ కూడా ఉన్నట్లు ఈ పరిశోధన తేల్చింది. ముఖ్యంగా అక్కడ ఆక్సిజన్ ఉన్నట్లు మన రోవర్ తెలుసుకోవడంతో శాస్త్రవేత్తలకు సరికొత్త విషయం తెలిసినట్లయింది. ప్రస్తుతం హైడ్రోజన్ కోసం ఇక్కడ శోధన జరుగుతున్నట్లు ఇస్రో శాస్త్రవేత్తలు ట్వీట్ చేశారు.

# నల్లగొండ సీటు త్యాగం చేస్తా

≫ టూ వన్ మాట్లాడాలని రేవంత్ ప్రతిపాదించారని, ఆ ప్రతిపాదనకు అందరి ఆమోదం లభించిందని ఆయన చెప్పారు. కెసిఆర్ మూడెకరాల భూమి ఇస్తానని మాట తప్పినాడని దళితులను మోసం చేశారనిఆయన దుయ్యబట్టారు. మాట తప్పితే తల నరుక్కుంటా అని కెసిఆర్ అనేవాడని ఇపుడు ఆయన ఏం చేశాడు మొండెంతో తిరుగుతున్నారా అని వ్యంగోక్తి విసిరినారు. ఎన్నికల ముందు కెటిఆర్ అమెరికా పర్యటనలో ఏదో మతలబు వుందని అనుమానం వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలు అమలు చేయడంలో సిఎం కెసిఆర్ విఫలమైనారని ఆయన అన్నారు. తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల కాక మొదలైంది. కాంగ్రెస్ ఇటీవల కర్నాటక విజయంతో సరికొత్త వ్యూహాలను రచిస్తోంది. ఈ దిశగా ప్రయాణంజరుగుతున్న వేళ కొమటిరెడ్డి వెంకటరెడ్డి బిసిల కోసం త్యాగమూర్తిగా మారుతానని సెలవు ఇచ్చారు

# అర్చకుల గౌరవ వేతనం రూ.10 వేలకు పెంపు

≫ రూ.10000 లకు పెంచారన్నారు. వేతనం పెంపును సిఎం కెసిఆర్ ప్రకటించడం ఆయన గొప్ప మనసుకు నిదర్శనమన్నారు. గతంలో 1805 ఆలయాలకు మాత్రమే దూపదీప నైవేద్య పథకం అమలు చేస్తే దశల వారీగా ఈ పథకాన్ని మరిన్ని ఆలయాలకు వర్తింప చేస్తున్నామన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో మొత్తం 6541 దేవాలయాలకు దూపదీప నైవేద్య పథకం అమలు చేస్తున్నామన్నారు. దూపదీపై నైవేద్య పథకానికి సంవత్సరానికి రూ.78.49కోట్లు వ్యయం అవుతుందన్నారు.

# 4న మురళీధర్ రాక

≫ రూపొందిస్తారని తెలిపారు. మొదటి జాబితాలో ఎస్సీ ఎస్టీ బిసిలకు టికెట్లు కేటాయించాలని పిఈసి నిర్ణయం తీసుకొంది అని ఆయన తెలిపారు. పిఈసి సమావేశంలో టిపిసిసి రేవంత్‌రెడ్డి సిడబ్ల్యుసి తొలిసమావేశం హైదరాబాద్‌లో నిర్వహించాలని ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జునఖర్గేకు లేఖరాయాలని నిర్ణయించారు.

सत्यमेव जयते
Government of India

Azadi Ka Amrit Mahotsav

G20 भारत 2023 INDIA
वसुधैव कुटुम्बकम्
ONE EARTH • ONE FAMILY • ONE FUTURE

# రక్షా బంధన్

## హృదయపూర్వక శుభాకాంక్షలు

"రక్షాబంధన్ పండుగ ప్రతి కుటుంబంలో సుఖ సంతోషాలను కలిగించే ఉత్సవ వేడుక. నా సోదరీమణులకు సులభ తరహా జీవనాన్ని వంటగ్యాస్ ధరల తగ్గింపు మరింత పెంపొందింపజేస్తుంది. నా దేశ సోదరీమణులందరికీ భగవంతుడు సంతోషమైన, ఆరోగ్యమైన, సంపన్నవంతమైన జీవితాన్ని ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాను."

- గౌ॥ శ్రీ నరేంద్ర మోడీ

## ఈ రోజు నుండి ఎల్‌పీజీ సిలిండర్ ధర రూ.200లకు తగ్గింది

## 75 లక్షల కొత్త ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు



**గౌ॥ మోడీ నాయకత్వంలో మహిళా శక్తి యొక్క ఆత్మ గౌరవం మరియు శక్తి సంపన్నత జాతి గర్వకారణానికి ప్రతీక**

- **4 కోట్ల ఇళ్లు** ఇచ్చి అక్కా చెల్లెళ్ల ఆత్మగౌరవాన్ని పెంచారు
- **9.6 కోట్లు ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు** సోదరీమణులు మరియు కుమార్తెలకు పొగ రహిత జీవితం ప్రసాదించాయి
- **11 కోట్లకు పైగా మరుగుదొడ్లు** అక్కాచెల్లెళ్లు, కూతుళ్ల కుటుంబ గౌరవాన్ని కాపాడుతున్నాయి
- **13 కోట్ల** ఇళ్లకు కుళాయి కనెక్షన్ల ద్వారా స్వచ్ఛమైన నీరు చేరింది
- **11 లక్షల కోట్ల విలువైన దాదాపు 30 కోట్ల** ముద్రా రుణాలు అక్కాచెల్లెళ్లు, కూతుళ్ల వ్యవస్థాపక కలలను సాకారం చేసాయి
- మహిళా స్వయం సహాయక బృందాలతో **10 కోట్ల మంది మహిళలు** అనుబంధం కలిగివున్నారు
- **2 లక్షల కోట్ల** విలువైన మొత్తం డిపాజిట్లతో **3.6 కోట్లకు పైగా** సుకన్య సమృద్ధి ఖాతాలు తెరిచారు
- వేతనంతో కూడిన **ప్రసూతి సెలవులను 12 నుంచి 26 వారాలకు** పెంపుదల
- **ట్రిపుల్ తలాక్‌కు** స్వస్తి పలికి ముస్లిం మహిళా సోదరీమణుల ఆత్మగౌరవాన్ని పెంపొందింపచేసారు

cbc 33101/13/0001/2324


వార్త

మాటకేగాని మౌనానికి
సొత్తులుండదు.

-ఆల్డస్ హక్స్‌లీ

# వదలని ర్యాగింగ్ భూతం!

ఎన్ని చట్టాలు చేసినా కఠిన చర్యలు తప్పవని ఎందరునేతలు హెచ్చరించినా ర్యాగింగ్ భూతం వదిలిపెట్టడం లేదు. ఇంజినీరింగ్, మెడికల్ కాలేజీల్లోనే కాదు, ఇతర కాలేజీల్లో కూడా వ్యాపిస్తున్నది. సోమవారం ఆంధ్రప్రదేశ్ ఏలూరు ప్రభుత్వ నర్సింగ్ కాలేజీలో ఈ ర్యాగింగ్ బారినపడి నర్సింగ్ విద్యార్థిని ఆత్మహత్యకు ప్రయత్నం చేసింది. మోతాదుకు మించిన నిద్రమాత్రలు మింగడంతో గుర్తించిన స్నేహితులు ఆమెను ఆస్పత్రికి తరలించారు. చావు బతుకుల మధ్య మృత్యువుతో పోరాడుతున్నది. ఇదేకాదు చాలా ప్రాంతాల్లో ర్యాగింగ్ జరుగుతున్నట్లు వార్తలు అందుతున్నాయి. అయితే ఫిర్యాదు చేయడానికి వెనుకంజ వేస్తున్నారు. అటు కొన్ని యాజమాన్యాలు ర్యాగింగ్ జరిగినట్టు తెలిసినా చర్యలు తీసుకోవడానికి ఇష్టపడకపోవడం, అసలు సంఘటన వెలుగు చూడకుండా చూడడంలోనే నిమగ్నమవుతున్నాయి. అందుకే చాలా సందర్భాల్లో సంఘటనలు వెలుగు చూడడం లేదు. బయటకు వచ్చిన సంఘటనల్లో కూడా చర్యలు ఏం తీసుకున్నారో? ఎవరిపైన తీసుకున్నారో? బయటి ప్రపంచానికి తెలియకుండాపోతున్నది. ఇటీవల వరంగల్ కాకతీయ మెడికల్ కాలేజీలో పోస్టుగ్రాడ్యుయేట్ చదువుతున్న వైద్యవిద్యార్థిని ధారావత్‌ప్రీతి మృతికి కారకులైన నిందితులపై ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకున్నారో పూర్తి వివరాలతో అఫిడవిట్ దాఖలు చేయాలని సోమవారం తెలంగాణ రాష్ట్ర హైకోర్టు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. అలాగే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కాలేజీల్లో ర్యాగింగ్ నివారణకు ఏం చర్యలు తీసుకున్నారో చెప్పాలని ఆదేశాల్లో పేర్కొన్నది.ఎండి అనస్తీషియా విభాగంలో మొదటి సంవత్సరంలో చేరిన ప్రీతిని రెండో సంవత్సరం చదువుతున్న సీనియర్ వేధించి ర్యాగింగ్ చేయడంతోపాటు హత్యచేశారని బాధ్యులపై క్రిమినల్ కేసు నమోదు చేయడంతోపాటు సిబిఐతో దర్యాప్తు చేయించాలని తెలంగాణ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు రాసిన లేఖను హైకోర్టు ప్రజాప్రయోజన వ్యాజ్యంగా పరిగణనలోకి తీసుకుంది. దీనిపై హైకోర్టు ప్రధానన్యాయమూర్తి జస్టిస్ అలోక్ ఆరాధే, జస్టిస్ వినోద్‌కుమార్‌లతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. విశ్వజాగృతి మిషన్ వర్సెస్ కేంద్రం కేసులో ర్యాగింగ్ నియంత్రణకు సుప్రీంకోర్టు జారీచేసిన మార్గదర్శకాలను ఏమేరకు అమలు చేస్తున్నారో చెప్పాలని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. వాస్తవంగా ర్యాగింగ్ భూతాన్ని మనదేశం నుంచి పారద్రోలడానికి ఏనాడో చట్టాలు తీసుకువచ్చినా అవి కాగితాలకే పరిమితమవుతున్నాయని చెప్పకతప్పదు. చట్టాలకు సామాన్యులు లోకువ అయితే సమర్థులకు చట్టాలు లోకువ అవుతున్నాయి. చట్టాల్లోని లొసుగులను అడ్డంపెట్టుకొని ఏదోరకంగా చట్టం నుంచి తప్పించుకో గలుగుతున్నారు. ఈ ర్యాగింగ్ పర్వంలో ఎక్కువ శాతం మంది రాజకీయ అండదండలు ఉన్న లక్ష్మీప్రసన్న పుత్రులు కావడంతో అధికారులు వారి జోలికి వెళ్లడానికి వెనుకాడుతున్నారేమోననిపిస్తున్నది. ర్యాగింగ్ అనేది ప్రాథమిక దశలో ఇంజినీరింగ్, మెడికల్ వంటి ప్రొఫెషనల్ కళాశాలలలో ఆరంభమైంది. ఇది రానురాను అన్ని కాలేజీలకు విస్తరించింది. ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి ఇంటర్మీడియేట్ విద్యను పూర్తిచేసుకొని ఉజ్వల భవిష్యత్‌ను ఊహించుకుంటూ కాలేజీల్లోకి అడుగుపెట్టిన విద్యార్థులకు బెరకు,భయం పోగొట్టి నలుగురితో కలిసిమెలిసి ఉండేలా చేసేందుకు చేపట్టిన పరిచయ వినోద కార్యక్రమం ఇది. ప్రారంభంలో అంతవరకే పరిమితమైనా రానురాను కొందరు విద్యార్థులకు ప్రాణాంతక వికృతకేళిగా మారిపోయింది. పాశ్చాత్య సంస్కృతి విషవలయంలో చిక్కుకొని ఆలోచనారహితంగా చేస్తున్న ర్యాగింగ్‌ను లేతమనుసులు తట్టుకోలేకపోతున్నాయి.దీనికి అశ్లీలసాహిత్యం, నీలిచిత్రాలు, మాదకద్రవ్యాలు, మత్తుపదార్థాలు, ఇతర బలహీనతలు తోడుకావడంతో ఈ అమానుషత్వం కొన్ని సందర్భాల్లో పరాకాష్టకు చేరుకున్నది. ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లో చూసుకున్నా ఎంతోమంది మెరికల్లాంటి విద్యార్థినీ విద్యార్థులు బలైపోయారు. ర్యాగింగ్‌కు భయపడి మరెందరో విద్యార్థులు ఏకంగా చదువులకే స్వస్తిచెప్పిన సంఘటనలు చాలా ఉన్నాయి. ర్యాగింగ్ రికార్డులపరంగా కొంతమేరకు తగ్గినట్లు కన్పించినా చాలావరకు వెలుగుచూడడం లేదనేది వాస్తవం. ర్యాగింగ్‌ను అదుపు చేయడానికి ప్రభుత్వం ఏమి చేయడం లేదని చెప్పడం లేదు. చర్చలు, తర్జన భర్జనలు ఎన్నోసార్లుజరిగాయి.ఈ విషసంస్కృతిని నిరోధించడానికి ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమగ్ర చట్టమే తీసుకువచ్చింది. 1997 మార్చి 18న రాష్ట్రశాసనసభ ఆమోదించిన ర్యాగింగ్ చట్టం ప్రకారం ర్యాగింగ్‌కు పాల్పడినవారికి ఏయే శిక్షలు, ఏమేరకు జరిమానాలు వేయాలో చట్టంలో క్లుప్తంగా రూపొందించారు. అలాంటి విద్యార్థులను విద్యాసంస్థల నుంచి తొలగించడమేకాక వారిని మరోచోట ఎక్కడా చేర్చుకోరాదని కూడా చట్టంలో స్పష్టంగా పేర్కొన్నారు.ఈ చట్టం వచ్చిన తర్వాత ర్యాగింగ్ పూర్తిగా కనుమరుగవుతుందనేది పాలకులు పెద్దఎత్తునే ప్రకటనలు ఇచ్చారు. కానీ చేసిన చట్టాన్ని త్రికరణశుద్ధిగా అమలు చేయకపోవడం వల్లనే చట్టం వచ్చినప్పుడు కొంత భయం ఏర్పడినా ఆ తర్వాత క్రమేపీ యథాస్థితికి చేరుకున్నదనే చెప్పొచ్చు. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా కూడా ఈ రాక్షసక్రీడ పెరిగిపోతున్నది. ప్రాణసమానంగా పెంచుకున్న తమ బిడ్డ తమకళ్లముందే చదువుసంస్కారం ఉందనుకున్న వింతపశువుల వికృత చేష్టలకు బలవుతుంటే ఆ గర్భశోకాన్ని ఊహించగలమా? అది ఎప్పటికైనా తీరుతుందా? పాలకపెద్దలు మనసుపెట్టి ఆలోచించాలి.



సాధారణంగా ప్రతి వారు 'నాకు' ముక్తి కావాలనుకుంటారు. ఇది సరికాదు. 'నాకు' అనే పదం నుండి విముక్తి కావాలి.

రమణ మహర్షి



మేధ పెరిగే కొద్దీ ప్రతి మనిషిలోని ప్రత్యేకతను గుర్తిస్తాం. సగటు మనుషులకు మనుషులంతా ఒక్కటిగానే కన్పిస్తారు.

బ్లైస్ పాస్కల్

# ప్రజావాక్కు



### నియంతృత్వ పాలన

ప్రభుత్వానికి వ్యతిరేకంగా వార్తలు రాసే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వం అంటూ కెసిఆర్ తాజాగా బెదిరించడం ఆయన నియంతృత్వపాలనకు నిదర్శనం. ఒకప్పుడు ప్రభుత్వానికి వ్యతిరేకంగా రాసే పత్రికలనే ముందూ చదివే ముఖ్యమంత్రులు ఉన్నారు. ప్రభుత్వ లోపాల్ని, ప్రజాసమస్యల్ని ప్రతిబింబించే వివిధ పత్రికల క్లిప్పింగుల్ని తెప్పించుకుని వాటి పరిష్కారానికి ప్రత్యేక విభాగం ఏర్పాటు చేసుకున్న పాలకులు ఎందరో. ప్రభుత్వానికి వ్యతిరేకంగా వార్తలు రాసే పత్రికల్ని వదలను అంటూ కెసిఆర్ తన అక్కసును వెళ్లగక్కడం సరైనది కాదు. ప్రభుత్వానికి నష్టం కలిగించే వార్తలు రాస్తే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి. కానీ జర్నలిస్టులకు జ్ఞానం, విజ్ఞానం ఉండాలి అంటూ వారిని పాములతో పోల్చడం విజ్ఞత అనిపించుకోదు. ముఖ్యమంత్రి అయ్యాక కెసిఆర్ మీడియాపై తన ధోరణి మార్చుకుని, వారికి ఇచ్చిన హామిల్ని మరచిపోయారు.ఇప్పటికైనా జర్నలిస్టులు రాసే వ్యతిరేక వార్తలపై సమీక్షించుకొని పాలనలో అవసరమైన మార్పులు తీసుకురావాలి.

-పసునూరి శ్రీనివాస్, మెట్‌పల్లి, జగిత్యాలజిల్లా

### రోడ్డు ప్రమాదాలను అరికట్టాలి

రోడ్డు ప్రమాదాలను నివారించి విలువైన ప్రాణాలు కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి. డ్రైవింగ్ చేసేటప్పుడు సెల్‌ఫోన్ మాట్లాడకూడదని అందరికీ తెలుసు. అయితే దానిని పాటించడంలో మాత్రం తీవ్ర నిర్లక్ష్యం చూపుతున్నారు. డ్రైవింగ్‌లో మొబైల్ ఫోన్‌లు ఉపయోగించడం వల్ల సంభవించే రోడ్డు ప్రమాదాలు రోజురోజుకు అధికమవుతున్నాయి. ద్విచక్ర వాహనదారులు కచ్చితంగా నాణ్యమైన హెల్మెట్లు ధరించాలి. అలాగే రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలి. హెల్మెట్ ధారణపై నిర్లక్ష్యం వహించరాదు. అనేక కారణాల వల్ల యేటా రోడ్డు ప్రమాదాల సంఖ్య పెరుగుతుండడం బాధాకరం.

-పి.మహమ్మద్ రఫి, హైదరాబాద్

### భూకబ్జాలు

గత పదిహేను సంవత్సరాల క్రితంపేదలకు ప్రభుత్వం పంచిన ఇళ్ల స్థలాలు కొందరి భూకబ్జాదారుల వలన అక్రమ నిర్మాణాలు చేపట్టినవారిపై తగిన చర్యలు తీసుకోవాలి. తహశీల్దార్ కార్యాలయాలలో ఇళ్ల స్థలాల కొలతలు ఉంటాయి. అన్యాయం జరిగితే స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా కూడా ఎవరు పట్టించుకోవడం లేదు. వికలాంగులు చాలా మంది అన్యాయానికి గురవుతున్నారు.

-రాపాక రవీందర్, జనగాం

### చివరి దశలో విచారణ

రాష్ట్ర శాసనసభకు 2018లో ఎన్నికైన అభ్యర్థులపై ఓడిపోయినఅభ్యర్థులు2019లో వేసిన పిటిషన్లు ఇప్పుడు విచారణకు రావడం ఆశ్చర్యం వేస్తోంది. ఎందుకంటే కొద్ది నెలల్లో ఎన్నికలు జరగబోతున్నాయి.ఎన్నికైన వారు గత ఐదుసంవత్సరాలు శాసనసభ్యులుగా ఉండి అన్నిఅధికారాలు అనుభవించి జీత భత్యాలు కూడా పొందారు. గెలిచిన వారిపై 19లో వేసిన పిటిషన్ ఇప్పుడు పదవి కాలం చివరి దశలో విచారణకు రావడం దురదృష్టకరం. గతంలో సుప్రీంకోర్టు ప్రజాప్రతినిధుల కేసులను త్వరగా చేపట్టి కొద్ది నెలల్లోనే తీర్పు ఇవ్వాలని చెప్పింది. కానీ ఈ కేసుల పదవి చివరి రోజుల్లో రావడం వల్ల ఏమి ప్రయోజనం? తీర్పు వ్యతిరేకంగా వచ్చినప్పుడు ఎన్నికైన వారు తిరిగి సుప్రీం కోర్టుకు వెళతారు. మళ్లీ కాలయాపన. ఇలా ఎన్నాళ్లు ఈ కేసులు కోర్టుల చుట్టూ? అర్థంకాదు. తొందరగా పిటిషన్ వేసిన సంవత్సరం లోపల తీర్పు వచ్చే విధంగా సుప్రీంకోర్టు ఆదేశాలు ఇవ్వాలి. ఎన్నికైన వారికి వ్యతిరేకంగా తీర్పు వచ్చి సభ్యత్వం రద్దు అయినప్పుడు వారు పదవి కాలంలో తీసుకున్న జీతభత్యాలు కూడా ప్రభుత్వానికి తిరిగి చెల్లించాలని ఆదేశాలు కూడా ఇవ్వాలి.

-డాక్టర్ జయప్రకాశ్‌రెడ్డి, నల్గొండ

### నిధులు కేటాయించాలి

ఉద్యోగ, ఉపాధ్యాయుల వేతన బిల్లులు తప్ప మరేరకమైన సప్లిమెంటరీ బిల్లులు, జిపిఎఫ్, టిఎస్‌జిఎల్, సరెండర్‌లీవ్, మెడికల్ బిల్లులు నెలల తరబడి పెండింగ్‌లో ఉంటున్నాయి. ఉపాధ్యాయులు, ఉద్యోగులు వైద్య అవసరాల కోసం, గృహ నిర్మాణం కొరకు పిల్లల చదువుకు, వివాహాలకు, ఇతరత్రా అవసరాలకు పొదుపు చేసుకునే జిపిఎఫ్,టిఎస్‌జిఎల్ఐ నుండి లోన్లు తీసుకోవాలనుకున్నా నెలల తరబడి జాప్యం జరిగి సరైన సమయంలో సొమ్ము అందక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన హెల్త్‌కార్డులు సక్రమంగా అమలుకు నోచుకోవడం లేదు.

-కె. సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### జనరిక్ మందులపై అవగాహన అవసరం

కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రుల్లోని కొందరు వైద్యులు రోగులకు బ్రాండెడ్ మందులు రాస్తున్న దృష్టాంతాల నేపథ్యంలో వీటికి బదులు చౌకగా లభించే జనరిక్ మందులనే రాయాలని కేంద్ర ప్రభుత్వం హెచ్చరిక జారీ చేయడంతోపాటుగా ఆస్పత్రుల ప్రాంగణాలకు మెడికల్ రిప్రజెంటేటివ్‌ల రాకపోకలను పూర్తిగా తగ్గించేలా చూడాలని సూచించడం చాలా హర్షణీయం. దీనివలన రోగులపై ఆర్థిక భారం తగ్గుతుంది.

- డి. మోహన్, శ్రీకాకుళంజిల్లా

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# రెండు మార్పులు.. ఎన్నో విమర్శలు!

**వాజ్‌పాయ్ లాంటి నాయకులు ప్రజాస్వామ్య పరిధులు దాటడానికి ఎన్నడూ సాహసించలేదు. సాధ్యమైనంతవరకు సమన్వయంతోనే పాలన సాగించి ప్రజలకు ప్రీతిపాత్రులయ్యారు. ప్రస్తుత ప్రధానమంత్రి కూడా తన పార్టీని బలోపేతం చేయాలనే ప్రయత్నిస్తారు తప్ప ప్రజాస్వామ్య విలువలను గౌరవించి, ఆచరించడానికే కృషిచేస్తారనే విశ్వాసం ప్రజలలో ఉంది. అందుకనే రెండుసార్లు విజయఢంకా మోగించి మరోసారి ఎన్నికలకు సిద్ధమవుతున్న తరుణంలో మెజార్టీ ప్రజలకు ఇబ్బంది కలిగించే ఏ చర్యా తలపెట్టరనే నమ్మకం ఉంది. ఆవిధంగా ఉండాలని, అప్పుడే ప్రజాస్వామ్యం ఈ దేశంలో బలంగా వేళ్లూనుకుంటుందని ఆశిద్దాం.**



రావులపాటి సీతారాంరావు

ప్రజాస్వామ్యబద్ధంగా నడవాల్సిన మనఫెడరల్ వ్యవస్థలో కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన రెండు మార్పులు అందరూ పరిగణనలోకి తీసుకొని లాభనష్టాలను బేరీజు వేసుకోవాల్సిన సమయం వచ్చింది. ప్రజాస్వామ్య పరిధిలో ఏర్పడిన రాజ్యాంగం మనది. రాజకీయ పార్టీలు ఎన్నికల ద్వారా అధికారంలోకి వస్తాయి. అధికారంలోకి వచ్చిన తర్వాత శాశ్వతంగా ఒకేపార్టీ నిలదొక్కుకోవడానికి రాజ్యాంగ పరిధిలో కాకుండా పరిపాలనా యంత్రాంగం పరిధిలో, చట్టసభలో నిర్ణయాలు అనుకూలంగా తీసుకోవాలనుకోవడం తప్పులేదు. కానీ ప్రాథమిక రాజ్యాంగ సూత్రాలను అతిక్రమించకూడదు. ఆ ఎరుకతో ప్రజాస్వామ్య విలువలను ఎన్నుకోబడిన ప్రభుత్వాలు పాటించకతప్పదు. పాటించనప్పుడు, హక్కుల పరిరక్షణలో గళం ఎత్తకతప్పదు. ప్రజలను ఎడ్యుకేట్ చేయవలసిన బాధ్యత మీడియా మీద, ప్రజాస్వామ్య పరిరక్షకుల మీద ఉంది. సెంట్రల్ ఎలక్షన్ కమిటీకి అన్ని విధాలా బాధ్యుడై, జవాబుదారీగా ఉండే సెంట్రల్ ఎలక్షన్ కమిషనర్ (సి.ఇ.సి)ని ఎంపిక చేసే ప్యానల్‌లో చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా (ప్రధానమంత్రి నేతృత్వంలో) ప్రతిపక్ష నాయకుడితోపాటు సభ్యులుగా పార్లమెంట్ చట్టాన్ని ఈ విషయంలో తెచ్చేంతవరకూ ఉండాలని సుప్రీంకోర్టు మార్చి నెలలో రూలింగ్ ఇచ్చింది. కానీ ఆగస్టు 10, 2023న కేంద్ర ప్రభుత్వం రాజ్యసభలో ప్రవేశపెట్టిన బిల్లులో చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా బదులుగా ప్రధానమంత్రి ఎంపిక చేసిన కేబినెట్ మినిస్టర్, ప్రతిపక్ష నాయకుడు సెలక్షన్ ప్యానల్‌లో ఉండాలని ప్రతిపాదించింది. ఇది వివాదాస్పదంగా మారింది. సహజంగానే విపక్షాలు గగ్గోలు పెడ్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం తమను సమర్థించే, తమ చెప్పుచేతల్లో ఉండే సెంట్రల్ ఎలక్షన్ కమిటీని ఏర్పరిచే ఈ విధానాన్ని ప్రతిపక్షాలే కాదు, చాలా మంది తప్పుపడుతున్నారు. అయితే మరికొందరు సుప్రీంకోర్టు రూలింగ్‌ను సపోర్ట్ చేసేవారు కూడా అసలు సమస్యే లేదు. కావాలని పనిలేని మేధావులు దీన్ని సమస్యగా సృష్టిస్తున్నారు. నిజానికి కోర్టు చెప్పింది ఒకటయితే విషయానికి రంగుపులిమి ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టాలని సమస్య కానిదానిని సమస్యగా చిత్రీకరిస్తున్నారు.సుప్రీంకోర్టు అన్నదల్లా ఒక్కటే. ఇంతవరకూ ఈ విషయంలో ఎందుకు చట్టాన్ని చేయలేదు. రాజ్యాంగం ఈ విషయంలో చట్టం చేయాలని సూచించింది కదా! మీరు చట్టం చేసేవరకూ మేము సూచించిన ప్రకారం ప్యానల్ సి.ఇ.సిని, ఇ.సిలను ఎంపిక చేస్తుంది. అంతవరకూ ప్యానల్‌లో సభ్యులు మేము చెప్పిన విధంగా ఉంటారు. పార్లమెంట్‌కు చట్టాలు చేసే అధికారం ఉంది. సుప్రీంకోర్టుకు ఆ చట్టాలను న్యాయపరిధిలో సమీక్షించే అధికారం ఉంది అని మాత్రమే చెప్పింది అని అంటారు. అసలు సమస్య ప్రభుత్వం ఎలక్షన్ కమిషన్ నియామకాలలో తమకు అనుకూలంగా వ్యవహరించే వారినే ఎంపిక చేసేందుకు ప్రయత్నిస్తున్నదని, అదే నిజమైతే ఇది పెద్ద సమస్యగానే భావించకతప్పదు. ప్రజాస్వామ్య విధానాలను ప్రభుత్వం బలహీనపరిచే ఏ అంశాన్ని అయినా, చట్టాన్ని అయినా కోర్టులు, ప్రజాభిప్రాయాలు సరిచేయక తప్పదు. సుప్రీంకోర్టు 2017లో ఇచ్చిన ఒక జడ్జిమెంట్‌లో చట్టం లేకపోయినా ఎలక్షన్ కమిషన్ పనితీరును ముఖ్యంగా కొత్తగా స్వాతంత్య్రం వచ్చినప్పుడు ఎలక్షన్ కమిషనర్ సుకుమార్ సేన్ మొట్టమొదటి ఎలక్షన్‌ను నిర్వహించిన తీరును ప్రశంసించింది. అదే విధంగా శేషన్,ఎలక్షన్ కమిషన్ మీద ప్రజలు గౌరవాన్ని పెంపొందించుకునేలా పనిచేశారని కూడా మెచ్చుకుంది. ఎగ్జిక్యూటివ్, కమిషన్‌లోని సభ్యులను, చీఫ్‌నూ సెలెక్ట్ చేయడం (ఇంతవరకూ రాజ్యాంగంలో చెప్పినట్లుగా కమిషన్‌ను చట్టప్రకారం ఎంపిక చేసే ప్రక్రియ చేపట్టకపోవడం వల్ల)జరుగుతున్న విధానాన్ని మార్చక తప్పదన్న సూచనను సుప్రీంకోర్టు చేయడం సహేతుకమే! ఐఎయస్ ఆఫీసర్లను, ఇతర బ్యూరోక్రాట్స్‌ను సభ్యులుగా నియమించడం వల్ల ఇప్పటి వరకూ ఎన్నో విషయాల్లో విమర్శలను ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇప్పుడు రాజ్యసభలో ప్రతిపాదించిన బిల్లులోనిఅంశం ఒక విషయాన్ని స్పష్టపరుస్తున్నది.ఆ బిల్లు చట్టమవుతే, ప్రధాన మంత్రి, తోటి మంత్రి, ప్రతిపక్ష నాయకుడు ఆ ప్యానల్‌లో ఉన్నా తమకిష్టమైన ఎలక్షన్ కమిషనర్లను నియమించుకొనే అవకాశాన్ని పొందుతారు. ఇది ఎంతవరకు సమంజసం? శేషన్ లాంటివాళ్లు నూటికో కోటికో ఒక్కరు ఉంటారు.ఏకసభ్య కమిషన్‌గా ఉన్నప్పుడు శేషన్ పని విధానం నిక్కచ్చిగా ఉండేది. త్రిసభ్య కమిషన్‌గా మారినప్పుడు శేషన్ లాంటివారు కూడా బలహీనంగా మారకతప్పని పరిస్థితి చూశాం. సుప్రీంకోర్టు ఇచ్చిన రూలింగ్ పాటించడానికే బిల్లు ప్రభుత్వం తీసుకొని వచ్చింది. పార్లమెంటులో ఏ విధంగా చర్చలు జరుపుతారో చూడాల్సిఉంది.ఎన్నికలు పక్షపాత రహితంగా నిర్వర్తించాల్సిన బాధ్యత ఎలక్షన్ కమిషన్‌ది. దానిని గౌరవించాల్సిన బాధ్యత ప్రభుత్వానిది. కొత్తగా స్వాతంత్య్రం వచ్చిన రోజుల్లో ఎన్నికల కమిషన్ ఒకటి ఉందని, ఎన్నికలు సక్రమంగా నిర్వహించే బాధ్యతా, సర్వహక్కులు ఉన్నాయని చాలా మందికి తెలియదు. ఇప్పుడు అందరికీ అవగాహనలో ఉన్న విషయం ఎన్నికల కమిషన్‌లో ఎవరు ఉన్నా ప్రభుత్వాల చేతుల్లో కీలుబొమ్మలు కాకూడదని.మరొక ముఖ్యమైన అంశం ఏమిటంటే ఎన్నికల కమిషనర్‌ను తొలగించడం. ప్రభుత్వం ప్రతిపాదించిన బిల్లులో సి.ఇ.సిని తొలగించాలంటే సుప్రీంకోర్టు జడ్జిని తొలగించే విధానాన్నే పాటించాలి. ఇ.సిలను కూడా ఆ విధంగానే తొలగించాలి అని ఉంది. కానీ నిపుణులు బిల్లులోని ఈ అంశాన్ని అంగీకరించడం లేదు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 క్లాజ్ 5 ప్రకారం సి.ఇ.సి, ఇ.సిల సర్వీసు విధానాలను పార్లమెంట్ చట్టంగా తేవాలి. కానీ సి.ఇ.సి విషయంలో సుప్రీంకోర్టు జడ్జిని తొలగించే విధానాన్ని పాటించాలి. ఇ.సిలను తొలగించడం, సి.ఇ.సి సిఫార్సు మేరకు ప్రసిడెంట్ ఆఫ్ ఇండియా చేయవచ్చా? రాజ్యాంగంలోని ఈ నిబంధనను పార్లమెంట్ సవరించలేదు. రాజ్యాంగం సవరిస్తేనే అది సాధ్యం. ఇలాంటివి కూలంకషంగా అధ్యయనం చేయాల్సిన అవసరం ఉంది. ఏదిఏమైనా వివాదరహితమైన, నిష్పాక్షికతకను పాటించే కేంద్ర ఎలక్షన్ కమిషన్ ఉంటేనే ప్రజలలో ఎన్నికలన్నా, ప్రజాస్వామ్యం అన్నా విశ్వాసం సడలదు. ఆ బాధ్యత ఏ పార్టీ అధికారంలో ఉన్నా తీసుకోకతప్పదు. అప్పుడే రాజ్యాంగాన్ని పది కాలాలపాటు ప్రజాశ్రేయస్సు కోసం ప్రజాస్వామ్య విలువల కోసం నిలిపినవాళ్లమవుతాం.ఎలక్షన్ కమిషన్ అంశంలోని మార్పుని అటుంచితే మరో ముఖ్యమైన మార్పు కేంద్ర ప్రభుత్వం ఆలోచనలలో ఉందని మీడియా బహిర్గతం చేయడం వల్ల ఆ అంశం చర్చనీయాంశంగా మారటమే కాదు ప్రజాస్వామ్యానికి మరో సవాలుగా మారబోతున్నదా అన్న అనుమానాలకు కూడా తావిస్తున్నది. సిబిఐని ఇడిని (ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌ను) అంటే రెండు సంస్థల అధినేతలను చీఫ్ ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ కిందికి తెచ్చి ప్రధానమంత్రికి రిపోర్టు చేసేవిధానాన్ని ఆలోచిస్తున్నారని ప్రభుత్వ వర్గాల వల్ల తెలుస్తున్నది. అది నిజమో కాదో పూర్తిగా తెలియదు. సార్వత్రిక ఎన్నికలు కొన్ని నెలల్లో జరగబోయే ముందు సిబిఐ, ఇడి చర్యలు ప్రతిపక్షాలే కాకుండా కోర్టులే విమర్శిస్తున్న ఈ తరుణంలో ఇలాంటి చర్యను కేంద్రప్రభుత్వం తలపెట్టే మరిన్ని విమర్శలకు తావిచ్చినట్లవుతుంది. సంజయ్‌కుమార్ మిశ్రాను సి.ఇ.వోగా (ఆయన ఇ.డి డైరెక్టర్ పదవి సెప్టెంబర్ 15కు ముగుస్తుంది) ఈలోపు నియమిస్తారనే ఊహాగానాలకు మీడియా తెరలేపింది. ఇ.డి, ఆర్థిక నేరాలతోపాటు, మనీలాండరింగ్, ఫారిన్ ఎక్స్ఛేంజ్ మానేజ్‌మెంట్ యాక్ట్ విషయాలను చూస్తుంది. సి.బి.ఐ అవినీతి కేసులను పరిష్కరిస్తుంది. ఈ రెండు వ్యవస్థల కేసులు 'ఓవర్ లాప్' అవుతున్నాయన్న విషయాన్ని దృష్టిలోఉంచుకొని ప్రభుత్వం ఈ ఆలోచన చేస్తున్నట్లుగా వినికిడి. మిశ్రా ఈ పదవిలోకి వస్తారన్న వదంతి మరిన్ని విమర్శలకు దారితీస్తుంది.ఇ.డిగా 2018 నుంచి ఉన్నారు. మిశ్రా పదవీకాలంలో చాలామంది విపక్ష నాయకులు కేసులు ఎదుర్కొన్నారని అంటారు. బిజెపికి అందుకే ఈ అధికారి దగ్గరయ్యారని విపక్షాలు ఆడిపోసుకుంటున్నాయి. సుప్రీంకోర్టు కూడా ఈ అధికారి పదవిని పదేపదే పొడిగించటాన్ని ఖండించడమే కాకుండా 'వీరొక్కరేనా ఈ పదవిని నిర్వహించడానికి అర్హులు' అన్న రీతిలో కూడా ప్రశ్నించింది. ఇన్ని విమర్శల మధ్య కేంద్ర ప్రభుత్వం మిశ్రాకు ఈ కొత్త పదవిని కట్టబెట్టాలన్న ఆలోచనను చాలా మంది హర్షించలేకపోతున్నారు. చంద్రయాన్-3 విజయం తర్వాత కేంద్రప్రభుత్వం ఇలాంటి విమర్శలను ఎదుర్కొనటం కొంచెం ఇబ్బంది కలిగించే పరిణామమే. అయితే ప్రజాస్వామ్యం మనదేశంలో మనగలగటానికి కారణం వివేచనను, జ్ఞానాన్ని తోసిరాజనే ప్రభుత్వాధినేతలు లేకపోవడం. ఎమర్జెన్సీ విధించిన ప్రధాని ఇందిరాగాంధీ, వేలసంవత్సరాల్లో కూడా అలాంటి చర్య ఉండదు అని విపరీత పరిణామాలకు కారణమైన ఎమర్జెన్సీని ఉపసంహరించుకొని ఎన్నికలు పెట్టడమే కాకుండా అపజయాన్ని ధైర్యంగా స్వీకరించింది. అదేవిధంగా వాజ్‌పాయ్ లాంటి నాయకులు ప్రజాస్వామ్య పరిధులు దాటడానికి ఎన్నడూ సాహసించలేదు. సాధ్యమైనంతవరకు సమన్వయంతోనే పాలన సాగించి ప్రజలకు ప్రీతిపాత్రులయ్యారు. ప్రస్తుత ప్రధానమంత్రి కూడా తన పార్టీని బలోపేతం చేయాలనే ప్రయత్నిస్తారు తప్ప ప్రజాస్వామ్య విలువలను గౌరవించి, ఆచరించడానికే కృషిచేస్తారనే విశ్వాసం ప్రజలలో ఉంది. అందుకనే రెండుసార్లు విజయఢంకా మోగించి మరోసారి ఎన్నికలకు సిద్ధమవుతున్న తరుణంలో మెజార్టీ ప్రజలకు ఇబ్బంది కలిగించే ఏ చర్యా తలపెట్టరనే నమ్మకం ఉంది. ఆ విధంగా ఉండాలని, అప్పుడే ప్రజాస్వామ్యం ఈ దేశంలో బలంగా వేళ్లూనుకుంటుందని ఆశిద్దాం. ●

# జీవనోపాధి కల్పించలేని చదువులు వ్యర్థం!

బుగ్గన మధుసూదనరెడ్డి

కోటి విద్యలు కూటి కోసమే అంటారు కానీ ఎంతో విలువైన డిగ్రీ చదువులు సైతం పొట్ట నింపలేని దారుణ పరిస్థితి. కేంద్రంలో ఏ ప్రభుత్వమున్నా ఏమున్నది గర్వకారణం. అటు యుపిఏ సర్కారు అయితేనేమి ఇటు ఎన్డీయే సర్కారు అయితేనేమి దేశవ్యాప్తంగా నిరుద్యోగ యువతకు జీవనోపాధి కల్పించడంలో వారి విద్య అర్హతకు తగ్గట్లు ఉద్యోగం కల్పించడంలో మాత్రం మనదేశ పాలకులు ఘోర వైఫల్యం చెందుతూనే ఉన్నారు. కొత్త పరిశ్రమలను ఏర్పాటు చేసి వాటి ద్వారా చదువుకున్న యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాల్సిందిపోయి ఉన్న పరిశ్రమలే సమస్యల వలయంలో చిక్కుకొని దేశవ్యాప్తంగా మూతపడుతుంటే ముఖ్యంగా గత రెండేళ్లు కరోనా మహమ్మారి విలయతాండవం చేయడంతో ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేని దయనీయ పరిస్థితుల్లో చాలా పరిశ్రమ యజమానులు చేతులెత్తేసి ఆయా పరిశ్రమలను షట్‌డౌన్ చేసేశారు అనేది ఎవరు కాదనలేని వాస్తవం. మరీ దేశవ్యాప్తంగా మూతపడిన చిన్న, పెద్దతరహా పరిశ్రమల పునరుద్ధరణకు ఎలాంటి చర్యలు తీసుకోలేకపోవడం, ఆయా పరిశ్రమలకు ఆర్థిక వెసులుబాటు కల్పించడంలో మన కేంద్ర ప్రభుత్వం అత్యంత బాధ్యతారాహిత్యంతో, నిర్లక్ష్యంతో వ్యవహరిస్తుండటం అటు పరిశ్రమల యాజమాన్యాలు, ఇటు అందులో ఉద్యోగం కోల్పోయిన నిరుద్యోగులు కూడా ఈ దారుణ వైఖరి ఏ మాత్రం జీర్ణించుకోలేకపోతున్నారు అనేది ఎవరూ కాదనలేని పచ్చి నిజం. మరోవైపు ఎన్నికలముందు దేశవ్యాప్తంగా ఆయా పార్టీల నాయకులు మేము అధికారంలోకి వస్తే నిరుద్యోగ సమస్యను నిర్మూలిస్తాం మీ జీవితాలలో వెలుగు నింపుతాం అని వాగ్దానం చేసిన




ఆ నోటి నుండే తీరా ప్రజల ఓట్లతో గెలిచి అధికారంలోకి వచ్చిన తర్వాత ముందు తమ ఇంటిని చక్కబెట్టుకోవాలనే పేరాశ, దురాశతో కొంత మంది నాయకులు ఉన్న పరిశ్రమలలోనే రాజకీయాలు నడిపేకాసులు దండుకొని ఆ పరిశ్రమల, ఫ్యాక్టరీల ఉనికినే ప్రశ్నార్థకం చేసేలా మోసపూరిత వ్యక్తిత్వంతో నిరుద్యోగుల ఉసురు తీస్తున్న వైనం కూడా చాలా హాస్యాస్పదమైన, సిగ్గుచేటైన విషయం. ఇలా ఏ విధంగా చూసినా చదువుకున్న పేద, మధ్యతరగతి యువత తమ పొట్టనింపుకోవడం, తనకున్న విద్యతో డిగ్రీలతో తన కుటుంబ సభ్యులను పోషించుకోవడం కూడా గగన కుసుమంగా పరిణమించడం అత్యంత బాధాకరం. అయితే కొద్దోగొప్పో ఆస్తులు ఉన్న చదువుకున్న యువతకు నిరుద్యోగం అనేది పెద్ద సమస్యగా పరిణమించదు. అదే ముందూ వెనుక ఏమి లేని చదువుకున్న నిరుపేద, మధ్యతరగతి యువత ఎటూ పాలుపోలేని స్థితిలో వ్యవసాయ కూలీలుగా, ఆయా పరిశ్రమలలో కార్మికులుగా మారిపోయే దారుణ పరిస్థితులను కల్పించుకుంటున్నారు అనేది అక్షరసత్యం. ఏదిఏమైనా ఈ నిరుద్యోగ సమస్య మూలాన యువత ఎన్నో వ్యయప్రయాసాలకోర్చి చదివించిన తల్లిదండ్రులకు సరైన న్యాయం చేయలేక సతమతమవుతున్నారు. కాబట్టి కేంద్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఏదైనా జీవనోపాధి కల్పించేలా సత్వరమే చర్యలు తీసుకోవాలి. లేకపోతే దేశవ్యాప్తంగా ఉన్నత చదువులు అభ్యసించిన పేద, మధ్యతరగతి యువత జీవనోపాధి లభించక తీవ్ర నిరాశ నిస్పృహాలకులోనై మరో గత్యంతరం లేక ఆత్మహత్యలవైపు మొగ్గుచూపే ప్రమాద పరిస్థితులు ఉత్పన్నం అవ్వడం తథ్యం.ఇక దేశవ్యాప్తంగా అలాంటి దౌర్భాగ్యస్థితి ఏర్పడకుండా ఉండాలంటే ఈ ఎన్డీయే ప్రభుత్వం నిరుద్యోగ యువతకు జీవనభృతి కల్పించి యుద్ధప్రాతిపదికన ఆదుకోవాలి.నిరుద్యోగ యువత బతుకుచిత్రం మారాలి.వారు తిండి,బట్టకు, గూడుకు ఎలాంటి ఢోకా లేకుండా జీవించే రోజు ఒకటి రావాలని మనమంతా కోరుకుందాం. ●

# స్కూళ్లలో మొబైల్‌ఫోన్ల నిషేధం సాధ్యాసాధ్యాలు



వాసిలి సురేష్

ఇటీవల కాలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తరగతి గదుల్లో మొబైల్ ఫోన్ల వినియోగం, వినియోగ సమయం, నియంత్రణ కోసం మార్గదర్శకాలను విడుదల చేసింది. రాష్ట్రంలోని ప్రభుత్వ స్కూళ్లలోని పనిచేస్తున్న ఉపాధ్యాయులు, విద్యాసంస్థలలో మొబైల్ ఫోన్ వినియోగం కోసం జారీ చేసిన మార్గదర్శకాలు ఏమిటంటే ఏ ఉపాధ్యాయుడూ మొబైల్ ఫోన్లను తరగతి గదులకు తీసుకువెళ్లకూడదు. ఉపాధ్యాయులు బోధనా సమయాల్లో సొంత ప్రయోజనాల కోసం వ్యక్తిగతంగా మొబైల్ ఫోన్‌లను ఉపయోగించడం నిషేధించబడింది. ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయునితో సహా ఉదయం వారి వారి హాజరును వేసిన వెంటనే తమ మొబైల్ ఫోన్లను సైలెంట్ మోడ్‌లో ఉంచాలి. ఒక ఉపాధ్యాయుడు బోధన కోసం మొబైల్ ఫోన్‌ను ఉపయోగించాలని భావిస్తే దాని గురించి తాను ముందుగానే తమ లెసన్‌ప్లాన్‌లో మొబైల్ ఎందుకు ఉపయోగించాలనుకుంటున్నామో రాసి ప్రధానోపాధ్యాయుని దగ్గర ఆ లెసన్‌ప్లాన్‌లో సంతకం చేయించుకొని ధ్రువీకరించుకున్న తర్వాత మొబైల్‌ని ఉపయోగించాలి. ఇది స్పష్టంగా పేర్కొన్న విద్యా లక్ష్యాల ఆధారంగా ఉండాలి. ఏదైనా అనివార్య కారణాల వల్ల మొబైల్ ఫోన్ తీసుకోవాల్సిన సందర్భం వచ్చినప్పుడు ఉపాధ్యాయుడు పాఠశాల ప్రధానోపాధ్యాయుడి నుండి ముందస్తు అనుమతి తీసుకోవాలి. సరైన కారణాలను నిర్వహించాల్సిన రిజిస్టర్‌లో నమోదు చేయాలి. కారణం కచ్చితంగా వివరంగా ఉండాలి. పరిపాలనా బాధ్యతలలో మొబైల్ వినియోగం గురించి వివరణ ఏమిటంటే మొబైల్ వినియోగం అవసరమయ్యే అడ్మినిస్ట్రేటివ్ పనులు, ఉపాధ్యాయులు హాజరు, విద్యార్థుల హాజరు మార్కింగ్ యాప్, మధ్యాహ్న భోజన పథకం, జగనన్నగోరు ముద్ద, ఇతర సూచించిన కార్యకలాపాలు బోధన సమయం ప్రారంభానికి ముందే చేయాలి. అనగా ఉదయం 9.30కి ముందు లేదా సాయంత్రం 4గంటల తర్వాత మాత్రమే వాడాలి. ఈ నియమాలను అనుసరించకపోతే ఎటువంటి క్రమశిక్షణా చర్యలు అమలు చేస్తారంటే స్కూళ్లలో మొబైల్ ఫోన్ నిషేధం ఆదేశాలను పాటించకుంటే అటువంటి చర్యలను తీవ్రంగా పరిగణించబడి కఠిన చర్యలు తీసుకోబడతాయి. ఏ ఉపాధ్యాయుడు అయినా బోధనా సమయంలో సెల్‌ఫోన్



వినియోగ విధానాన్ని ఉల్లంఘిస్తే ఈ కింది దశలలో చర్యలు తీసుకోబడతాయి. స్కూళ్లలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు మొబైల్ ఫోన్లు వినియోగించడం మొదటి సారి గమనించినప్పుడు ప్రధానోపాధ్యాయులు లేదా పర్యవేక్షణాధికారి ద్వారా ఉపాధ్యాయుని మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకోవడం జరుగుతుంది. పాఠశాల రోజు ముగిసే వరకు ఆఫీసు గదిలో ఉంచబడుతుంది. రోజు చివరిలో ఇంకోసారి ఈ నేరాన్ని పునరావృతం చేయకూడదని వారిని మందలించి వారి ఫోన్ వారికి ఇవ్వడం జరుగుతుంది. మరలా రెండవసారి కూడా మొబైల్ ఫోన్ టీచర్ వినియోగిస్తుంటే ప్రధానోపాధ్యాయులు ద్వారా మొబైల్ ఫోన్ లాక్కోబడుతుంది. మండల విద్యాశాఖాధికారికి ఈ విషయాన్ని తెలియపరచి పాఠశాల రోజు ముగిసే వరకు ఆఫీసురూమ్‌లో ఉంచబడుతుంది. తర్వాత తగు వివరణ ఇచ్చి మండల విద్యాశాఖాధికారి దగ్గర నుంచి ఉపాధ్యాయులు తమ ఫోన్‌ని తీసుకోవాలి. మరలా మూడవసారి కూడా మొబైల్ ఫోన్ వాడితే ఫోన్ స్వాధీనం చేసుకొని జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయానికి పంపడం జరుగుతుంది. తప్పు చేసిన ఉపాధ్యాయులు తగు వివరణ ఇచ్చి ఆ వివరణని తమ సర్వీసు పుస్తకంలో నమోదు చేసి తమ మొబైల్ ఫోన్ తీసుకోవలసి ఉంటుంది. స్కూళ్లలో మొబైల్ ఫోన్ల నిషేధం శుభపరిణామంగా చెప్పవచ్చు. దీనివల్ల ఉపాధ్యాయులు తమ బోధనా సమయాన్ని పూర్తిస్థాయిలో తరగతి బోధనకే వినియోగించే వెసులుబాటు కలుగుతుంది. అయితే ప్రతీరోజూ అనేక ఆన్‌లైన్ పనులు ఉపాధ్యాయులపై ఉంచి మొబైల్ ఫోను వినియోగంపై నిషేధం విధించిన మాత్రాన ప్రభుత్వం అనుకున్న లక్ష్యం చేరకపోవచ్చు. విద్యార్థుల అడ్మిషన్స్, అటెండెన్స్, మధ్యాహ్నభోజన పథకం నిర్వహణ, టాయిలెట్స్ మెయింటెనెన్స్ పర్యవేక్షణ, జెవికె కిట్లు పంపిణీ, షూ కొలతలు,నాడునేడు సంబంధించిన యాప్స్, పరీక్ష మార్కుల ఆన్‌లైన్ ఎంట్రీ, గతంలో స్కూలులో నిర్వహించే ఫార్మేటివ్ పరీక్షా ప్రశ్నాపత్రాలను కూడా మొబైల్‌లో వాట్సాప్ ద్వారా పంపించిన పరిస్థితి ఉంది. అదే విధంగా ఉపాధ్యాయులకు డ్యూటీ ఆర్డర్స్ కూడా వాట్సాప్ ద్వారా పంపించిన సందర్భాలు ఉంటున్నాయి. గతంలో ఉపాధ్యాయులకు ఇచ్చే శిక్షణ ఆన్‌లైన్ దీక్ష యాప్ ద్వారా ఉపాధ్యాయులు పూర్తి చేశారు. ఉపాధ్యాయుల శిక్షణకోసం, సమావేశాల కోసం యూట్యూబ్, వెబెక్స్ లాంటి ఆన్‌లైన్ సాధనాలు వినియోగిస్తున్నారు. ఇటువంటి నేపథ్యంలో ఉపాధ్యాయులు తమ మొబైల్ ఫోన్ వినియోగంపై నిషేధం విధించడంతో ప్రయోజనం ఎంతవరకు సఫలీకృతం అవుతుందో చూడాలి. ప్రతిరోజూ ఏదో ఒక ఆన్‌లైన్ పనులు అత్యవసరం అంటూ ఉపాధ్యాయులు మొబైల్ ఫోన్లు వినియోగించేలా చేయడం తగదు. కాబట్టి ఉపాధ్యాయులకు ఆన్‌లైన్ పనులు పూర్తిగా తగ్గించి తర్వాత మొబైల్ ఫోను వినియోగంపై నిషేధం విధించాలి. ●

# యుకెలో ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ సమస్య



## వందల విమానాలు రద్దు!

**లండన్, ఆగస్టు 29:** యూకేలోని ఎయిర్‌ట్రాఫిక్ కంట్రోల్ వ్యవస్థలో తాజాగా సాంకేతిక సమస్య తలెత్తింది. దీంతో దేశవ్యాప్తంగా వందల సంఖ్యలో విమాన సర్వీసులు రద్దు కావడమో, ఆలస్యంగా నడవడమో చోటు చేసుకొంటున్నాయి. భారీ సంఖ్యలో ప్రజలు యూకే విమానాశ్రయాల్లో పడిగాపులు కాస్తున్నారు. అంతేకాకుండా యూకేకు రావాల్సిన విమానాల్లో కూడా జాప్యం చోటు చేసుకోవడంతో వేలాది మంది విదేశాల్లోనే చిక్కుకుపోయారు. ఈ సాంకేతిక సమస్యను కొన్ని గంటల వ్యవధిలోనే సరిచేశారు. కానీ విమానయాన సర్వీసుల్లో, ఎయిర్‌పోర్టుల్లో జాప్యం కొనసాగుతోంది. ఈ పరిస్థితి కొన్ని రోజుల పాటు కొనసాగవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ పరిస్థితిపై హీత్రూ విమానాశ్రయం ఓ ప్రకటనల విడుదల చేసింది. 'విమాన సర్వీసు షెడ్యూల్ అమల్లో అంతరాయం ఏర్పడింది. దీంతో మంగళవారం టిక్కెట్లు బుక్‌చేసుకొన్న వారు ఎయిర్‌పోర్టుకు బయల్దేరే ముందు విమానయాన సంస్థను సంప్రదించండి' అని వెల్లడించింది. ఇకర గాట్విక్ ఎయిర్‌పోర్టు మాత్రం మంగళవారం నుంచి సాధారణ షెడ్యూల్‌లో విమానాలను నడపాలనే లక్ష్యంతో ఏర్పాట్లు చేస్తోంది. కానీ ప్రయాణికులు విమానాల స్టేటస్‌ను ఎయిర్‌లైన్స్ వద్ద ధ్రువీకరించుకొని బయల్దేరాలని వెల్లడించింది. లూటన్ ఎయిర్ పోర్టులో షెడ్యూల్ జాప్యాలు నెలకొన్నాయి.

యూకేలోని నాట్స్ తొలుత ఆటోమేటెడ్ ఫ్లైట్ ప్లానింగ్ సిస్టమ్‌లో సమస్యను సోమవారం మధ్యాహ్నం గుర్తించింది. దాదాపు నాలుగు గంటల పాటు ఇది మొరాయించినట్లు తెలుస్తోంది. దీంతో విమానాల షెడ్యూల్ ఆటోమెటిక్ వ్యవస్థలో సమస్యలు మొదలయ్యాయి. ఈ కారణంగా సిబ్బంది మాన్యువల్‌గా చేయాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో జాప్యం మొదలైంది. ఈ లోపాన్ని గుర్తించిన వెంటనే సరిచేసినట్లు నాట్స్ వెల్లడించింది. కాకపోతే విమాన ప్రయాణాలు సాధారణ స్థితికి రావడానికి కొంత సమయం పడుతుందని తెలిపింది. ప్రస్తుతం బ్రిటిష్ ఎయిర్‌వేస్, వర్జిన్ అట్లాంటిక్, టీయూఐ తదితర సంస్థల విమాన ప్రయాణాల్లో జాప్యం నెలకొంది. దీనిపై నాట్స్ స్పందిస్తూ, 'మేము ఈ లోపం కారణంగా ప్రభావిత సర్వీసులను సాధారణస్థితికి చేర్చేందుకు విమానయాన సంస్థలు, సిబ్బందితో కలిసి పనిచేస్తున్నాం. మా ఇంజినీర్లు జాగ్రత్తగా ఫ్లైట్ ప్లానింగ్ సిస్టమ్ పనితీరును గమనిస్తున్నారు. మేము సాధారణ స్థితికి చేరతాం' అని వెల్లడించింది. ఫ్లైట్ రాడార్ 14 ప్రకారం లండన్‌లోని హీత్రూ ఎయిర్‌పోర్టులో సోమవారం ఒక్క రోజే 142 విమాన సర్వీసులు రద్దు కాగా, 289 సర్వీసుల్లో జాప్యం నెలకొంది. ఇక గాట్విక్ ఎయిర్‌పోర్టులో 111 విమానాలు రద్దు కాగా, 253సర్వీసుల్లో జాప్యంజరిగింది. మొత్తంగా యూకేకు రాకపోకలు జరిపే 1200 విమాన సర్వీసుల్లో అంతరాయం ఏర్పడింది. దాదాపు మొత్తం మీరు 2,00,000 మంది ప్రయాణికులు దీనికి ప్రభావితమై ఉంటారని అంచనా వేస్తున్నారు. బ్రిటన్‌కు చెందిన ఎకానమీ ఎయిర్‌లైన్స్ సంస్థ ఇజిజెట్ మంగళవారం 80 విమానాలను రద్దుచేసింది. బ్రిటిష్ ఎయిర్‌వేస్ 60 విమానాలు రద్దు చేసింది.



## కాలుష్యంతో ఢిల్లీ ఉక్కిరిబిక్కిరి

### 11 యేళ్లకుపైగా తగ్గుతోన్న జీవితకాలం

**న్యూఢిల్లీ, ఆగస్టు 29:** ప్రపంచంలోనే అత్యంత కాలుష్య నగరంగా దేశ రాజధాని ఢిల్లీ కొనసాగుతున్నట్లు తాజా అధ్యయనంలో పేర్కొన్నది. ప్రస్తుత కాలుష్య స్థాయి ఇదే రీతిలో కొనసాగితే ఇక్కడి ప్రజలు 11.9 యేళ్ల జీవితకాలాన్ని కోల్పోయే ప్రమాదం ఉందని తెలిపింది. యూనివర్సిటీ ఆఫ్ షికాగో ఎనర్జీ పాలసీ ఇన్‌స్టిట్యూట్ విడుదల చేసిన 'ది ఎయిర్ క్వాలిటీ లైఫ్ ఇండెక్స్'లో ఈ వివరాలు వెల్లడించింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశించిన కాలుష్య స్థాయిల కంటే ఇక్కడ చాలా ఎక్కువగా ఉందని స్పష్టం చేసింది.

దేశంలో 67.4 శాతం మంది కాలుష్య స్థాయిలు ఎక్కువంగా ఉన్న ప్రాంతాల్లోనే జీవిస్తున్నారని తాజా నివేదిక వెల్లడించింది. ముఖ్యంగా పిఎం 2.5 కారణంగా దేశ ప్రజల సరారి ఆయుర్దాయం 5.3 యేళ్లు తగ్గిపోతోందని తెలిపింది. ఢిల్లీని ప్రపంచలోనే అత్యంత కాలుష్య నగరంగా పేర్కొన్న ఎక్యూఎల్ఐ.. డబ్ల్యుహెచ్‌వో ప్రమాణాలతో పోల్చి ఇక్కడున్న 1.8 కోట్ల మంది ప్రజలు తమ జీవితకాలంలో 11.9 యేళ్లను ఈ కాలుష్యం కారణంగా కోల్పోనున్నారని తెలిపింది. అత్యంత తక్కువ కాలుష్యమున్న పంజాబ్‌లోని పఠాన్‌కోట్ జిల్లాలోనూ ప్రమాదకర కాలుష్య స్థాయిలు (పిఎం 2.5) డబ్ల్యుహెచ్‌ఓ ప్రమాణాల కంటే ఏడు రెట్లు ఎక్కువగా ఉన్నట్లు తెలిపింది. ఇదే పరిస్థితి కొనసాగితే ఇక్కడి ప్రజల ఆయుష్షు కూడా 3.1 యేళ్లు తగ్గిపోతుందని అంచనా వేసింది.

ఉత్తరాదిన కాలుష్యానికి భౌగోళిక, వాతావరణ అంశాలు కారణమైనప్పటికీ.. మానవ ప్రమేయంతోనూ భారీ స్థాయిలో కాలుష్యం పేరుకుపోతోందని తెలిపింది. దేశంలో మిగతా ప్రదేశాలతో పోలిస్తే ఇక్కడి జనాభా సాంద్రత మూడురెట్లు ఎక్కువగా ఉండటం, తద్వారా వహనాలు, నివాస ప్రాంతాలు, వ్యవసాయ సంబంధిత పనులతో కాలుష్యం మరింతగా పెరిగిపోతోందని పేర్కొంది. కాలుష్యం కారణంగా బంగ్లాదేశ్, భారత్, పాకిస్థాన్, చైనా, నైజీరియా, ఇండోనేసియా దేశాల్లోని ప్రజలు ఒకటి నుంచి ఆరేళ్లకుపైగా తమ జీవితకాలాన్ని కోల్పోతున్నారని తాజా నివేదిక వెల్లడించింది.

## మూడు కొత్త చట్టాలు అమల్లోకి వస్తే ఏ కేసు రెండేళ్లకు మించి కొనసాగదు


### కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

**గాంధీనగర్, ఆగస్టు 29:** నూతనంగా మార్పులు చేసిన ఐపిసి, సిఆర్‌పిసి, ఐఇఎ చట్టాలు ద్వారా ఎటువంటి కేసైనా తీర్పు రావడానికి రెండేళ్లకు మించి పట్టదని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా అన్నారు. గాంధీనగర్‌లోని వెస్ట్రన్ జోనల్ కౌన్సిల్ ఆఫ్ స్టేట్స్ 26వ సమావేశంలో కేంద్రమంత్రి మాట్లాడుతూ పైవిధంగా అన్నారు.

ఈ సమావేశానికి గుజరాత్, మహారాష్ట్ర, గోవా, దాద్రా, నగర్ హవేలీ, డామన్ దయ్యూలకు చెందిన ముఖ్య మంత్రులు, పాలకులు భూపేంద్ర పటేల్, ఏక్‌నాథ్‌షిండే, ప్రమోద్ సావంత్, ప్రఫుల్‌పటేల్ హాజరయ్యారు. అలాగే మహారాష్ట్ర డిప్యూటీ సిఎం దేవేంద్ర ఫడ్నవీస్, పశ్చిమ జోన్‌లోని వివిధ రాష్ట్రాల మంత్రులు, ప్రధాన కార్యదర్శులు హాజరయ్యారు. ఇటీవల పార్లమెంట్‌లో మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మూడు కొత్త బిల్లులు .. భారతీయ న్యాయ సంహిత బిల్లు-2023, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత బిల్, 2023, భారతీయ సాక్ష్య బిల్, 2023 ఉభయ సభలఆమోదం పొందిన తర్వాత ఏ కేసు కూడా రెండేళ్లకు మించి కొనసాగే అవకాశం ఉండదని, తద్వారా 70 శాతం న్యాయ వ్యవస్థపై వ్యతిరేక భావాన్ని తొలగించగలుగుతా మని కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను ఉటంకిస్తూ ఓ అధికార ప్రకటన వెలువడింది.

## ఆదిత్య ఎల్1 ప్రయోగంపై ఆసక్తి

### ఇస్రో ట్విటర్ ఖాతాలో ట్రెండ్ అవుతున్న శ్రీహరికోట




ఆదిత్య ఎల్1లో అమర్చిన ఏడు ఉపకరణాలు

**శ్రీహరికోట (తడ), ఆగస్టు 29 ప్రభాతవార్త:** సెప్టెంబర్ 2న ప్రయోగించనున్న ఆదిత్య ఎల్1పై దేశంలో ఆసక్తి పెరిగింది. ఇటీవల చంద్రయాన్-3 ప్రయోగం సరికొత్త చరిత్ర సృష్టించడంతో సూర్య పరిశోధనల కోసం ప్రయోగిస్తున్న ఆదిత్య ఎల్1 ఎప్పుడెప్పుడా అని దేశ ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇందుకు తగ్గట్లే ఇస్రో ట్విట్టర్ ఎక్స్‌లో శ్రీహరికోట పేరు ట్రెండవుతోంది. సెప్టెంబర్ 2 మధ్యాహ్నం 11.50 గంటలకు జరగనున్న పిఎస్ఎల్‌వి సి-57 రాకెట్ ద్వారా ఆదిత్య ఎల్1ను ప్రయోగించనున్నారు. ఆ సమయంలో పిఎస్ఎల్‌వి ప్రయోగ వీక్షణ కోసం అప్పుడే ఆన్‌లైన్ దరఖాస్తులు వెల్లువెత్తుతున్నాయి. వాస్తవానికి ప్రయోగ సమయం రోజే ఎల్1 పరిధిలోకి ఉపగ్రహం చేరే అవకాశాల్లేవు. ఏకంగా 15 లక్షల కిలోమీటర్ల దూరంలోని లాగ్రాంజ్-1 (ఎల్1) అనే చోట హాలో కక్ష్యలో ఉపగ్రహం చేరి సూర్యుడిపై పరిశోధనలు చేస్తుంది. ఇందుకుగాను నాలుగు నెలలకు పైగా సమయం పడుతుంది.

చంద్రయాన్-3 అంచలంచెలు దాటుకొని 3 లక్షల 80 వేల కిలోమీటర్లు చేరేందుకు 41 రోజుల సమయం పట్టింది. ఇది ప్రస్తుతం సుమారు నాలుగింతల ప్రయాణం ఎక్కువ చేయాల్సి ఉంది. అయితే భూకక్ష్యలో సౌర కక్ష్యలో తిరిగే అవసరం లేకుండా అంతరిక్ష కక్ష్య నుంచి నేరుగా లాగ్రాంజ్-1 ప్రాంతానికి చేరుకునే అవకాశం ఉన్న కారణంగా నాలుగు నెలల సమయం సరిపోతుందని కొందరు అంటున్నారు. ఈ ఆదిత్య ఎల్1లో ఏడు ఉపకరణాలను సూర్య పరిశోధనల కోసం పంపిస్తున్నారు. వాటిని ఇప్పటికే రాకెట్ శీర్షభాగంలో ఉన్న ఆదిత్య ఎల్1లో అమర్చి ఉన్నారు. అమెరికా, జపాన్, యూరోపియన్ స్పేస్ ఏజన్సీ, చైనాల తర్వాత సూర్య పరిశోధనల కోసం ఉపగ్రహాన్ని ప్రయోగిస్తున్న 5వ దేశం మనది. సూర్యగోళం నుంచి ప్రసరించే అత్యంత శక్తివంతమైన కాంతి ప్రభావాన్ని అధ్యయనం చేసేందుకు వీలుగా ఆదిత్య ఎల్1లో అమర్చిన ఏడు పేలోడ్లు పనితీరు ప్రదర్శించాల్సి ఉంది. ఇందులో నాలుగు పేలోడ్లు నేరుగా సూర్యుడిని అధ్యయనం చేస్తే మిగతా మూడు పేలోడ్లు సమీపంలోని సౌర రుణువులు, అయస్కాంత క్షేత్రాల గురించి శోధిస్తాయి. అందుకనే వీటిని రెండు విభాగాలుగా ఆదిత్య ఎల్1 ఉపగ్రహంలో అమర్చి ఉన్నారు. ఇదిలావుంటే శ్రీహరికోటలోని సెకండ్ లాంచ్ ప్యాడ్ నుంచి పిఎస్ఎల్‌వి సి-57 ప్రయోగం జరగనుంది. ఈ రాకెట్ ప్రయోగానికి సంబంధించి లాంచ్ రిహార్సల్స్ అనంతరం గురువారం వర్చువల్ విధానంలో ఎంఆర్‌ఆర్ సమావేశం జరపనున్నారు. శ్రీహరికోటలో ప్రస్తుతం ఆదిత్య ఎల్1 ప్రయోగంపై ఇస్రో శాస్త్రవేత్తలు పూర్తి దృష్టి కేంద్రీకరించారు.

## ఇమ్రాన్‌కు తోషాఖానా కేసులో శిక్ష నిలిపివేత



**ఇస్లామాబాద్, ఆగస్టు 29:** పాకిస్థాన్ మాజీ ప్రధాన మంత్రి, పాక్ తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్ పార్టీ చైర్మన్ ఇమ్రాన్ ఖాన్‌కు భారీ ఊరట లభించింది. తోషాఖానా కేసులో ఆయకు ట్రయల్ కోర్టు విధించిన మూడేళ్ల శిక్షను ఇస్లామాబాద్ హైకోర్టు నిలిపివేసింది. తోషాఖానా అవినీతి కేసులో తనకు పడ్డ శిక్షను రద్దు చేయాలంటూ ఇమ్రాన్ దాఖలు చేసుకున్న పిటిషన్‌పై విచారణ పూర్తి చేసిన హైకోర్టు సోమవారమే తీర్పును రిజర్వ్ చేసింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అమిర్ ఫారూఖ్, జస్టిస్ తారీఖ్ మహ్మద్ జహంగిరిలతో కూడిన ధర్మాసనం మంగళవారం ప్రకటించింది. ఇమ్రాన్ ఖాన్ ప్రధానిగాఉన్న సమయంలో ఆయనకు వచ్చిన బహుమతులను 'తోషాఖానా' నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేసి, అమ్ముకున్నారనే ఆరోపణలు ఉన్నాయి. దీనిపై గతంలోనే కేసు నమోదైంది. ఈ కేసులో ఇస్లామాబాద్‌లోని జిల్లా, సెషన్స్ కోర్టు ఆగస్టు 5న ఇమ్రాన్‌కు మూడేళ్ల జైలు శిక్ష, జరిమానా విధించింది. అంతేకాకుండా ఐదేళ్లపాటు ఎన్నికల్లో పోటీ చేయకుండా అనర్హత వేటు వేసింది. తీర్పు వెలువడిన వెంటనే అరెస్టయిన ఇమ్రాన్, ప్రస్తుతం పంజాబ్ ప్రావిన్స్‌లోని అటక్ జిల్లా జైలులో శిక్ష అనుభవిస్తున్నారు. ఈ క్రమంలోనే ట్రయల్ కోర్టు తీర్పును సవాల్ చేయగా, ఇస్లామాబాద్ హైకోర్టు దీన్ని నిలిపివేసింది.

## దేశంలో కరోనా తాజాకేసులు-23

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు29:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 23 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారినపడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,97,056కు చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,63,618మంది కోలుకోగా 1509 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,929కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసులసంఖ్య 81,70,648కి చేరగా, 80,21,908 మంది వరకు కోలుకున్నారు. 1,48,557 మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,07,212కి చేరింది. అందులో 68,34,251 మందికోలుకున్నారు. 71,949మంది మరణించారు.

## 'ఇందిరాగాంధీ చంద్రుడి వద్దకు చేరుకున్నప్పుడు'!

### మరోసారి తడబడిన మమత



**కోల్‌కతా, ఆగస్టు 29:** పశ్చిమ బెంగాల్ ముఖ్య మంత్రి మమతా బెనర్జీ మరోసారి తడబాటుకు గురయ్యారు. మాజీప్రధాని ఇందిరాగాంధీ చంద్రుడిపైకి వెళ్లారంటూ వ్యాఖ్యానించి నెట్టింట ట్రోలింగ్‌కు గురయ్యారు. ఇటీవల భారత అంతరిక్ష సంస్థ (ఇస్రో) ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన చంద్రయాన్-3 విజయం గురించి వెల్లడిస్తూ ఆమె ఇదే తరహాలో మాట్లాడారు. ఇందిరా గాంధీ ప్రధానిగా ఉన్న సమయంలో సోవియట్ యూనియన్‌కు చెందిన రాకెట్‌లో భారత్‌కు చెందిన రాకేశ్ శర్మ అంతరిక్షంలోకి వెళ్లారు. దీని గురించి మమతా బెనర్జీ తాజాగా మాట్లాడుతూ 'ఇందిరాగాంధీ చంద్రుడి వద్దకు చేరుకున్నప్పుడు అక్కడినుంచి హిందుస్థాన్ఎలా ఉందని రాకేశ్‌ను అడిగారు. ప్రపంచంలోనే ఉత్తమంగా ఉందని ఆయన బదులిచ్చారు' అంటూ ఆమె ఓ కార్యక్రమంలో మాట్లాడేశారు. వాస్తవానికి రాకేశ్ శర్మ వెళ్లింది అంతరిక్షంలోకి కానీ ఆమె మాత్రం చంద్రుడిపైకి అని ప్రస్తావించారు. అదీనూ ఇందిరా గాంధీ వెళ్లారని ప్రస్తావించడం విశేషం. దీంతో ఆమె వ్యాఖ్యలపై పలువురు విమర్శలు గుప్పిస్తు న్నారు. ఇటీవల చంద్రయాన్-3 విజయవంతమైన సందర్భంలో కూడా ఇలాగే మమత మాట్లాడుతూ, రాకేశ్ శర్మ గురించి ప్రస్తావించారు. అయితే రాకేశ్ శర్మకు బదులు రాకేశ్ రోషన్ అని అన్నారు. దాంతో బాలీవుడ్ నటుడు, నిర్మాత రాకేశ్ రోషన్ ఒక్కసారిగా ట్రెండింగ్‌లోకి వచ్చారు. దాంతో నెట్టింట్లో మీమ్స్ హాల్‌చల్‌చేశాయి.

## ఇండోనేషియాలో 3 భారీ భూకంపాలు

**బాలి, ఆగస్టు 29:** లోపల అగ్నిపర్వతాలతో ఉన్న ఇండోనేషియాలో మరోసారి భారీ భూకంపం వచ్చింది. రిక్టర్ స్కేలుపై దాని తీవ్రత 7గా నమోదైంది. మంగళవారం ఉదయం 4 గంటలకు ఈ భూకంపం వచ్చినట్లు తెలిపారు. దీని తర్వాత బాలీ తీరంలో 6.1 తీవ్రతతో మరో భూకంపం, ఆ తర్వాత లొంబోక్ దీవుల్లో 6.5 తీవ్రతతో మూడో భూకంపం వచ్చాయి. మొదటి భూకంపం బాలికి ఉత్తరాన సముద్ర లోతుల్లో వచ్చినట్లు తెలిసింది. ఈ విషయాన్ని యూరోపియన్ మెడిటరేనియన్ సిస్మోలాజికల్ సెంటర్ (ఇఎంఎస్‌సి) తెలిపింది. ఇండోనేషియా మటారమ్‌కి ఉత్తరాన 203 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం ఉంది. ఇది భూమికి 516 కిలోమీటర్ల లోతులో ఉందని తెలిసింది. అంత లోతులో రావడం వల్లే ఉపరితలంపై పెద్దగా సమస్య ఏదీ రాలేదు. అందువల్ల ఈ భూకంపాల వల్ల ఎలాంటి సునామీ సమస్యా లేదని అమెరికా జియోలాజికల్ ఏజెన్సీలు తెలిపాయి. బాలీలో అంతర్జాతీయ పర్యాటకులు భూప్రకంపనలను ఫీల్ అయ్యారు. వారంతా హోటళ్ల నుంచి బయటకు పరుగులు పెట్టారు. అయితే అక్కడ ఏ భవనాలూ దెబ్బతినలేదని తెలిసింది. ఇండోనేషియా అగ్నిపర్వతాలతో కూడిన భూమిపై ఉంది. అందు వల్ల లోపల అగ్నిపర్వతాలు తరచూ పేలడం, బద్ధలవ్వడం వంటివి జరుగుతున్నాయి.

## చైనాలో 25యేళ్లలోపు పెళ్లి చేసుకుంటే రివార్డ్



**బీజింగ్, ఆగస్టు 29:** చైనాలో జననాల రేటు గణనీయంగా తగ్గుతుండడంతో స్థానిక యంత్రాం గాలు కీలక చర్యలు చేపడుతున్నాయి. తాజాగా 25 లేదా అంతకంటే తక్కువ వయసులో వివాహం చేసుకునే యువతులకు రివార్డు అందనుంది. జెజియాంగ్ రాష్ట్రంలోని చాంగ్షాన్ కౌంటీ ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. 140 కోట్లకు పైగా జనాభా కలిగిన చైనా ప్రస్తుతం తగ్గిపోతున్న జన నాల రేటుతో కలవరపడుతోంది. ఈ క్రమంలోనే యువతులు తగిన వయసులో వివాహం చేసుకు నేందుకు, పిల్లలను కనేలా ప్రోత్స హించే చర్యల్లో భాగంగా చాంగ్షాన్ నగదు ప్రోత్సాహకాన్ని తీసుకు వచ్చింది. 25 లేదా అంతకంటే తక్కువ వయసులో వివాహం చేసుకునే యువతులకు దానిని అందించ నుంది. అయితే అది మొదటి వివాహం అయి ఉండాలి. నగదు పథకం కింద వెయ్యి యువాన్లు ఇస్తుంది. ఆ తర్వాత కూడా పిల్లల సంరక్షణ, విద్య విషయంలోనూ సబ్సిడీలు ఇచ్చి జంటలకు ఆర్థికంగా సహకరించనుంది. చైనాలో స్త్రీ, పరు షుల కనీస వివాహ వయసు 20, 22గా ఉంది. ప్రజలు చిన్న కుటుంబాలకు అలవాటు పడడం, జీవన వ్యయాలుపెరగడం, సాంస్కృతిక మార్పులు వంటి కారణాలతో పెళ్లి చేసుకునే జంటల సంఖ్య తగ్గిపోతోంది. 2022లో చైనా పౌర సంబంధాల వ్యవహారాల మంత్రిత్వ శాఖ విడుదల చేసిన గణాంకాల ప్రకారం 2021తో పోలిస్తే 2022లో వివాహం చేసుకునే వారి సంఖ్య 10.5 శాతం తగ్గిపోయింది. 2021లో 7.63 మిలియన్ల జంటలు వివాహం చేసుకోగా, 2022లో 6.8 మిలియన్ల జంటలు పెళ్లిళ్లు చేసుకున్నట్లు తెలిపింది. 1986 నుంచి ఇప్పటివరకు చైనాలో నమోదైనవివాహాల్లో గతేడాదే అతి తక్కువ వివాహాలు జరిగినట్లు వెల్లడించింది. అలాగే సంతానోత్పత్తి రేటు అతి తక్కువగా ఉంది. 2022లో అది 1.09కి పడి పోయిందని గణాంకాలు వెల్లడించాయి.

IN THE COURT OF THE HON'BLE II SENIOR CIVIL JUDGE : CITY CIVIL COURT AT HYDERABAD
O.S. NO. 866 OF 2018

Between :
M/s. ICICI BANK LIMITED
Regional Processing Center, Sriram Towers, 3rd Floor, Opp. Shadan College, Khairatabad, Hyderabad- 500004. Rep. by its Authorized Representative, & G.P.A. Holder P. Yogesh S/o. P.J. Laxinarayana, Age 38 Yrs, Occ. Manager, ICICI Bank, R/o. Hyderabad. ...Plaintiff

And

Sudha Egg Centre, Represented by Ramineni Simon S/o. Shantaiah Ramineni Age 43 Years, Plot No. 28, EP Munganoor Hayath Nagar, Ranga Reddy- 501505 ...Defendant

To,
Sudha Egg Centre, Represented by Ramineni Simon S/o. Shantaiah Ramineni Age 43 Years, Plot No. 28, EP Munganoor Hayath Nagar, Ranga Reddy- 501505

Take Notice that the above suit is filed against you for recovery of money. Take notice that the matter is posted on **14-09-2023** for your appearance. You are hereby informed to appear in the Court at 10:30 AM on that day either in person or through your counsel. Failing which the matter would be decided in your absence and will be heard ex-parte.

(By order of the Court)
C. V. Srinath
Advocate
Office No. 403 & 404,
Legend Commercial Complex,
Barkatpura, Hyde-27

## శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు బాంబు బెదిరింపు

### తనిఖీలు నిర్వహించిన భద్రత సిబ్బంది

**శంషాబాద్ ఆగస్టు29, ప్రభాతవార్త :** శంషాబాద్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి బాంబు బెదిరింపు మెయిల్ వచ్చింది. ఈ ఘటన సోమవారం ఉదయం జరగగా..విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఎయిర్‌పోర్టులో బాంబు పెట్టినట్లు ఓ వ్యక్తి కంట్రోల్ రూమ్‌కు మెయిల్ ద్వారా సమాచారం ఇచ్చాడు. ఈ వ్యక్తి సంబంధిత అధికారులకు ఫోన్ చేసి తన కుమారుడు పొరపాటున ఆ మెయిల్ పెట్టాడని క్షమించాలని వేడుకున్నాడు. అయినప్పటికి భద్రతా సిబ్బంది పోలీసులు అన్ని విధాలుగా విచారణ ప్రారంభించారు. బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌తో సిఐఎస్ఎఫ్, స్థానిక పోలీసులు ఎయిర్‌పోర్టు మొత్తం తనిఖీలు నిర్వహించారు. చివరకు బాంబు లేదని అధికారులు తేల్చారు. మెయిల్ ఆధారంగా దుండగుడిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## 'రాహుల్ చెప్పింది నిజమే'

### చైనా మ్యాప్‌పై సంజయ్ రౌత్ వ్యాఖ్యలు



**ముంబై, ఆగస్టు 29:** భారత భూభాగం విషయంలో చైనా మరోసారి కవ్వింపు చర్యలకు పాల్పడింది. అరుణాచల్ ప్రదేశ్, అక్షాయ్ చిన్ వంటి వివాదాస్పద భూభాగాలను తమ దేశంలో అంతర్భాగంగా పేర్కొంటూ ఓ మ్యాప్ విడుదల చేసింది. ఇది భారత్‌లో రాజకీయ దుమారానికి తెరలేపింది. దీనిపై శివసేన (యుబిటి) ఎంపీ సంజయ్ రౌత్ స్పందిస్తూ, కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. లడఖ్‌లోకి చైనా ప్రవేశించిందంటూ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు నిజమేనని తేలిందన్నారు. 'మన ప్రధాని మోడీ ఇటీవల బ్రిక్స్ సదస్సులో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో కొంతసేపు ముచ్చటించారు. ఆ తర్వాత కొద్దిరోజులకే చైనా ఈ మాప్‌ను విడుదల చేసింది. లడఖ్‌లోని ప్యాంగ్యాంగ్ లోయ వద్ద చైనా మన భూభాగాన్ని లాక్కుందని రాహుల్ చేసిన వ్యాఖ్యలు నిజమేనని అర్థమవుతోంది. ఇప్పుడు చైనా అరుణాచల్ ప్రదేశ్‌లోకి ప్రవేశించేందుకు ప్రయత్నిస్తోంది. మీకు ధైర్యముంటే, చైనాపై సర్జికల్ దాడులు చేయండి' అంటూ మోడీ ప్రభుత్వంపై రౌత్ ధ్వజమెత్తారు.

ఇటీవల లడఖ్‌లో పర్యటించిన సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ, 'లడఖ్ ఒక వ్యూహాత్మక ప్రాంతం. ఇక్కడ వేల కిలోమీటర్ల మేర భారత భూభాగాన్ని చైనా లాక్కుందన్న విషయం స్పష్టం. స్థానికులందరికీ ఈ విషయం తెలుసు. అయితే లడఖ్‌లో ఒక్క అంగుళం కూడా చైనా ఆక్రమించలేదని ప్రధాని మోడీ చెప్పడం బాధాకరం. ఇది అబద్ధం' అని వ్యాఖ్యలు చేశారు. దీన్ని ఉద్దేశిస్తూనే రౌత్ తాజాగా విమర్శలు చేశారు. ఇదిలా ఉండగా, 2023 సంవత్సరానికి సంబంధించి చైనా సోమవారం ఓస్టాండర్డ్ మ్యాప్‌ను విడుదల చేసింది. సరిహద్దుల్లోని వివాదాస్పద ప్రాంతాలతో పాటు అరుణాచల్ ప్రదేశ్, అక్షాయ్ చిన్, తైవాన్, దక్షిణ చైనా సముద్రాలను తమ దేశంలోని భూభాగాలుగా ఆ మ్యాప్‌లో సూచించింది. అరుణాచల్ ప్రదేశ్‌ను దక్షిణ టిబెట్‌గా పేర్కొంది. ఇప్పటికే భారత్ పలుమార్లు దీనిపై అభ్యంతరాలు వ్యక్తం చేసింది. అయినా చైనా తన తీరును మార్చుకోలేదు.

भारतीय विमानपत्तन प्राधिकरण
ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా
G20

మోసపూరిత నియామకాల పట్ల జాగ్రత్తగా ఉండండి

ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా యొక్క రిక్రూటర్‌లుగా తాము నటిస్తూ కపట మోసగాళ్ళు, వంచకులు, దళారులు/ఏజెంట్‌లు అయిన మోసగాళ్ళు తప్పుడు గుర్తింపులు తామే సృష్టించుకొని మోసాలకు పాల్పడుతున్నట్టుగా ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (AAI) కు సమాచారం తెలియవచ్చింది.

AAI పేరిట వచ్చే అటువంటి అవాస్తవ నకిలీ ప్రకటనలు/కాల్ లెటర్స్/ఉద్యోగ నియామక అబద్ధపు పత్రాలు/దొంగ మెసేజ్‌లు వంటి మోసాలకు ప్రలోభపడవద్దని ఇందుమూలముగా కాగోరు అభ్యర్థులను/సాధారణ ప్రజానీకాన్ని జాగరూకతతో ఉండవలసినదిగా హెచ్చరిస్తున్నాము.

నియామకానికి సంబంధించిన అన్ని వివరాలు, ప్రకటనలు, డాక్యుమెంట్ నిరూపణలు, ఇంటర్వ్యూ షెడ్యూలు, ఫైనల్ ఫలితాలు వగైరాల వంటివి అన్నీ AAI యొక్క వెబ్‌సైట్ www.aai.aero పై మాత్రమే ప్రచురింపబడతాయి.

ఏ తెలియని మూలాల నుండి అందిన కమ్యూనికేషన్ అయినా దాని అధీకృతం తెలుసుకొనే నిమిత్తం కెరీర్ > www.aai.aero నుండి క్రాస్ వెరిఫికేషన్ చేసుకొనవచ్చును. ఎవరైనా అటువంటి మోసానికి బలి అయినట్లయితే/మోసపు నియామక రాకెట్‌కు వంచనకు గురి అయినట్లయితే స్థానిక పోలీస్ స్టేషన్‌లో అటువంటి మోసగాళ్ళ గురించి FIR దాఖలు చేయవలసినదిగా సూచిస్తున్నాము. హిందీ ప్రకటన అనువాదానికి https://www.aai.aero/sites/default/files/aaiupload/AAI%20Ad-8x8-HINDI.pdf పై దయచేసి క్లిక్ చేయండి.

ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (HR)
CBC 03111/12/0004/2324
నిట్ నం.04/2023-24



ఫారెస్ట్ అధికారులు దగ్ధం చేసిన పూరిగుడిసె

## నివాస గుడిసెకు నిప్పంటించిన ఫారెస్ట్ అధికారులు

### అధికారులు, గిరిజనుల మధ్య వార్

**కొల్హాపూర్, ఆగస్టు29 ప్రభాతవార్త:** మండలంలోని వనపాం తండాలో గత రెండు మూడు రోజులుగా ఫారెస్ట్ అధికారులు, గిరిజనులకు మధ్య వార్ కొనసాగుతుంది. తండాకు చెందిన రమావత్ లాల్య కుటుంబం గత కొనేళ్లనుగా ఫారెస్ట్ భూమిలో నివాస పూరి గుడిసె వేసుకుని నివాసం ఉంటున్నారు. అయితే అంతకుముందే ఫారెస్ట్ అధికారులు గుడిసెను ఫారెస్ట్ నుంచి తొలగించాలని కోరినా ససేమిరా అనడంతో మంగళవారం సాయంత్రం కుటుంబ సభ్యుల కళ్లముందే సాక్షాత్తు ఫారెస్ట్ అధికారులే నిప్పంటించినట్లు బాధితులు బోరున విలపించారు. ఈ ఘటనలో మూడు తులాల బంగారం, 40 తులాల వెండి, రూ.5 వేల నగదుతో పాటు నిత్యావసర వస్తువులు, వంట సామాగ్రి కాల్పోయినట్లు బాధితులు తెలిపారు. తమకు ముందస్తుగా ఎలాంటి నోటీసులు జారీ చేయకుండా అకస్మాత్తుగా నివాస గుడిసెకు నిప్పంటించడం ఏంటని తండావాసులు ఫారెస్ట్ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తంచేశారు. బాధితులనుండి దాదాపు రూ.50 వేలు ఫారెస్ట్ అధికారులు డిమాండ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. అందుకు ఒప్పుకోలేనందునే ఇంతటి దారుణానికి ఒడిగట్టారని బాధితులు ఆరోపిస్తున్నారు. విధి నిర్వహణలో విచక్షణ రహితంగా తమపై దాడి చేసిన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్‌తో పాటు సెక్షన్ ఆఫీసర్లపై ఉన్నతాధికారులు తగు చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.లేనియెడల పెద్దఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

## మంటగలుస్తున్న మానవత్వం, కాసుల కోసం కన్నవారు ఖతం

**పాపన్నపేట, ఆగస్టు 29, ప్రభాతవార్త:** మానవత్వం మంటగలుస్తున్నాయి. కాసుల కోసం కన్నవారు అని కూడా చూడకుండా ఖతం చేస్తూ సమాజం తలదించుకునేలా చేస్తున్నారు. కాసుల కోసం కన్న తల్లినే కన్న కొడుకు కడతేర్చిన సంఘటన మండల పరిధిలోని అన్నారం గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. ఎస్ఐ మహిపాల్‌రెడ్డి కథనం ప్రకారం అన్నారం గ్రామానికి చెందిన దనమొల్ల గంగయ్య, శంకరమ్మలకు నలుగురుసంతారం కాగా గత పదేళ్ల క్రితం గంగయ్య మృతి చెందాడన్నారు. భర్త మృతి చెందడంతో శంకరమ్మ(57) కూలీ పనులు చేస్తూ ఇరువురు కుమార్తెల వివాహంచేసి అత్తారింటికి సాగనంపింది. ఇద్దరు కుమారుల్లో ఒక కుమారుడు ఈనటి ప్రమాదంలో మృతి చెందగా ఉన్న ఒక్క కొడుకు ప్రసాద్‌ను అల్లారు ముద్దుగా పెంచి పోషించుకుందన్నారు. ప్రసాద్ ఆటోను తోలుతూ జీవనం సాగిస్తుండగా మద్యంకు బానిసై మంగళవారం తల్లితో గొడవ పడి తల్లి చనిపోతే రైతు బీమా కింద రూ.5 లక్షలు వస్తాయని దురాలోచన చేసి తల్లిని చీరతో ఉరివేసి హత్య చేసి ఏమీ ఎరగనట్లు వ్యవహరించాడన్నారు. మృతురాలి గొంతుపై గాట్లు కానరావడంతో స్థానికులు అనుమానం వ్యక్తంచేస్తూ పోలీసులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న మెదక్ సిఐ వెంకటేశం, పాపన్నపేట ఎస్ఐ మహిపాల్‌రెడ్డిలు తమ సిబ్బందితో చేరుకుని పరిస్థితిని సమీక్షించగా కొడుకే తల్లిని హత్య చేసినట్లు నిర్ధారించుకుని తమదైన శైలిలో విచారించగా రైతు బీమా డబ్బులు వస్తాయని చంపేసినట్లు ఒప్పుకున్నాడన్నారు. ప్రసాద్‌ను అదుపులోకి తీసుకుని శవానికిపోస్టుమార్టంనిర్వహించి కుటుంబసభ్యులకు అప్పగించినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## కాంగ్రెస్ ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ నుంచి వర్గీకరణ అంశం తొలగించాలి

### మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య డిమాండ్



సమావేశంలో మాట్లాడుతున్న చెన్నయ్య, శ్రీధర్‌రావు, బైండ్ల శ్రీనివాస్ తదితరులు

**హైదరాబాద్, ఆగస్టు 29,ప్రభాతవార్త:** ఇటీవల చేవెళ్ల దళిత గిరిజన ఆత్మగౌరవ సభలో ప్రకటించిన ఎస్సీ,ఎస్టీ డిక్లరేషన్‌లో ఎస్సీ వర్గీకరణ అంశం చేర్చడం తగదని దాన్నివెంటనే డిక్లరేషన్‌నుంచి తొలగించాలని మాలమహానాడు జాతీయ అధ్యక్షులు జి.చెన్నయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం బంజారాహిల్స్‌లోని సంఘం కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చెన్నయ్య మాట్లాడుతూ రాజ్యసభలో ప్రతిపక్ష నేతగా ఉన్న ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేకు వర్గీకరణ జరపడం సాధ్యం కాదన్న విషయం తెలుసుననిని తెలంగాణ రాష్ట్ర కాంగ్రేస్‌నేతలు కొంతమంది తమ స్వార్థ రాజకీయాల కోసం వర్గీకరణ అంశం తెరపైకి తేవడం సరైంది కాదన్నారు. ఇటీవల జరిగిన వర్షాకాల పార్లమెంట్ సమావేశాల్లో వర్గీకరణ అంశం చర్చకు వచ్చినప్పుడు కేంద్రమంత్రి నారాయణస్వామి రాజ్యసభ సాక్షిగా వర్గీకరణ సాధ్యం కాదని తేల్చిచెప్పారన్నారు. ఈవిషయంపై పూర్తి అవగాహన ఉన్న మల్లికార్జున ఖర్గేను స్థానిక కాంగ్రేస్ నేతలు తప్పుదోవ పట్టించారని మండిపడ్డారు. త్వరలో ఢిల్లీకి వెళ్లి కాంగ్రేస్ అధిష్టానంను కలిసి అన్ని విషయాలు వివరిస్తామన్నారు. అలాగే ఎస్సీ,ఎస్టీ డిక్లరేషన్‌లో వర్గీకరణ అంశం తప్పా మిగతా అన్నిఅంశాలను తాము స్వాగతిస్తామన్నారు. చెన్నయ్య పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మాలమహానాడు స్టేట్ జనరల్ సెక్రటంరీ మన్నె శ్రీధర్‌రావు, గ్రేటర్ హైదరాబాద్ ప్రెసిడెంట్ బైన శ్రీనివాస్,గోకుల కళ్యాణ్, కమల్‌కుమార్, మైర్య, జగదీష్‌రంగముని, వర ప్రసాద్, మునిస్వామి తదితరులు పాల్గొన్నారు.

# మెగా డిఎస్సీ ప్రకటించాలి

### పాఠశాల విద్యా కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడించిన నిరుద్యోగులు

### ఉదయం నుంచి అరెస్టుల పరంపర కొనసాగించిన పోలీసులు

**హైదరాబాద్ (ప్రభాతవార్త), ఆగస్టు 29 ప్రభాతవార్త:** ఐదు వేల టీచర్ పోస్టులు కాదు 25 వేల టీచర్ పోస్టులు భర్తీ చేయాలని మెగా డిఎస్సీ ప్రకటించాలని డిమాండ్ చేస్తూ వందలాది మంది నిరుద్యోగులు మంగళవారం రాష్ట్ర పాఠశాల విద్యా శాఖ కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ ముట్టడిని పురస్కరించుకుని ఉదయం నుంచి సాయంత్రం వరకు పోలీసులు అరెస్టుల పరంపరను కొనసాగించారు. రాష్ట్రంలోని అనేక జిల్లాల నుంచి వచ్చిన నిరుద్యోగ టీచర్ అభ్యర్థులు పలు దిక్కుల నుంచి కమిషనర్ కార్యాలయం వరకు చేరుకుని ముట్టడించారు. తెలంగాణ నిరుద్యోగ జెఏసి చైర్మన్ నీల వెంకటేష్, రామ్మోహన రావు, గుజ్జ కృష్ణ ఆధ్వర్యంలో వేలాది మంది నిరుద్యోగులు అలియా కాలేజి నుంచి ర్యాలీగా బషీర్‌బాగ్, రవీంద్రభారతి మీదగా వచ్చి కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడించారు. అలియా కాలేజి నుంచి బయలుదేరిన అభ్యర్థులను పోలీసులు బషీర్‌బాగ్, ఎల్‌బి స్టేడియం వద్ద అడ్డుకోవడానికి ఎంతో ప్రయత్నం చేసి విఫలం చెందారు. పోలీసులను ఛేదించుకుని అభ్యర్థులు కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడించడానికి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా నిరుద్యోగులు డిఎస్సీ ప్రకటించాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. పోలీసులు అభ్యర్థులకు మధ్య వాగ్వాదం, తోపులాటలు జరిగింది. కొద్దిసేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. ఈ ర్యాలీలో పాల్గొన్న రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య అభ్యర్థులను నిలువరించడానికి ఎంతో సేపు ప్రయత్నించినప్పటికి సాధ్యం కాలేదు. అభ్యర్థులు ముకుమ్మడిగా తరలి పోయారు. ఈ సందర్భంగా కిందపడ్డ పది మంది అభ్యర్థులకు గాయాలయ్యాయి. ఆగ్రహా ఆవేశాలతో అభ్యర్థులు రెచ్చిపోయారు. అంతకు ముందు ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో 25 వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని పిఆర్‌సి కమిటీ రిపోర్ట్‌లో ప్రకటిస్తే 5 వేల టీచర్ పోస్టులు భర్తీ చేస్తామని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి ప్రకటించడం దారుణమన్నారు. తెలంగాణలోని ప్రాథమిక పాఠశాలలో 18 వేల టీచర్



మంగళవారం మీడియాతో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య

పోస్టులు ఖాళీగా ఉన్నాయని పార్లమెంట్ సాక్షిగా ప్రకటించారని, సిఎం కెసిఆర్ అసెంబ్లీలో 15వేల టీచర్ పోస్టులు భర్తీ చేస్తామని ప్రకటించారని, 25 వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఉపాధ్యాయ సంఘాలు ప్రకటిం చాయని ఆయన గుర్తుచేశారు. గత 25 సంవత్సరాలుగా ఎయిడెడ్ పాఠశాలల్లో 4,900 పోస్టులు ఖాళీగా ఉన్నాయని, పాఠశాలలో ఖాళీగా ఉన్న10 వేల పిఇటి పోస్టులు భర్తీ చేయాలని, 5 వేల క్రాఫ్ట్, డ్రాయింగ్, టీచర్ పోస్టులు భర్తీ చేయాలని, ప్రతి ఉన్నత పాఠశాలలో కంప్యూటర్ టీచర్ పోస్టును భర్తీ చేయాలని ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. పాఠశాలలో టీచర్ పోస్టుల భర్తీ చేయకపోతే పాఠశాలల్లో పిల్లలకు చదువులు ఎలా ? వస్తాయని ప్రశ్నించారు. ఈ ముట్టడి కార్యక్రమంలో బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జిల్ల పల్లి అంజీ, నాయకులు సైదులుగౌడ్, ఫృద్వీరాజ్, మోదీరాందేవ్, గౌతమి, శృతి, రమాదేవి, గంగా తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే పాలమూరు జిల్లాకు న్యాయం

### టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

### కాంగ్రెస్‌లో చేరిన గద్వాల బిఆర్ఎస్, బిజెపి నాయకులు

**హైదరబాద్,ఆగస్టు29,ప్రభాతవార్త:** తెలంగాణ వచ్చినా పాలమూరు గోస తీరలేదని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పాలమూరు జిల్లాకు న్యాయం జరుగుతుందని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అన్నారు. మంగళవారం జూబ్లిహిల్స్‌లోని రేవంత్ నివాసం వద్ద గద్వాల నియోజకవర్గానికి చెందిన బిఆర్ఎస్ బిజెపి నాయకులు పలువురు కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ మహబూబ్‌నగర్‌లో ఏదైనా అభివృద్ధి జరిగిందంటే అది కాంగ్రెస్ హయాంలోనే జరిగిందని అన్నారు. జూరాల, నెట్టంపాడు, కోయిల్‌సాగర్,శ్రీశైలం, కల్వకుర్తి ఎత్తిపోతల పథకం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టినవే అని గుర్తుచేశారు. బిఆర్ఎస్ వైఫల్యాలపై తిరుగబడి తరిమికొడుదామని ఆయన పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికల్లో పూర్వపు మహబూబ్‌నగర్ జిల్లా లో 14కు 14సీట్లు కాంగ్రెస్ గెలుసుకోబోతుందనిఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అన్ని సాగునీటి ప్రాజెక్టులకు ప్రాదాన్యత ఇచ్చి వెంటనే పూర్తిచేస్తామని తెలిపారు. వృద్దులకు వికలాంగులకు వితంతువులకు కల్లుగీతకార్మికులకు, డయాలిసిస్ పేషంట్లకు నెలకు 4వేల రూపాయలు పెన్షన్ ఇస్తామని తెలిపారు. రెండులక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని చెప్పారు. రూ.500 గ్యాస్ సిలెండర్ ఇస్తామని అన్నారు. ఆరోగ్యశ్రీ వైద్యం ఖర్చుల పరిమితి రూ.5లక్షలకు పెంచుతామని అన్నారు. కాంగ్రెస్‌లో మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ వెంకట్‌రామిరెడ్డి, రిటైర్డు ఎంఇవో సత్యనారాయణ, ఎంపిటిసి శివారెడ్డి, ఈశ్వర్, మాజి ఎంపిపి గోవిద్,నాయడు, సర్పంచ్ సునీతలకు కండువా కప్పి పార్టీలోకి రేవంత్ ఆహ్వానించారు.

## మర్రి జనార్ధన్‌రెడ్డిని ఎన్నికల్లో పోటీ చేయకుండా నిలువరించండి

### సుమోటోగా చీఫ్ ఎన్నికల కమిషన్ తీసుకోవాలి

### టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లురవి

**హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి వ్యాఖ్యలు సుమోటాగా స్వీకరించి కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికల్లో ఆయన పోటీ చేయకుండా నిలువరించాలని టిపిసిసి ఉపాధ్యక్షుడు మల్లు రవి డిమాండ్ చేశారు. మంగళవారం గాంధీభవన్‌లో మాట్లాడుతూ తెలకపల్లి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు ఇచ్చామని తెలిపారు. మర్రి జనార్ధన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ నేతలు ఎదురుపడితే పబ్లిక్‌గా కాల్చివేస్తా అనడం ప్రజాస్వామ్య స్ఫూర్తికే విరుద్ధమని దీనికిఎన్నికలు ఎందుకు కాల్చుకోవడాలు,కత్తులతో పొడుసుకోవడాలు వుంటే సరికాదా అని ఆయన వ్యాఖానించారు. బిఆర్ఎస్ కూడా హింసాయుతమైన ప్రకటనలు చేసే ఇలాంటి వీధిరౌడిలకు టికెట్లు ఎలా కేటా యిస్తుంది బిఆర్ ఎస్ విధానం కూడా అదేనా తెలియజేయాలని ఆయన కోరారు. మర్రి జనార్ధన్‌రెడ్డి వ్యాఖ్యలు కాంగ్రెస్ సీరియస్‌గా తీసుకొంది చీఫ్ ఎన్నికల అధికారికి డిజిపి దృష్టికి తీసుకొని వెళ్ళుతుందని హెచ్చరించారు. సీనియర్ నాయకుడు ఉపాధ్యక్షుడు నిరంజన్, వెంకట్రామి రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ అభ్యర్థుల ప్రకటన విడుదల చేసింది కానీ సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు ఆయా అభ్యర్థులపై వుండే పోలీసు కేసులను ఉంటే నేర చరిత్రను 48 గంటల్లో ప్రకటించాలనేనియమం పాటించడంలో నేటికి విఫలమైందని ఆయన దుయ్యబట్టారు. మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ అమలు చేయా లని ఎన్నికల కమిషన్‌కి లేఖ రాసినామని అభ్యర్థులుచేసే ఖర్చులవిషయంలో నియమ నిబం ధనలు కూడా మార్చాలని ఆయన కోరారు.

## తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ సభ్యుడుగా విష్ణుదాస్ శ్రీకాంత్ : కె.వి.రమణాచారి

**హైదరాబాద్ (నాంపల్లి), ఆగస్టు 29 ప్రభాతవార్త :** బ్రాహ్మణ సమాజానికి చేసిన విశేష సేవలకు గుర్తింపుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విష్ణుదాస్ శ్రీకాంత్‌ను తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ సభ్యుడుగా నియమించినట్లు తెలంగాణ ప్రభుత్వ సలహాదారు, తెలంగాణరాష్ట్ర బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్ డా. కె.వి.రమణాచారి తెలిపారు. ఈమేరకు రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి నిన్న 28వ తేదీన జారీచేయడం జరిగిందని పేర్కొన్నారు.

## ఓయు విద్యార్థులకు మూడు అసెంబ్లీ నియోజకవర్గాలు కేటాయించాలి

### రేవంత్‌ను కలిసిన ఓయు విద్యార్థులు

**హైదరాబాద్, ఆగస్టు 29,ప్రభాతవార్త :** ఉస్మానియా విద్యార్థి ఉద్యమకారులకు మూడు అసెంబ్లీ నియోజ కవర్గాలల్లో టికెట్లు కేటాయించాలని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి చైర్మన్ టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని గాంధీభవన్‌లో విద్యార్థులు కలిసి వినతి పత్రం సమర్పించారు. ఓయు విద్యార్థులకు రెండు టికెట్లు కేటాయిస్తామని రాహూల్ గాంధీ ఇచ్చిన హామిని నిలబెట్టుకోవాలని వారు కోరారు. టిఆర్ఎస్ 2014లో ఒక ఎంపి 3 అసెంబ్లీ స్థానాలకు విద్యార్థి ఉద్యమకారులను నిలిపిందని గుర్తుచేశారు. 2018లో మూడు అసెంబ్లీస్థానాలు, 30 కార్పొరేషన్లకు విద్యార్థినేతలను నియమించిందని వారు రేవంత్‌కు వివరించారు. సత్తుపల్లి టికెట్ మానవతారాయ్, చెన్నూరు దుర్గం భాస్కర్, జనగామ బాలక్ష్మీ గద్వాల కురువ విజయ్ కుమార్‌కు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి లింగంయాదవ్‌కు మునుగోడు,కరీంనగర్ కొనగాల మహేష్‌కు టికెట్ ఇవ్వాలనివారుడిమాండ్ చేశారు. సిఎల్‌పి నాయకుడు భట్టీవిక్రమార్కకు ప్రచారకమిటీచైర్మన్ మధుయాష్కీకి కూడా ఓయు విద్యార్థి ఉద్యమనేతలు వినతి పత్రం ఇచ్చినారు. బిఆర్ఎస్‌కు ధీటుగా విద్యార్థులను నిలుపాలని కోరారు.

## రైతులకు తేనెటీగల పెంపకంపై శిక్షణ

**హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** రైతులకు తేనెటీగల పెంపకంపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం తెలిపింది. ఈ మేరకు ఒక ప్రకటనలో జాతీయ తేనెటీగల పెంపకం, తేనెటీగల మిషన్, తేనెటీగల బోర్డు సహకారంతో ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్ డాక్టర్ వీ సునీతపేర్కొన్నారు. శాస్త్రీయ పద్దతుల్లోన తేనెటీగల పెంపకంపై ఆసక్తి గల రైతులకు సెప్టెంబరు 4వ తేదీ నుండి 9వ తేదీ వరకూ శిక్షణ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. ఈ శిక్షణలో పాల్గొనే వారికి తేనెటీగల పెంపకంలోని మెలకువలతో పాటు, మార్కెటింగ్ తదితర అంశాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో 25 మంది రైతులు, యువతకు ఈ శిక్షణ అందించనున్నట్లు చెప్పారు. శిక్షణలో పాల్గొనే వారికి ఉచిత భోజన వసతులు కల్పిస్తామన్నారు.

## గిరిజన ఓటు ఒక్కటి బిఆర్ఎస్‌కు పోనివ్వం

### కాంగ్రెస్ ఎస్టీసెల్ చైర్మన్ బెల్లయ్యనాయక్

**హైదరాబాద్, ఆగస్టు 29,ప్రభాతవార్త:** కాంగ్రెస్ ఎస్టీ సెల్ శ్రేణులు సెప్టెంబర్ 2నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఇంటింటికి పర్యటించి ఒక్క ఓటు కూడా బిఆర్ఎస్‌కు పోకుండాకట్టడిచేస్తామని కాంగ్రెస్ ఎస్టీసెల్ చైర్మన్ బెల్లయ్యానాయక్ అన్నారు. గాంధీ భవన్‌లో మంగళవారం విలేఖరులతో ఆయన మాట్లాడుతూ డిక్లరేషన్ అమలుచేస్తే ఐదు సంవత్సరాల్లో గిరిజన అభివృద్ధిలో విప్లవాత్మక మార్పులు వస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ పనికిరానిదని చెబుతూనే దానిని చూసి ఎందుకు భయపడుతున్నారని ఆయన నిలదీశారు. రేఖానాయక్‌కు బిఆర్ఎస్‌లో టికెట్ఇవ్వలేదు. ఆమె భర్త శ్యామ్ నాయక్ కాంగ్రెస్‌లో చేరినారనివారి అల్లుడుశరత్‌చంద్రను అక్రమంగా బదిలీచేశారని ఆయన ఆరోపించారు. పోలీసులు ట్రాన్స్‌కోలే అత్యధికంగా 'రావు'లే ఉన్నారని అన్నారు.



మంగళవారం ధర్నానుద్దేసించి ప్రసంగిస్తున్న ఐఎఫ్‌టియు జాతీయ అధ్యక్షురాలు డాక్టర్ అపర్ణ

## కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొడదాం

### ఐఎఫ్‌టియూ జాతీయ అధ్యక్షురాలు డాక్టర్ అపర్ణ

**హైదరాబాద్ (ధర్నాచౌక్), ఆగస్టు 29, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మికవ్యతిరేక విధానాలను తిప్పికొడదామని ఐఎఫ్‌టియూ జాతీయ అధ్యక్షురాలు డాక్టర్ అపర్ణ పిలుపునిచ్చారు. మంగళవారం భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టియూ) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో కార్మిక ధర్నా నిర్వహించారు. ఈ ధర్నానుద్దేసించి ఆమె మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం దేశాన్ని దేశ సంపదను సంపన్న వర్గాలకు, బడా కార్పోరేట్ శక్తులకు అప్పచెబుతోందని ఆగ్రహం వ్యక్తంచేశారు. కార్మిక వర్గాన్ని దోచుకోవటానికి కార్మిక అనుకూల చట్టాలను రద్దు చేసి, నాలుగు లేబర్‌కోడ్‌లను తీసుకువచ్చిందని మండిపడ్డారు. ఆజాదీకా అమృత్ మహోత్సవ్ పేరుతో ఊదరగొడుతున్నప్పటికీ కార్మిక జీవితాలు మాత్రం దుర్భరంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు వ్యతిరేక చట్టాల రద్దు కోసం రెండు సంవత్సరాలు వీరోచితంగా పోరాడి విజయం సాధించిన రైతులను ఆదర్శంగా తీసుకుని కార్మిక వర్గం సంఘటితంగా ఉద్యమాలు చేపట్టాలని సూచించారు. అనంతరం ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ రోడ్లను అందంగా తీర్చిదిద్దే సఫాయి కార్మికుల జీవితాలు అందహీనంగా తయారవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తామని హామీ ఇచ్చి కేసీఆర్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. చంద్రయానంను గొప్పగా చెప్పుకుంటున్న పాలకులు అక్కడ కూడా మణులు, గనులు వంటి విలువైన సంపద కోసమే ఆరాటపడుతున్నారని ఆరోపించారు. పెట్టుబడిదారుల చెప్పు చేతల్లో పాలన సాగిస్తున్న పాలకులు కార్మికుల కనీస వేతనాలు కూడా పెంచటం లేదని అన్నారు. కార్మికులలో మహిళా కార్మికులు అధికంగా ఉంటారని, మహిళలు తలుచుకుంటే సాధించలేనిది లేదని, మీ సమస్యల పరిష్కారం కోసం పెద్ద ఎత్తున పోరాడేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ధర్నా కార్యక్రమంలో ఐఎఫ్‌టియూ రాష్ట్ర అధ్యక్షులు టి.శ్రీనివాస్, జాతీయ ఉపాధ్యక్షులు బి.ప్రదీప్, రాష్ట్ర నాయకులు ఆర్.జనార్ధన్, బి.భూమన్న, అరుణ, ఎన్.దాసు, సి.హెచ్.భీమేశ్వర్, ఐ.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రక్షాబంధన్ సందర్భంగా మహిళల బస్ టికెట్‌పై లక్కీడ్రా

**హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** రక్షాబంధన్ సందర్భంగా ఈ నెల 30, 31 తేదీల్లో ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే మహిళలు తీసుకున్న టికెట్‌ను లక్కీ డ్రా తీయాలని సంస్థ నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా ఈ లక్కీ డ్రా నిర్వహించనున్నట్లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ లక్కీ డ్రాలో గెలుపొందిన మహిళలకు ఆకర్షణీయమైన 5.50 లక్షల రూపాయల విలువగల బహుమతులను అందించనుంది. రాష్ట్రంలోని ప్రతీ రీజియన్‌లోనూ ముగ్గురికి చొప్పున మొత్తం 33 మందికి లక్కీ డ్రా ద్వారా బహుమతులు ఇవ్వనుంది. ఈ నెల 30, 31 తేదీల్లో ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే మహిళలు ఈ లక్కీ డ్రాలో పాల్గొనవచ్చని తెలిపింది. టికెట్ వెనకాల పేరు, ఫోన్‌నెంబరు రాసి దాన్ని డ్రాప్ బాక్స్‌లో వేయాలని సూచించింది.ఇందుకు ప్రతీ బస్టాండ్, ప్రయాణీకుల రద్దీప్రాంతాల్లో డ్రాప్ బాక్స్‌లను ఏర్పాటుచేసింది. సెప్టెంబరు 9వ తేదీ లోగా లక్కీ డ్రా నిర్వహించి విజేతలకు బహుమతులను అందచేయడం జరుగుతుందని సంస్థ ఎండి సజ్జనర్ తెలిపారు.

## అమెరికా, తెలంగాణ మధ్య పరస్పర సహకారం ఉండాలి

### వ్యవసాయ మంత్రి నిరంజన్‌రెడ్డి



**హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** వ్యవసాయం విషయంలో అమెరికా, తెలంగాణ మధ్య పరస్పర సహకారం ఉండాలని వ్యవసాయ మంత్రి ఎస్ నిరంజన్‌రెడ్డి అన్నారు. అమెరికా పర్యటనలో ఉన్న ఆయన తొలిరోజు అయోవా రాష్ట్ర గవర్నర్ తో భేటీ అయ్యారు. ఈ మేరకు మంగళవారం మంత్రి కార్యాలయం విడుదల చేసిన ఒక ప్రకటన తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు, వ్యవసాయ ప్రోత్సహక విధానలను గూర్చి వివరించారు. తెలంగాణ రాష్ట్రం రాకముందు వ్యవసాయం దారుణ పరిస్థితుల్లో ఉందని, కేసీఆర్ ప్రభుత్వం తెచ్చిన విప్లవాత్మక పథకాల వల్ల రైతాంగం ఆర్థికంగా బలపడిందని చెప్పారు. వ్యవసాయ రాష్ట్రమైన అయోవాకు, తెలంగాణకు అనేక సారూప్యతలు ఉన్నాయన్నారు. రెండు రాష్ట్రాలూ ఆహార ధాన్యాల ఉత్పత్తి, పౌల్ట్రీ, మాంసం ఉత్పత్తిలో నెంబవర్ వన్‌గా నిలిచాయని తెలిపారు. భవిష్యత్‌లో రెండు రాష్ట్రాల మధ్య అనేక అంశాలలో పరస్పర సహకారానికి అవకాశాలు ఉన్నాయని తెలిపారు.

## ఎల్ బి నగర్ బాధితురాలికి రూ.4లక్షలు వితరణ

### బాధితురాలిని పరామర్శించిన విహెచ్ సహా కాంగ్రెస్ నేతలు

**హైదరబాద్, ఆగస్టు 29ప్రభాతవార్త:** ఎల్‌బినగర్ పోలీసుల చేతిలో గాయపడిన మహిళను మంగళవారం మాజీ పిసిసి అధ్యక్షుడు, మాజీ ఎంపి వి.హనుమంతరావుతో సహా కాంగ్రెస్ నాయకులు అల్మాస్‌గూడా శ్రీహిల్స్ కాలనీలో కలిసి ఆర్థిక సహాయం అందజేశారు. మాజీ ఎంపి వి.హనుమంతరావు ఒక లక్ష రూపాయలు, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు చల్లనరసింహారెడ్డి 50వేలు, మహేశ్వరం నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ నాయకులు దేవభాస్కర్‌రెడ్డి ఒక లక్షరూపాయలు, కొత్తమనోహార్‌రెడ్డి 50వేలు,కందుకూర్ కృష్ణనాయక్ 50వేల రూపాయలు మొత్తం నాలుగు లక్షల రూపాయలు కుటుంబానికి అందిచడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీఎమ్మెల్సీ రాములు నాయక్, బడంగల్‌పేట్ మునిసిపల్ మేయర్ చిగురింత పారిజాత కాంగ్రెస్ కార్పొరేటర్ కార్యకర్తలు,యూత్ కాంగ్రెస్ నాయకులు ఎన్ఎస్‌యుఐ విద్యార్థిసంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఫుడ్ కమిషన్ చైర్మన్‌గా శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్‌గా గోలి శ్రీనివాసరెడ్డి నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. సభ్యులుగా బూక్యా జ్యోతి నియమితులయ్యారు. ఈ మేరకు దీనికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వీరిద్దరూ ఐదేళ్ల పాటు ఈ పదవుల్లో కొనసాగనున్నారు. ఈ సందర్భంగా తమ నియామకానికి కారణమైన ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు.

## మహిళ హత్య ఘటనను సుమోటోగా స్వీకరించిన రాష్ట్రమహిళా కమిషన్



**హైదరాబాద్ (బేగంపేట), ఆగస్టు 29,ప్రభాతవార్త:** హైదరాబాద్ నానక్ రామ్ గూడాలో మహిళ పై అత్యాచారం చేసి హత్య చేసిన ఘటనపై స్పందించిన తెలం గాణ రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ సునీతా లక్ష్మారెడ్డి తీవ్ర ఆవేదనను వ్యక్తం చేసారు. మహిళను అత్యాచారం చేసి బండరాయితో కొట్టిచంపిన ఘటన చాలా బాధాకరమని ఈకేసును మహిళా కమిషన్ సుమోటోగా స్వీకరించిందనిఒక ప్రకట నలో తెలియజేసారు.ఈ దారుణానికి పాల్పడిన వారిని తక్షణమే పట్టుకుని కఠినంగా శిక్షించాలని సైబరాబాద్ పోలీస్ కమిషనర్‌ను ఆదేశించారు.వెంటనే సమగ్రవిచారణ జరిపి ఘటనపై మహిళా కమిషన్‌కు నివేదిక సమర్పించాలని, సంబంధిత అధికారులను ఛైర్‌పర్సన్ సునీతా లక్ష్మారెడ్డి ఆదేశించారు.

# ఐటి కారిడార్‌లో మహిళ గ్యాంగ్ రేప్, హత్య

### మృతురాలు గౌలిదొడ్డికి చెందిన గృహిణిగా గుర్తింపు

**హైదరాబాద్ (గచ్చిబౌలి), ఆగస్టు 29 ప్రభాతవార్త:** గచ్చిబౌలి ఐటి కారిడార్ పరిధిలోని నానక్‌రాంగూడలో ఓ మహిళ దారుణ హత్యకు గురైంది. హత్యకు ముందు మహిళ మీద సామూహిక అత్యాచారానికి పాల్పడిన దుండగులు, తలపై బండరాయితో మోది దారుణంగా హతమార్చారు. మృతురాలిని ఐటి కారిడార్‌కు ఆనుకొని ఉన్న గౌలిదొడ్డి గ్రామానికి చెందిన గృహిణిగా పోలీసులు గుర్తించారు. గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసుల కథనం ప్రకారం గచ్చిబౌలి ఐటి కారిడార్ పరిధిలోని గౌలిదొడ్డి కేశవనగర్ బస్తీలో సాంబయ్య తన భార్య కాశమ్మ(38), ఇద్దరు కుమారులు, ఒకుమార్తెతో కలిసి నివాసం ఉంటున్నాడు. కాశమ్మకు గతంలో మరో వ్యక్తితో పెళ్లి జరుగగా, మొదటి భర్త హత్య కేసులో జైలుకు వెళ్లడంతో సాంబయ్యను రెండవ వివాహం చేసుకుంది.సాంబయ్య పాత సామాగ్రి వ్యాపారం చేస్తుండగా,కాశమ్మ కూలి పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. కాశమ్మ తన కూలి డబ్బులు మొత్తం మద్యానికి ఖర్చు



మృతురాలు కాశమ్మ(ఫైల్)

చేస్తుం డడంతో కుమార్తె లక్ష్మితో ఈ విషయమై గొడవ జరిగింది. దీంతో ఈనెల 25వ తేదీన కాశమ్మ ఇంట్లో చెప్పకుండా వెళ్లిపోయింది. రెండు రోజులు గడిచినా కాశమ్మ తిరిగి రాకపోవడంతో ఆదివారం లక్ష్మి గచ్చిబౌలి పోలీసులకు పిర్యాదు చేసింది. కాగా మంగళవారం ఉదయం నానక్‌రాంగూడ పరిధిలోని విప్రో చౌరస్తా సమీపంలో నిర్మాణంలో ఉన్న వాసవీ సంస్థ భారీ బహుళ అంతస్థుల నిర్మాణం సెల్లార్‌లో ఓ గుర్తు తెలియని మహిళ మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు మృతురాలి ఆనవాళ్లను పరిశీలించగా, కనిపించకుండా పోయిన కాశమ్మగా అనుమానించారు. ఈమేరకు కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా, సంఘటనా స్థలికి చేరుకున్న కుటుంబ సభ్యులు మృతదేహం కాశమ్మదిగా గుర్తించారు. కాశమ్మను గుర్తు తెలియని దుండగులు దారుణంగా రేప్ చేసి, అనంతరం తలపై బండరాయితో మోదీ హత్య చేశారు. పరిసరాలను మొత్తం క్షుణ్ణంగా పరిశీలించిన పోలీసులు, హత్యకు పాల్పడిన నిందితుల కోసం గాలింపు చేపట్టారు. ఈమేరకు కాశమ్మ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించిన పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. కాగా కాశమ్మ తాగుడుకు బానిస కావడంతో మద్యం కోసం నిర్మాణ సంస్థల వద్ద స్క్రాబ్‌ను దొంగిలించేదని, అందులో భాగంగానే నిర్మాణ సంస్థ వద్దకు వెళ్లిన ఆమెను గుర్తు తెలియని దుండగులు రేప్ చేసి, హత్య చేసి ఉంటారనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మృతురాలి ఒంటి మీద బట్టలు లేకపోవడం, పరిసరాలను గమనించిన స్థానికులు హత్యకు ముందు గ్యాంగ్‌రేప్ జరిగి ఉంటుందని అనుమానిస్తున్నారు. వాసవి నిర్మాణ సంస్థలో పనిచేసే కూలీలే ఈ దారుణానికి ఒడిగట్టి ఉంటారనే ఆరోపణలు స్థానికుల నుంచి వ్యక్తం అవుతున్నాయి. రెండు రోజుల క్రితమే కాశమ్మ మృతదేహాన్ని అక్కడి కూలీలు గుర్తించినా, యాజమాన్యం విషయం బయటకు చెప్పవద్దంటూ ఒత్తిడి తేవడంతో కూలీలు బయటకు చెప్పలేదనే ప్రచారం స్థానికంగా జరుగుతుంది. నిందితులను గుర్తించేందుకు పోలీసులు పరిసర ప్రాంతాల్లో ఉన్న సిసి కెమెరాలను పరిశీలిస్తున్నారు. మరోవైపు కాశమ్మ హత్య ఐటి కారిడార్‌లో తీవ్ర కలకలం సృష్టించింది. అత్యంత సెక్యూరిటీ ఉండే ఐటి కారిడార్ నడిబొడ్డున మహిళ రేప్, హత్య చోటుచేసుకోవడంతో స్థానికులు నిర్మాణ సంస్థ ముందు ఆందోళన చేపట్టారు. గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి సైతం సంఘటనా స్థలికి చేరుకొని నిర్మాణ సంస్థ నిర్లక్ష్యం కారణంగానే ఈ దారుణం చోటుచేసుకుందని, మృతురాలి కుటుంబాన్ని నిర్మాణ సంస్థ ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ స్థానికులతో కలిసి ఆందోళనలో పాల్గొన్నారు.

## బాల్కసుమన్! వంద కోట్లు ఎలా సంపాదించావ్

### ఓయు విద్యార్థి నేత దుర్గం భాస్కర్

**హైదరాబాద్, ఆగస్టు 29 ప్రభాతవార్త:** తెలంగాణ ఉద్యమం నుంచే బాల్కసుమన్ కోవర్టుగా పనిచేశారని కాంగ్రెస్ నేత ఓయు విద్యార్థి ఉద్యమనాయకుడు దుర్గం భాస్కర్ అన్నారు. గాంధీభవన్‌లో మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ పెరగాన్ చెప్పులు వేసుకొని తిరిగిన బాల్కసుమన్ ఎలా వంద కోట్ల రూపాయలు సంపాదించాడని ప్రశ్నించారు. చెన్నూరు ప్రజలు బాల్కసుమన్‌కు బుద్ది చెబుతారని ఆయన జోస్యం చెప్పారు. సెమిగవర్నమెంట్ యూనిర్సిటీల అస్థిత్వం దెబ్బ తిసీ కెసిఆర్ నాశనం చేసినా ఎందుకు సుమన్ మాట్లాడుటలేదని ఆయన నిల దీశారు. బాల్కసుమన్‌ను చెన్నూరులో చిత్తుచిత్తుగా ఓడిస్తాం అని తెలిపారు.

## సినీ నటి వరలక్ష్మీ శరత్‌కుమార్‌కు ఎన్ఐఎ నోటీసులు

### స్పందించిన నటి

**హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** తెలుగు, తమిళ సినీ రంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొందిన సినీ నటి వరలక్ష్మీ శరత్‌కుమార్‌కు జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) సమన్లు జారీ చేయడం కలకలం రేపింది. గతంలో ఆమె వద్ద పిఎగా పనిచేసిన ఆదిలింగం అనే వ్యక్తి ఆ తదనంతరం మాదకద్రవ్యాల స్మగ్లింగ్ కేసులో అరెస్ట య్యాడు. ఇతను మాదకద్రవ్యాల స్మగ్లింగ్ ద్వారా కోట్లాది రూపాయలను ఆర్జించి ఈ డబ్బులను సినిమా రంగంలో పెట్టుబడులుగా పెట్టినట్లు కేంద్ర నార్కోటిక్ బ్యూరో గుర్తించింది. దీంతో ఈ కేసును విచారించేందుకు రంగంలో దిగిన ఎన్ఐఎ అధికారులు ఇందులోని నిజానిజాలను వెలికితీసేందుకు ఆదిలింగంను ఇప్పటికే కస్టడీలోకి తీ సుకుని విచారించి కొంత సమాచారం రాబట్టారు. దీనిపై మరింత సమాచారం కోసం వరలక్ష్మీని విచారించేందుకు నిర్ణయించిన ఎన్ఐఎ అధికారులు మంగళవారం నాడు ఆమెకు చెన్నైలో తాఖీదులు ఇచ్చారు, కేరళలోని కొచ్చిలో గల ఎన్ఐఎ కార్యాలయంలో విచారణకు రావాలని అందులో కోరారు. ఆదిలింగం వ్యవహారంలో వరలక్ష్మీ పా త్ర ఏమేరకు వుందనే దానిపై ఎన్ఐఎ అధికారులు ఆరాతీయసాగారు. కాగా దీనిపై వరలక్ష్మీ శరత్‌కుమార్ చెన్నైలో మీడియాతో మాట్లాడుతూ ఆదిలింగం గతంలో తన వద్ద ఫ్రీలాన్స్ మేనేజర్‌గా మూడేళ్ల పాటు పనిచేశాడని, అతనితో ప్రస్తుతం ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. ఇదే సమయంలో తనకు ఎన్ఐఎ అధికారులు నోటీసు లు ఇచ్చారనడం కూడా సరైంది కాదని ఆమె ఖండించారు. ఇదంతా అబద్ధమని ఆమె తెలిపారు.

## అంతర్ రాష్ట్ర దొంగల ముఠా అరెస్టు

### రూ.4.60 లక్షల విలువైన సొత్తు స్వాధీనం



మంగళవారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఉత్తర మండలం డిసిపి చందనా దీప్తి

**హైదరాబాద్ (కంటోన్మెంట్), ఆగస్టు 29 ప్రభాతవార్త:** ఇంట్లో ఎవరులేని సమయంలో తాళాలు పగలగొట్టి ఓ ఇంట్లో విలువైన బంగారు అభరణాలను ఎత్తుకెళ్లిన అంతర్ రాష్ట్ర ముఠాను పోలీసులు అరెస్టు చేసి రూ.4.60 విలువ చేసే సొత్తు స్వాధీనం చేసుకున్న సంఘటన బోయిన్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఉత్తర మండలం డిసిపి చందనా దీప్తి ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ న్యూ బోయిన్‌పల్లి బాపూజీ నగర్, ప్రధాన రోడ్డుమార్గంలోని మారుతీ హోంలో నివాసం ఉంటున్న సి.హెచ్.రమేశ్ అనే సివిల్ కాంట్రాక్టర్ ఇంట్లో ఈ నెల 22న ఇంటికి తాళం వేసి బయటికి లెళ్లారు. విషయాన్ని గమనించిన మహారాష్ట్రకు చెందిన నీలేశ్ అంకూశ్ (51), అకాశ్ బవర్ ఎసింగ్,రాజ్‌పుత్ 21, విశాల్ అనీల్ 25, శంకర్ జ్ఞానేశ్వర్, శంకర్ జ్ఞానేశ్వర్ 20, దినేశ్ నిలేశ్, షరీఫ్ అనే 6 మంది ముఠాగా ఏర్పడి నగరంలోని పలు అపార్ట్‌మెంట్‌లలో తిరుగుతూ తాళాలు వేసి ఉన్న ఇండ్లను ఎంపిక చేసుకొని దొంగతనాలకు పాల్పడుతుంటారు. అదే విధంగా బాపూజీ నగర్‌లోని వరంగల్ రైస్ డిపో సమీపంలో నివాసం ఉంటున్న రమేశ్ ఇంటి తాళాలు పగులగొట్టి ఇంటో ల్లో ఉన్న విలువైన బంగారు అభరణాలను దొంగిలించారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదే మేరకు పోలీసులు స్పెషల్ టీమ్‌గా ఏర్పడి సీసీపుటేజీల ఆధారాలతో నిందితులను పట్టుకొని వారి వద్ద నుంచి 10 తులాల బంగారు అభరణాలు, 13 తులాల రోల్డ్‌గోల్డ్, 1 ద్విచక్రవాహనం, 60 వేల నగదును స్వాధీనం చేసుకొని నిందితులను రిమాండ్‌కు తరలించారు. అపార్ట్‌మెంట్లలో, కాలనీల్లో నివాసం ఉంటున్న ఫ్లాట్ యజమానులు తప్పని సరిగా తమ ఇండ్ల వద్ద సీసీ కెమరాలను ఏర్పాటు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఏసీపీలు మధుసూదన్ రావ్, రామలింగ రాజు, ఇన్‌స్పెక్టర్ బి.లక్ష్మినారాయణ రెడ్డి, డిఐ సుధాకర్ నాయక్‌లు పాల్గొన్నారు.

## బిసి,ఎస్సీలకు సబ్‌ప్లాన్ అమలు చేయాలి: బిజెపి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఈటల రాజేందర్

**కొంపల్లి, ఆగస్టు 29 ప్రభాతవార్త :** బిసి, ఎస్సీలకు సబ్‌ప్లాన్ వెంటనే అమలు చేయాలని భాజపా నాయకులు డిమాండ్ చేశారు. భారతీయ జనతా పార్టీ ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గం సమావేశం కొంపల్లిలోని ఎంఆర్ గార్డెన్స్‌లో జరిగింది. ఈసమావేశానికి ఓబిసి మోర్చా జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు, డా. లక్ష్మణ్, బిజెపి ఎన్నికల కమిటి చైర్మన్ హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేం దర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బిసి, ఎస్సిలకు సబ్‌ప్లాన్ అమలు చేసి వారి జీవితాల్లో వెలుగులు నింపాలని మొట్టమొదటి ప్రతిపాదన పెట్టింది భాజపా అన్నారు. బిసిలకు న్యాయం చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ పార్టీ వారి అభివృద్ధిని గాలికి వదిలేసిందని మండిపడ్డారు. అన్నిట్లో నెంబర్‌వన్ రాష్ట్రం తెలంగాణ అని చెప్పే కెసిఆర్‌కు నంబర్ అంటే మద్యం, భూకబ్జాలు, లిక్కర్‌స్కామ్, ప్రభుత్వభూములు కొల్లగొట్టడం, ఉద్యోగాలు ఇవ్వకుండా మోసం చేయడంలో అని మండిపడ్డారు. రాష్ట్రంలో సబ్‌ప్లాన్ చట్టం అమలు చేయాలని చెప్పినా..సబ్‌ప్లాన్ చట్టాన్ని చట్టబండలు చేసి, బిసి బందు పేరిట కొంత మందికి మాత్రమే ఇవ్వడం చాల దారుణం అన్నారు. అన్ని కులాలు, వర్గాలు అభివృద్ధి చెందేలా అందరికి బిసిబందు వర్తించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఇది కానుక కాదు... ప్రజలను దగా చేయడమే

### కేంద్రం తగ్గించిన సిలిండర్ ధరలపై కవిత ట్వీట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఆగస్టు29:** కేంద్ర ప్రభుత్వం తగ్గించిన ఎల్పీజీ సిలిండర్ ధరలపై కల్వకుంట్ల కవిత ట్వీట్ చేశారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఎల్పీజీ గ్యాస్‌పై భారీ తగ్గింపు అంటూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కొత్త డ్రామాకు తెరతీసింది. 2014లో అధికారంలోకి వచ్చింది మొదలు వరుసగా సిలిండర్ ధర పెంచుకుంటూ వెళ్లిన మోదీ సర్కార్... ఉన్నపళంగా రూ.200 తగ్గిస్తూ నిర్ణయం తీసుకుంది. పైగా ఇది మహిళా సోదరీమణులకు రాఖీ కానుక అంటూ చెప్పుకొచ్చింది. దీనిపై సామాన్యులు,రాజకీయ నాయకులు మండిపడుతున్నారు. ఈ క్రమంలోనే కవిత ఘాటుగా స్పందించారు. 'ఇది కానుక కాదు, సామాన్య ప్రజల జేబులను గుల్ల చేసి దగా చేయడమే. ప్రజల భావోద్వేగాలతో అడుకోవడమే.. వంట గ్యాస్ ధరలను విపరీతంగా పెంచి నామ మాత్రం తగ్గించి ఎంతో లబ్ది చేశామని కేంద్ర ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటుంది. గత పది ఏళ్లలో బిజెపి ప్రభుత్వం ఒక ఎల్పీజీ సిలిండర్‌పై రూ.800 పెంచి తాజాగా కేవలం రూ.200 మాత్రమే తగ్గించింది.' ఇది కానుక కాదు. సామాన్య ప్రజల జేబులను గుల్ల చేసి దగా చేయడమే, ప్రజల భావోద్వేగాలతో అడుకోవడమే' అని ఎమ్మెల్సీ కవిత ట్విట్టర్‌లో ఘాటుగా స్పందించారు.

## నాకెందుకు టిక్కెట్ ఇవ్వలేదో సిఎం చెప్పాలి : ఉప్పల్ ఎమ్మెల్యే బేతి



మంగళవారం ఉప్పల్‌లో జరిగిన మీడియా సమావేశంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి తదితరులు

**హైదరాబాద్ (ఉప్పల్), ఆగస్టు 29 ప్రభాతవార్త :** తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పనిచేసిన తనకు అసెంబ్లీ టిక్కెట్ ఎందుకు ఇవ్వలేదో సిఎం కెసిఆర్ చెప్పాలని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం హబ్సిగూడలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పలువురు పార్టీ నేతలు, అభిమానులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో సిఎం కెసిఆర్‌తో కలిసి పనిచేశానని, అనేక కేసులు ఎదుర్కొన్నానని తెలిపారు.తాను ఏనాడు అవినీతి, అక్రమాలకు పాల్పడలేదని, ఆరోపణలు ఎదుర్కొంటున్న వారికి టిక్కెట్లు కేటాయించారని తెలిపారు. టిఆర్ఎస్ ఆవిర్భ వించిన రెండు నెలలకే పార్టీలో చేరానని, 23 సంవత్సరాలు పార్టీ జెండా మోసినట్లు తెలిపారు.అనేక కష్టాలు, కేసులు ఎదుర్కొని నియోజకవర్గంలో పార్టీని కాపాడుకున్నట్లు తెలిపారు. 2018 ఎన్నికల్లో 40వేల మెజార్టీతో గెలిచినట్లు తెలిపారు. ఎమ్మెల్యే అయిన తర్వాతే తన ఆస్తులు అమ్ముకున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతానికి పార్టీ మారే ఉద్దేశం లేదన్నారు. తనతోపాటు మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ ఉద్యమంలో పనిచేశామని, ఇద్దరిలో ఒకరికి టిక్కెట్ ఇవ్వాలని చెప్పినట్లు తెలిపారు. గత జూన్ 17న అధిష్టానం పిలిచి టిక్కెట్ ఇస్తున్నామని, పనిచేసుకోవాలని చెప్పారని తెలిపారు. తిరిగి తనకు టిక్కెట్ ఇవ్వకుండా లక్ష్మారెడ్డికి టిక్కెట్ ఇచ్చారని తెలిపారు. పార్టీ నిర్ణయం కోసం మరోవారం,పదిరోజులు వేచి చూస్తానని, అధిష్టానం పిలిచి మాట్లాడు తుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. సిఎం కెసిఆర్‌తో మాట్లాడిన తర్వాత తన భవిష్యత్‌కార్యచరణ ప్రకటిస్తానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలోకి రమ్మని తననుఎవరు ఆహ్వానించలేదన్నారు. ప్రస్తుతం ఉప్పల్ టిక్కెట్ ఇచ్చిన బండారి లక్ష్మారెడ్డి ఎప్పుడైనా పార్టీ జెండా మోశారా ఆని ఆయన ప్రశ్నించారు.

**సమావేశానికి నియోజకవర్గం కార్పొరేటర్ల డుమ్మా :** ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి మీడియా సమావేశానికి అధికార పార్టీకి చెందిన పలువురు కార్పొరేటర్లు, బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు డుమ్మా కొట్టారు. అధికార పార్టీకి చెందిన చిలుకానగర్, మల్లాపూర్, నాచారం, కాప్రా, మీర్‌పేటకు చెందిన కార్పొరేటర్లు వరుసగా బన్నాల గీత, పన్నాల దేవేందర్‌రెడ్డి, శాంతి సాయిజెన్ శేఖర్, ప్రభుదాస్, స్వర్ణరాజ్‌లు సమావేశానికి డుమ్మా కొట్టారు. పలువురు బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు కూడా సమావేశానికి హాజరుకాలేదు. ఈ సమావేశంలో చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవితోపాటు, మాజీ కార్పొరేటర్లు జి.శ్రీనివాస్‌రెడ్డి, పావనీరెడ్డి, ధన్‌పాల్‌రెడ్డి, బేతి స్వప్న, పార్టీ సీనియర్ నేతలు అరటికాయల భాస్కర్, వెంకటేశ్వర్‌రెడ్డి, లేతాకుల రఘుపతిరెడ్డి,డివిజన్ అధ్యక్షులు పల్లె నర్సింగ్‌రావు, వేముల సంతోష్‌రెడ్డి, మహిళానేతలు సంధ్య,భాగ్యరేఖ,రాణిరెడ్డి పలువురుపార్టీ నేతలు,పాల్గొన్నారు.

**అన్యాయంగా నా గొంతు కోశారు : సుభాష్‌రెడ్డి:** గ్రేటర్ మొత్తంలో 29 మంది ఎమ్మెల్యేలు ఉండగా తన ఒక్కడికి మాత్రమే టిక్కెట్ ఇవ్వలేదని ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి పేర్కొన్నారు. మేకను బలి ఇచ్చే ముందు కూడా నీరు పోస్తారని, ఉరి వేసే వ్యక్తికి కూడ ఆఖరి కోరిక అడిగి ఉరివేస్తారని, కాని సిఎం కెసిఆర్ తనకు ఈ అవకాశం కూడా ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాగా ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి బిఆర్ఎస్ కండువా లేకుండా మీడియా సమావేశంలో పాల్గొనడం గమన్హారం.

## తెలుగు సాహిత్యం, జాతీయోద్యమానికి అవినాభావ సంబంధం

### కేంద్ర సాహిత్య అకాడెమీ కార్యదర్శి కె.శ్రీనివాసరావు

### భారతదేశ ఆజాదీకా అమృతోత్సవ్‌లో భాగంగా జాతీయోద్యమంలో తెలుగు సాహిత్యం పాత్రపై రెండురోజుల సదస్సు



సదస్సు ప్రారంభోత్సవంలో ప్రసంగిస్తున్న కె.శ్రీనివాస్‌రావు, మృణాళిని, మామిడిహరికృష్ణ, చినవీరభద్రుడు తదితర అతిథులు

**హైదరాబాద్ (రవీంద్రభారతి), ఆగస్టు 29 ప్రభాతవార్త :** భారతదేశ జాతీయోద్యమానికి తెలుగు సాహిత్యంతో ఉన్న సంబంధం తిరుగులేదని కేంద్ర సాహిత్య అకాడమీ కార్యదర్శి కె.శ్రీనివాసరావు వ్యాఖ్యానించారు. మనదేశాన్ని, చరిత్రను, సంస్కృతిని అర్థం చేసుకోవడానికి జాతీయ ఉద్యమ సాహిత్యం ఉపయోగపడుతుందన్నారు. తెలుగులో జాతీయోద్యమానికి బలమైన నేపథ్యముందని, సమాజాన్ని సంస్కరిం చడానికి కందుకూరి వీరేశలింగం, భాష విషయంలో గిడుగు రామ్మూర్తి, సాహిత్యంలో గురజాడ అప్పారావుల కృషి సేవలు తెలుగుభాష సాహిత్యాల్లో దిశానిర్దేశం చేయడం జరిగిందన్నారు. వ్యవహారభాష ఉద్యమాన్ని నడిపించి విజయవంతం చేసిన రామూర్తి గౌరవించుకొంటూ బుధవారం తెలుగుభాషా దినోత్సవాన్నీ జరుపుకొంటున్నామన్నారు. ప్రధాని మోడీ మన్‌కీబాత్‌లో తెలుగుప్రజలకు తెలుగుభాషా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారని ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. భారతదేశ 75ఏళ్ల ఆజాదీకా అమృతోత్సవ్‌లో భాగంగా కేంద్ర సాహిత్య అకాడమీ, తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో జాతీయోద్యమంలో తెలుగు సాహిత్యం పాత్ర అనే అంశంపై రెండురోజులపాటు జరిగే సదస్సు మంగళవారం ఉదయం కేంద్ర సాహిత్య అకాడమీ తెలుగు సలహా సంఘం కన్వీనర్ సి.మృణాళిని అధ్యక్షతన సదస్సు ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కె.శ్రీనివాసరావు గౌరవ అతిథి తెలంగాణ భాషా సాంస్కృతికశాఖ సంచాల కుడు డా. మామిడి హరికృష్ణ, ప్రముఖకవి, విమర్శకుడు వాడ్రేవు చినవీరభద్రుడు, ఎం.దేవేంద్ర తదితరులతో కలిసి జ్యోతిప్రకాసనంచేసి సదస్సును ప్రారంభించారు. ప్రొఫెసర్ సి.మృణాళిని అధ్యక్షోపన్యాసంలో ఉద్యమం సాహిత్యానికి స్ఫూర్తినిస్తుందని, సాహిత్య ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు కృషిచేస్తుందని, ఈ రెండింటి మధ్య పరస్పర అవినాభావ సంబంధం ఉంటుం దని అన్నారు. డా. మామిడి హరికృష్ణ ప్రస్తుత పరిస్థితులకు అవసరమైన సదస్సును నిర్వహిస్తున్న కేంద్ర సాహిత్య అకాడమీని ఎంతగానో అభినం దించారు. వాడ్రేవు చినవీరభద్రుడు కీలకోపన్యాసంచేస్తూ జాతీయోద్యమ సాహిత్యంపై జరిగిన పరిశోధనలో ఉన్న ఖాళీలను ప్రస్తావించారు. భారత జాతీయ ఉద్యమకారులపట్ల ఉన్న చిన్నచూపు, సాహిత్యంపట్ల ఉండదని భావించలేమన్నారు. ఇప్పటికీ జాతీయోద్యమ సాహిత్యానికి సంబంధించిన రికార్డులుకాని అనేక అంశాలను సవివరంగా ప్రస్తావించారు. అనంతరం తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ ఉపాధ్యక్షుడు ఆచార్య ఎస్వీ సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన మొదటి సమావేశంలో దార్ల వెంకటేశ్వరరావు; నాగసూరి వేణుగోపాల్; సంగిశెట్టి శ్రీనివాస్‌లు పత్ర సమర్పణలు చేయగా; రెండవ సమావేశం సంగిశెట్టి శ్రీనివాస్ అధ్యక్షతన ఎస్వీ సత్యనారాయణ; పి.చెన్నయ్య (దోరవేటి); కె.కోటేశ్వరరావులు పత్రసమర్పణలు కావించారు.

## పత్తికి గడ్డు కాలం

### ఈ వానాకాలంలో తగ్గిన సాగు

### మూడేళ్లుగా పడిపోతున్న దిగుబడి

### తెగుళ్లు, ప్రకృతి వైపరీత్యాలతో దెబ్బతింటున్న చేలు



**హైదరాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త:** తెలంగాణలో పత్తి సాగుకు గడ్డు కాలం ఏర్పడింది. రాష్ట్రంలో వానాకాలం సీజనులో అన్ని పంటల కంటే పత్తి సాగే అగ్ర స్థానంలో ఉండేది. అయితే గత మూడేళ్లుగా ప్రకృతి వైపరీత్యాలు, తెగుళ్ల వంటి కారణాలతో పత్తి చేలు దెబ్బతిని దిగుబడి భారీగా పడిపోయి రైతులకు నష్టాలు వస్తున్నాయి. మరోపక్క అంతర్జాతీయ మార్కెట్‌లో పత్తికి మంచి ధరలు వస్తున్నా, తోటలు దెబ్బతిని అంతంత మాత్రంగా వస్తున్న దిగుబడితో రైతులకు అంతగా కలసి రావడం లేదు. ఈ నేపథ్యంలో ప్రస్తుత వానాకాలంలో రాష్ట్రం మొత్తం మీద 60 నుండి 65 లక్షల ఎకరాల్లో పత్తిని సాగు చేయించేలా వ్యవసాయ శాఖ పట్టుదలతో ఉన్నా అది నెరవేరలేదు. పైగా గత ఏడాది కంటే పత్తి సాగు మరింత తగ్గింది. ప్రస్తుత వానాకాలం సీజనులో 45,03,609 ఎకరాల్లో పత్తి సాగైంది. గత ఏడాది 2022 వానాకాలం సీజనులో తెలంగాణలో కేవలం 48,95,905 ఎకరాల్లో పత్తి సాగైంది. అంతకు ముందు ఏడాది 2021లో 50,67,151 ఎకరాల్లో సాగుకాగా, దాని కంటే గత ఏడాది సారి దాదాపు 2 లక్షల ఎకరాలు తగ్గింది. ఈ సారి దాదాపు 4 లక్షల ఎకరాలు తగ్గింది. వ్యవసాయ శాఖ లక్ష్యంతో బేరీజు వేసుకుంటే సుమారు 15 నుండి 20 లక్షల ఎకరాల వరకూ భారీగా తగ్గుదల నమోదైంది. దీనికి తగినట్లుగా రాష్ట్రంలో వర్షా కాలం మొదలై మూడు నెలల్లో రైతులకు కన్నీళ్లే మిగిలాయి. జూన్ నెలలో లోటు వర్షపాతం నమోదై వేసిన పత్తి విత్తనాలు మొలకెత్త లేదు. జూలై నెలలో భారీ వర్షాలతో మొలకెత్తిన పత్తి చేలు దెబ్బతిన్నాయి. ఇప్పుడు అగస్టులో కూడా ఇదే పరిస్థితులు నెలకొన్నాయి. ఈ వానాకాలం సీజనులో అధికంగా వర్షాలు కురుస్తాయని ఆశలు పెట్టుకున్న రైతాంగానికి జూలైతో పాటు, అత్యధిక వర్షపాతం నమోదయ్యే అగస్టు నెల సైతం ఈ సారి వర్షాభావ పరిస్థితులు నెలకున్నాయి. దీనికితోడు ఎండాకాలాన్ని తలపించేలా ఉష్ణోగ్రతలు నమోదుకావడం, గాలిలో తేమ శాతం తగ్గిపోవడం వంటి కారణాలతో పచ్చగా అలరారుతుండే పైర్లు ఎండిపోతున్నాయి. అసలే తక్కువ విస్తీర్ణంలో పత్తి సాగు కాగా, దీనికి తోడు ఈ సారి వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో మరింత దిగుబడి తగ్గనుందని అంచనా. దీంతో ఈ సీజనులో రాష్ట్రంలో దాదాపు 25 లక్షల బేళ్ల వరకూ పత్తి దిగుబడి అవుతుందని వ్యవసాయ శాఖ లెక్క కడుతోంది. కాగా కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అధికారుల వివరాల ప్రకారం మూడేళ్లుగా రాష్ట్రంలో పత్తి సాగు పరిస్థితి పరిశీలిస్తే అధిక వర్షాలు, వరద ముంపునకు గురికావడం, గులాబీ రంగు పురుగు ప్రభావం తదితర కారణాల వల్ల దిగుబడి దారుణంగా పడిపోయింది.

ఎకరానికి సాధారణంగా సగటున 10 క్వింటాళ్లు రావాల్సి ఉండగా, గత వానాకాలం సీజనులో 5 క్వింటాళ్లు కూడా రాలేదని అధికారులు లెక్క తేల్చారు. 2021-22 వానాకాలం సీజనులో రాష్ట వ్యాప్తంగా 36 లక్షల బేళ్ల పత్తి దిగుబడి అయ్యింది. ఒక బేలుకు 5.50 క్వింటాళ్లు చొప్పున మొత్తం 1.98 కోట్ల క్వింటాళ్ల పత్తి ఉత్పత్తి అయ్యింది. అదే 2020-21 వానాకాలంలో 45 లక్షల బేళ్లు, 2019-20 వానాకాలంలో 55 లక్షల బేళ్ల పత్తి ఉత్పత్తి అయ్యింది. ఈ విధంగా తెలంగాణలో గత మూడేళ్లుగా పత్తి దిగుబడి తగ్గుతుండడం విశేషం.

## పాలనలో పూర్తి స్థాయిలో తెలుగు వినియోగం

### గిడుగు జయంతి సభలో ఎపి సిఎం జగన్

**విజయవాడ,ఆగస్టు29,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుభాషాభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటుందని సిఎం జగన్ స్పష్టం చేసారు.వాడుక భాష వినియోగంలో అపార కృషి చేసిన గిడుగు రామ్మూర్తి పంతులును ఎన్న టికి మరువలేమన్నారు.ట్విటరు వేదికగాను,సీఎంవో నుంచి విడుదలైన ప్రకటనలోను వాడుక భాష ఉద్యమ పితామహుడు గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి సందర్భంగా సిఎం జగన్ ఆయనకు అంజలి ఘటించారు. ఆయన సేవలను స్మరిం చారు. ఆయన జయంతిని తెలుగుభాషా దినోత్స వంగా జరుపుకోవడం ఎంతో గర్వకారణమన్నారు. తెలుగు సాహిత్యాన్ని సరళీకరించి,తెలుగు భాష తీయదనాన్ని సామాన్యుడికి చేరువచేసిన రామ్మూర్తి పంతులు తెలుగుభాషా సంస్కర్తని శ్లాఘిం చారు. ఆయన తెలుగు విలువలను విశ్వవ్యాప్తం చేసిన ప్రముఖుల్లో అగ్రగణ్యులన్నారు. ట్విటరు వేదికగాను, అధికారులు అందజేసిన సమాచారాన్ని అనుసరించి తెలుగుభాషా దినోత్సవం సందర్భంగా సిఎం జగన్ గిడుగు తెలుగు భాషలో సరళత కోసం చేసిన సంస్కరణలను ప్రశంసించారు.ఆధునిక తెలుగుభాషావేత్తలతో అగ్రగణ్యుడు గిడుగు వెంకట రామమూర్తి,తన ఉద్యమం ద్వారా తెలుగుభాషను సామాన్యులకు దగ్గరకు చేర్చి, వ్యవహారిక భాషను మాధ్యమంగా తీర్చిదిద్దిన గొప్ప వ్యక్తి అన్నారు.వ్యవహారిక భాషను మాధ్యమంగా తీర్చిదిద్దిన గొప్ప వ్యక్తి భాషా నైపుణ్యాలను వృద్ధిచేయడం ద్వారా అక్షరాస్యత పెరిగిందన్నారు.తద్వారా మానవాభివృద్ధికి విశేషంగా కృషి చేసారని జగన్ ట్వీట్ చేసారు.గిడుగు వారి జయంతిని అందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఇక తెలుగుభాషా దినోత్సవం, గిడుగు జయంతిని సచివాలయంలో అధికార భాషా సంఘం అధ్యక్షుడు పి.విజయబాబు, ఆధ్వర్యంలో ఘనంగంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఎపి సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్‌భార్గవ్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.

## డ్రగ్స్ రవాణా చేస్తున్న ఇద్దరి అరెస్టు

**గుంతకల్లు, ఆగస్టు 29 ప్రభాతవార్త :** గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకుని నిరుద్యోగులుగా ఉద్యోగాన్వేషణలో ప్రభుత్వ చట్ట నిరోధక నిభంధనల అతిక్రమణ దిశగా తూర్పుగోదావరి జిల్లాకు చెందిన ఇద్దరు యువ కులు డ్రగ్స్ రవాణా చేస్తూ గుంతకల్లులో తమ విధుల్లో పట్టుబడినట్లు వన్‌టౌన్ సిఐ కె.రామసుబ్బయ్య పేర్కొన్నారు. మంగళవారం ఆయన వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటుచేసి సదరు నిందితులైన ఇరువురు యువకుల అరెస్ట్ వివరాలను వెల్ల డించారు. ఆయన తెలిపిన వివరాల మేరకు.. జిల్లా ఎస్పి కె.శ్రీనివాసరావు ఉత్తర్వులతో డిఎస్‌పి యు.నరసింగప్ప ఆదేశాలతో తమకు అందిన సమాచారం మేరకు సాయం త్రం 6గంటల సమయంలో బీరప్ప కూదలి వద్ద తనతో పాటు కుమార్ నాయక్, సోమ శేఖర్, రమేష్, నాగరాజు, అనిల్ తదితర పోలీస్ కానిస్టే బుళ్ల బృందం విధుల నిర్వహణలో అనుమానాస్పదరీతిలో ఇరువురు యువ కులు తారసపడ్డారన్నారు. తాము వారి వద్ద సోదాలు నిర్వహించగా డ్రగ్స్ దొరికడంతో వారిని అరెస్ట్ చేసి పూర్తి విచారణ చేపట్టి కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. సదరు ముద్దాయిలైన యువకులు తూర్పుగోదావరి జిల్లా ప్రాంతం రాజమండ్రి పట్టణంకు చెందిన ఎర్రెల్లి రాజబాబు తనయుడు 22యేళ్ల ఎర్రెల్లి దయాకర్‌బాబుతో పాటు మలికపురం మండలంఅడవిపాలెంగ్రామంకు చెందినఆర్.వెంకటభాస్కర్‌రావు తనయుడు 21 యేళ్లరాసిబుట్టల వివేక్‌లు పూర్తిచేసుకుని హైదరాబాద్‌కు చేరుకున్నారన్నారు.



మహిళలకు మిల్లెట్స్ కిట్లను అందజేస్తున్న గవర్నర్ తమిళసై, మురళీధర్‌రావు తదితరులు

## ఆరోగ్యానికి చిరుధాన్యాలు మేలు : గవర్నర్ తమిళిసై

### నయా మిల్లెట్స్ ఆధ్వర్యంలో ఉచిత చిరు ధాన్యాల అల్పాహారం ప్రారంభం

**హైదరాబాద్ (వనస్థలిపురం), ఆగస్టు 29 ప్రభాతవార్త:** చిరు ధాన్యాలలో అధిక పోషక విలువలు ఉంటాయని గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులు ఆరోగ్యంగా ఉండడానికి ఎం తగానో దోహదపడతాయని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళ్‌సై సౌందరరాజన్ పేర్కొన్నారు. అంతర్జాతీయ మిల్లెట్ సంవత్సరం 2023ను పురస్కరించుకుని వనస్థలిపురం రైతు బజార్ సమీపంలోని నయా మిల్లెట్స్ ప్రాంగణంలో మంగళవారం ఏర్పాటు చేసిన గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులకు ఉచిత మిల్లెట్ అల్పాహార కార్యక్ర మాన్ని గవర్నర్ డాక్టర్ తమిళ్‌సై సౌందరరాజన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లల్లో జ్ఞాపకశక్తి పెరిగి ఆరోగ్యంగా ఉండడానికి చిరుధాన్యాల ఆహారం ఎంతో అవరసం అన్నారు. ప్రభుత్వం గర్భిణీ స్త్రీలు ప్రసవించిన అనంతరం కిట్స్ ఇస్తున్నారని అలా కాకుండా గర్భిణీలుగా ఉన్నప్పుడే సమతుల ఆహార కిట్లను అందజేయాలని సూచించారు. ప్రధాని మోడి అంతర్జాతీయ చిరుధాన్యాల ప్రాధాన్యతను తీసుకువచ్చి 2023 సంవత్సరానికి అంతర్జాతీయ మిల్లెట్ సంవత్సరంగా ప్రకటించారని అన్నారు.సీనియర్ బిజెపి నాయకుడు, మధ్యప్రదేశ్ బిజెపి ఇంఛార్జి పి.మురళీధర్‌రావు మాట్లాడుతూ ప్రధాని మోడి చొరవ కారణంగా అంతర్జాతీయ స్థాయిలో చిరుధాన్యాలకు ప్రాధాన్యత వచ్చిందన్నారు. 365 రోజులు 365ప్రాంతాల్లో 365మందికి ఉచితంగా చిరుధాన్యాలతో అల్పాహారం ఇవ్వడం ఎంతో అభినందనీయమన్నారు. దేశంలోని మహిళలకు అత్యధిక శాతం ఐరన్‌లోపంతో బాధపడుతున్నారని, పోషకాలు ఎక్కువగా ఉన్న మిల్లెట్స్‌ను తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. చిరుధాన్యాలలో ఏఏ పోషక విలువలు ఉంటాయో వాటి ప్రాధాన్యత గురించి ఐఐఎంఆర్ డైరెక్టర్ డాక్టర్ తారాసత్యవతి వివరించారు. ఈకార్యక్రమంలో నయా మిల్లెట్స్ అధినేత కె.అమర్‌నాథ్, నాయకులు సామ రంగారెడ్డి, పోచంపల్లి గిరిధర్, శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా రేపు రాఖీ పండుగ

### అన్నలు,తమ్ముల చేతులకు అక్కా,చెల్లెలు రాఖీలు కట్టువేళ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఆగస్టు29:** భారతీయులు ఎంతో ఘనంగా రక్షాబంధన్ వేడుకలకు సమయం ఆసన్నమైంది. ఈ పండుగ అన్నా చెల్లె,తమ్ముడు అక్కల మధ్య బంధాన్ని,అనురాగాన్ని,ప్రేమను తెలుపుతుంది. ఈ పండగలో అక్కా,చెల్లెలు,అన్నలు,తమ్ముల మణికట్టుకు రాఖీలు కడతారు. రాఖీ వారి దీర్ఘాయుష్షు,సంతోషాన్ని సూచిస్తుంది. అలాగే అన్నలు చెల్లెళ్లకు బహుమతులు ఇస్తూ ఆమెకు ఎప్పుడూ అండగా, రక్షణగా ఉంటానని మాటిస్తారు. ఈ ఏడాది రాఖీ రోజున తోబుట్టువులంతా వారి సోదరులకు రాఖీలు కట్టాలని ఏర్పాట్లు చేసుకుంటున్నారు. అయితే ఈ ఏడాది రాఖీ పండుగను జరుపుకునే విషయంలో ఓ సమస్య వచ్చి పడింది. ఏ రోజున రాఖీ పండుగ జరుపుకోవాలి... ఆగస్టు 30న లేక 31వ తేదీనా ఏ రోజు జరుపుకోవాలనే విషయంపై సందిగ్ధత ఏర్ప డింది. సాధారంగా ఈ పండుగను' రాఖీ లేదా రక్షా బంధన్' అనే పేరుతో పిలుస్తారు. రక్షా బంధన్ ప్రతి ఏడాది శ్రావణ మాసం పూర్ణిమ తిథినాడు వస్తుంది. ఈ పండుగ రోజున సోదరీమణులు... సోదరుల శ్రేయస్సు,దీర్ఘాయువు కోరుతూ వారి సోదరుల మణికట్టు చుట్టూ రాఖీలను కడతారు. హిందూ క్యాలెం డర్ ప్రకారం రక్షాబంధన్ ప్రతి ఏడాది పౌర్ణమి నాడు జరుపుకుంటారు.ఈసారి రక్షాబంధన్ పండుగను భద్రకాలం కారణంగా ఆగస్టు 30, 31 తేదీన రెండు రోజుల పాటు జరుపుకోనున్నారు. అయితే వైదిక జ్యోతిష్య శాస్త్రం ప్రకారం... రాఖీ పండుగను ఎప్పుడూ కూడా భద్రకాలం లేని కాలంలోనే జరుపుకోవాలి. రక్షాబంధన్ ఆగస్టు 30న మొదలవుతోంది. అయితే ఆ రోజున భద్రకాలం ఉంది. ఆగస్టు 30న రాత్రి 9.01 గంటలకు భద్రకాలం ముగుస్తుంది. అందువల్ల ఈ పండుగను ఆగస్టు 31న జరుపుకోవటం ఆమోదయోగ్యమైనదని పండితులు చెబుతున్నారు. భద్రకాలంలో సోదరీమణులు తమ సోదరుల చేతికి రాఖీ కట్టకూడదు. భద్రకాలం ముగిసిన తర్వాతే రాఖీ కట్టాలి. ఈ నేపథ్యంలో ఆగస్టు 31 రోజున రాఖీ పండుగను జరుపుకోవాలని పండితులు చెబుతున్నారు.

## అపర్ణ కన్స్ట్రక్షన్ గ్రూప్ నుంచి అందమైన గేటెడ్ కమ్యూనిటీ ప్రాజెక్టు ప్రారంభం

**హైదరబాద్, ఆగస్టు 29,ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని గండిమైసమ్మ వద్ద ప్రిమియం లివింగ్‌కు గేట్ వేగా ప్రఖ్యాత గేటెడ్ కమ్యూనిటి డెవలపర్ అపర్ణ కన్‌స్ట్రక్షన్ సినర్జీని ఆవిష్కరించింది. ఆధునిక జీవనం అనుగుణ్యంగా ప్రకృతి పరిరక్షణ పర్యావరణ సమతుల్యతను సమ్మేళేనం చేస్తూ మరోవైపవు ప్రఖ్యాత విద్యాసంస్థలకు చేరువలో హైఎండ్ గేటెడ్ కమ్యూనిటిగా ఏర్పాటు చేసింది.ఉత్తర హైదరాబాద్ గండిమైసమ్మనడి బొడ్డున అందరికి అందుబాటులో వుండే ధరలతో వినోదం, మానసిక ప్రశాంతతతో 28 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో అపర్ణ సినెర్జీ 2,2.5, 3బిహెచ్‌కె నిర్మాణంతో జిప్లస్ 27 తో ఎత్తైన టవర్‌లునిర్మిస్తున్నారు. అపార్టుమెంట్‌లో 1251 నుంచి 2307 చదరపు అడుగుల వైశాల్యంతో అందులోని ఫ్లాట్స్ వుంటాయి.అపర్ణ సీనరేజి నుంచి సుమారు 10 ప్రఖ్యాత విద్యాసంస్థలకు చేరుకోవడాని ఏడు నుంచి 20 నిమిషాల్లో చేరుకోవచ్చు. విద్యాసంస్థలకు అతి చేరువలోనే కాదు ఐటి సంస్థలను అతి తక్కువ సమయంలో చేరుకోవడానికి వీలుగా వుంది. తెలంగాణ ఫారెస్ట్ రిజర్వ్ ఏరియాకు దగ్గరగా వుండటంతో పర్యావరణ పరంగా కూడా ఆహ్లాదకరంగా వుంటుంది. కాలుష్యం చాలా తక్కువగా వుంటుంది. సహజసుందరమైన దృశ్యాలతో ఒక విధంగా గ్రామీణ వాతవర్ణంలో వున్నామా అనే భ్రమ కూడా కలిగించే విధంగా వుంటుంది. అపర్ణ కన్స్ట్రక్షన్ అనేదిసుస్థిరమైన సౌందర్యమైన ఆధునిక జీవితం మిళితం చేసినిర్మించే గేటెడ్ కమ్యూనిటీ 26 సంవత్స రాలుగా 19వేల కుటుంబాలకు సొంతఇంటికలను తీర్చింది.44 ప్రాజెక్టులను ఎంతో నాణ్యతతో కట్టి ప్రజలకు అందించింది. అపర్ణ సినెర్జీ మూడు ప్రత్యేక గార్డెన్‌లు డిజైనర్ ల్యాండ్‌స్కేప్ పుష్కలంగా రూపొందించింది. అపర్ణ సినర్జి ఆవిష్కరణలు తిరుగులేని నిబద్ధతతో స్థిరమైన ఆవిష్కరణలు చేస్తూ ఐజిబిసి గోల్డ్‌రేటడ్‌గ్రీన్ బిల్డింగ్‌గా ప్రీసర్టిపై చేయబడింది.గేటెడ్ కమ్యూనిటిలో శారీరక ఎదుగుదలకు జిమ్‌తోపాటు స్క్వాష్,కోర్ట్,ఇండోర్ కాంప్లెక్, బాక్స్‌క్రికెట్ వాలిబా ల్‌కోర్టు స్కేటింగ్,మరియుఅనేక ఔట్‌డోర్ ఆటలకు వీలుగా ప్లేగ్రౌండ్ ఏర్పాటుచేయబడింది.

## అంతరిక్ష మిషన్ యాత్రలో ప్రభుత్వ సిటీ కాలేజీ విద్యార్థి

**హైదరాబాద్ (చార్మినార్), ఆగస్టు 29 ప్రభాతవార్త :** ప్రభుత్వ సిటీ కళాశాలలో చదివిన బియస్సీ విద్యార్థి ఆకుల మోహన్ సాయి ఇటీవల పోలాండ్ దేశంలో లునార్ అనలాగ్ అంతరిక్ష మిషన్ విజయవంతంగా పూర్తి చేసుకుని మంగళవారం ప్రభుత్వ సిటీ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థుల ముందు తన మిషన్ అనుభవాలను పంచుకున్నాడు.ప్రపంచ వ్యాప్తంగా కేవలం ఏడుగరు మాత్రమే లునార్ అనలాగ్ అంతరిక్ష మిషన్‌లో పాల్గొనగా,ఈ మిషన్‌లో ఆసియా ఖండం నుంచి సిటీ కళాశాలలో చదివిన విద్యార్థి మోహన్ సాయి ఉండటం గర్వ కారణమని సిటీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.బాలభాస్కర్ తెలిపారు.

## బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడిగా లక్ష్మణ్‌రావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఆగస్టు29:** బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడిగా కె.లక్ష్మణ్‌రావును పార్టీ జాతీయ అధ్యక్షుడు,ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు మంగళవారం నియమించారు. బిఆర్ఎస్ ములుగు తొలి అధ్యక్షుడిగా,జిల్లా పరిషత్ చైర్మన్‌గా వ్యవహరించిన కుసుమ జగదీశ్ ఇటీవల అకాల మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో జిల్లా పార్టీ నూతన అధ్యక్షుడి నియామకం అనివార్యమైంది.

# ధనుష్ మూవీలో కింగ్ నాగార్జున జాయిన్

నేషనల్ అవార్డు విన్నింగ్ యాక్టర్ ధనుష్, నేషనల్ అవార్డు విన్నింగ్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల కాంబినేషన్‌లో వస్తున్న సినిమాలో పవర్ ప్యాక్డ్ రోల్‌లో కింగ్ నాగార్జున అక్కినేని జాయిన్ అయ్యారు. ఈ మల్టీస్టారరన చిత్రానికి స్టార్ పెర్ఫార్మర్ కోసం వెతుకుతున్న మేకర్స్ తన చరిష్మాతో తెరపై వెలుగులు నింపటానికి మన కింగ్ కంటే ఎవరు బెటర్ అని భావించారు. నాగార్జున పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ మంగళవారం అనౌన్స్‌మెంట్ చేశారు. ఇద్దరి స్టార్స్ అభిమానులు వారిని స్క్రీన్‌పై చూడటానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. నారాయణదాస్ కె.





నారంగ్ ఆశీస్సులతో సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్మోహన్‌రావు ఈ క్రేజీ ప్రాజెక్టును ప్రొడక్షన్ హౌస్ శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్‌ఎల్‌పి (ఏషియన్ గ్రూప్)లో అమిగోస్ క్రియేషన్స్ ప్రై.లి కలిసి ప్రతిష్టాత్మంకగా నిర్మిస్తున్నారు. సోనాలి నారంగ్ ఈచిత్రాన్ని సమర్పిస్తున్నారు.. ఈచిత్రంలో రష్మిక హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఇంకా సెట్స్‌పైకి వెళ్లని ఈచిత్రం ఇప్పటికే భారీబజ్‌ను సృష్టిస్తోంది.. ఈచిత్రానికి సంబంధించిన ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలో అనౌన్స్ చేయనున్నారు.

# బర్త్‌డేకి సాలిడ్ గిఫ్ట్!

పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ ప్రస్తుతం చేస్తున్న ప్రాజెక్టుల్లో 'ఓజీ' ఒకటి.. సుజిత్ దర్శకత్వం వహిస్తున్నారు. డివివి దానయ్య ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇటీవల వరుస షెడ్యూల్‌లో షూటింగ్ జరుపుకుందీ చిత్రం. పూణేతోపాటు పలు ప్రాంతాల్లో ఈసినిమా చిత్రీకరణ చేశారు. ఈ






ఏడాది చివరల్లోనే ఈచిత్రాన్నిప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు కాగా ఈచిత్రీకరణ ఇంకా కొంత మిగిలి ఉంది.. కాగా ఈచిత్రానికి సంబంధించి పవన్‌కల్యాణ్ ఫస్ట్‌లుక్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. సెప్టెంబర్ 2న పవన్‌బర్త్‌డే అనే విషయం తెలిసిందే.. ఈసందర్భంగా ఏకంగా ఈచిత్రం టీజర్‌ను విడుదల చేసేందుకు మేకర్స్ ప్లాన్‌చేస్తున్నట్టు తెలిసింది..టీజర్‌తో ఆకట్టుకునే విజువల్స్‌తోపాటు మంచి బ్యాగ్రౌండ్ మ్యూజిక్ కూడ ఫాన్స్‌కు కిక్ ఇచ్చేలా ఉంటుందని మేకర్స్ తెలిపారు. థమన్ సంగీతం అందిస్తున్నారు. ప్రియాంక అరుల్ మోహన్‌హీరోయిన్‌గా నటిస్తోంది. పాన్‌ఇండియా రేంజ్‌లో రిలీజ్ కానున్న ఈచిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి.

# బాయ్స్ హాస్టల్ సక్సెస్ మీట్

టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ, డిస్ట్రిబ్యూషన్ సంస్థ అన్నపూర్ణ స్టూడియోస్, చాయ్ బిస్కెట్ ఫిల్మ్స్ కలిసి కన్నడ బ్లాక్ బస్టర్ మూవీ హాస్టల్ హుడుగారు బేకగిద్దరేను తెలుగులో బాయ్స్ హాస్టల్ పేరుతో గ్రాండ్‌గా విడుదల చేశారు. నితిన్ కృష్ణమూర్తి దర్శకత్వం వహించారు.. ఇందులో ప్రజ్వల్ బిపి, మంజునాథ్ నాయక, రాకేష్ రాజ్‌కుమార్, శ్రీవత్స తదితరులు నటించారు. ఈ చిత్రం ఆగస్టు 26న తెలుగులో విడుదలై హిట్‌టాక్‌ను సొంతం చేసుకుంది. ఈ విజయంతో యూనిట్ సక్సెస్ మీట్ నిర్వహించింది.. నిర్మాత సుప్రియ మాట్లాడుతూ, మంచి కంటెంట్ ఎక్కడున్నా ఆదరించటం తెలుగు ప్రేక్షకుల ప్రత్యేకత అన్నారు. హాస్టల్ బాయ్స్ చిత్రంతో అది మరోసారి రుజువైందన్నారు. ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇచ్చిన చ్రితం బాయ్స్ హాస్టల్ అన్నారు. థియేటర్



లో ప్రేక్షకుల నవ్వులు చూస్తున్నపుడు వచ్చే తృప్తి వేరు అన్నారు. అలాంటి గొప్ప తృప్తి, మజాని ఇచ్చిన చిత్రమన్నారు.. నాగార్జునగారు ఈసినిమా చేస్తున్నపుడు ఏ జోనర్ సినిమా అని అడిగారని, ఏం చెప్పాలో కాసేపు ఆలోచించా(నవ్వుతూ) అని అన్నారు. ఎందు కంటే ఇది చాలా కొత్త తరహా చిత్రమన్నారు. నాగార్జునగారు ఈసినిమా చూసి చాలా యూనిక్‌గా ఉందన్నారు. ఈచిత్రానికి పని చేసిన అందరికీ ధన్యవాదాలు అన్నారు. నిర్మాత అనురాగ్‌రెడ్డి మాట్లాడుతూ, కొత్తదనం ఉన్న కంటెంట్‌ను ఆదరించటంలో తెలుగుప్రేక్షకులు ముందుంటారని అన్నారు. స్టూడెంట్స్, హాస్టల్‌లో చదువుకున్న వాళ్లు ఈసినిమాను చూసి ఎంజాయ్ చేయాలని కోరుతున్నామన్నారు.థియేటర్లలో అద్భుతమైన స్పందన వస్తోందన్నారు. ఇండియాలోనే ఇలాంటి సినిమా రాలేదన్నారు. నిర్మాత శరత్ మాట్లాడుతూ, సినిమా చూసిన అందరికీ విపరీతంగా నచ్చుతుందని అన్నారు. యూత్ చాలా బాగా ఎంజాయ్ చేస్తున్నారని తెలిపారు. దర్శకుడు నితిన్ కృష్ణమూర్తి మాట్లాడుతూ, ఇది తెలుగు సినిమాలా ఉండాలని చాలా హార్డ్ వర్క్‌చేసి డబ్ చేశామన్నారు. అన్నపూర్ణ స్టూడియోస్, చాయ్ బిస్కెట్ నిర్మాతలకు థాంక్స్ అన్నారు. తెలుగులో ఆదరణ గొప్ప ఆనందాన్ని ఇస్తోందన్నారు.



# సంక్రాంతికి 'నా సామిరంగ'

కింగ్ నాగార్జున అక్కినేని పుట్టినరోజు సందర్భంగా అభిమానులను ఆనందపరిచే విధంగా ఆయన కొత్త చిత్రాన్ని అనౌన్స్‌చేశారు.పలు ప్రముఖ చిత్రాలకు పనిచేసిన పాపులర్ కొరియోగ్రాఫర్ విజయ్ బిన్ని మాస్ జాతరగా రూపొందిస్తున్న ఈచిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. టాలీవుడ్‌లోని ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీనివాస సిల్వర్ స్క్రీన్ నిర్మాత శ్రీనివాస చిట్టూరి ఈచిత్రాన్ని భారీస్థాయిలోనిర్మించబోతున్నారు. పవన్‌కుమార్ ఈచిత్రాన్ని సమర్పిస్తున్నారు. రిచ ప్రొడక్షన్ డిజైన్, అత్యుత్తమ టెక్నికల్ స్టాండర్డ్స్‌తోరూపొందనున్న ఈచిత్రాన్ని అధికారికంగా ప్రకటించారు.. మరో బిగ్ సర్‌ప్రైజ్‌గా మేకర్స్ ఒక గ్లింప్స్, ఫస్ట్‌లుక్ పోస్టర్ ద్వారా సినిమా టైటిల్‌ను కూడ ప్రకటించారు. ఈచిత్రానికి నా సామిరంగ అనే క్యాచీ టైటిల్‌ను ఖరారు చేశారు. టైటిల్ వినగానే మనకు ముందుగా గుర్తుకువచ్చేది ఎఎన్‌ఆర్ కల్ట్ హిట్ సిపాయి చిన్నయ్యలోని నా సామిరంగ . ఐకానిక్ సాంగ్.. నాగార్జున ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో బీడీ తాగుతూ మాసీ హెయిర్ స్టయిల్, గడ్డంతో మాస్ అవతార్‌లో కన్పించారు.. టైటిల్ గ్లింప్స్, నా సామిరంగ.. వరల్డ్‌ను మనకు పరిచయం చేస్తుంది.. ఆస్కార్ విజేత ఎంఎం కీరవాణి సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రం 2024 సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు రానుందని మేకర్స్ మరో ఆసక్తికరమైన అప్‌డేట్ అందించారు..

**లవ్,ఫ్యామిలీ ఎంటర్‌టైనర్స్‌ను సరికొత్తగా తెరపై చూపిస్తూ టాలీవుడ్‌లో తనదైన ముద్రవేశారు దర్శకుడు శివ నిర్వాణ.. ఆయన తెరకెక్కించిన చిత్రాలు సుకుటుంబ ప్రేక్షకులను ఆకట్టుకుని సక్సెస్‌అయ్యాయి.. విజయ్ దేవరకొండ, సమంత జంటగా దర్శకుడు శివ నిర్వాణ రూపొందించిన చిత్రం ఖుషి.. మరో రెండు రోజుల్లో పాన్‌ఇండియా స్థాయిలో విడుదలకు సిద్ధమైంది.. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ నిర్మించారు. ఖుషి విడుదలకు రెడీ అవుతున్న సందర్భంగా దర్శకుడు శివ నిర్వాణ మీడియాతోమాట్లాడారు. ఆయన మాటల్లోనే.**

# హార్ట్ టచింగ్ లవ్‌స్టోరీ



పెళ్లికి ముందు పెళ్లి తర్వాత సమస్యలతో గతంలో అనేక సినిమాలు వచ్చాయి.. అయితే ఈసినిమాలో టైటిల్‌కు తగినట్టుగా ఎంటర్‌టైన్‌మెంట్‌తో కథనుచెప్పాలని అనుకున్నాను.. ట్రైలర్‌లో ఎంటర్‌టైన్‌మెంట్‌తో ఉన్న సీన్స్ చూశారు. ఇవన్నీ థియేటర్‌లో హార్ట్ టచింగ్‌గా ఉంటాయి. డియర్ కామ్రేడ్ సినిమా తర్వాత విజయ్‌కి ఈ కథ చెప్పాను. కథ చెప్పిన ఏడాదిన్నర తర్వాత సినిమా సెట్స్ మీదకు తీసుకెళ్లాం.. ఎందుకంటే విజయ్ లైగర్‌సినిమాలో బిజీగా ఉన్నారు. నేను నిన్నుకోరి, మజిలీ, టక్ జగదీశ్ చేసిన తర్వాత ఔట్ ఆఫ్‌ది బాక్స్ మూవీ చేయాలని అనుకున్నాం. అయితే విజయ్ ను కలిసినపుడు ఖుషి కథ పాయింట్‌గా చెప్పాను.. ఆయనకు బాగా నచ్చింది.. అలా ఈసినిమా జర్నీ మొదలైంది. ఈ చిత్రం మణిరత్నం సఖి లాంటి పాయింట్ అనే వార్తలొ చ్చాయి.. కానీ ఇందులో ఒక యూనిక్ పాయింట్ ఉంటుంది.. ఇవాల్టి కాంటెంపరరీ సొసైటీలో ఉన్న ఒక ఇష్యూని విజయ్, సమంత లాంటి పాపులర్ స్టార్స్ ద్వారా అడ్రస్ చేయిస్తే బాగుంటుందని నమ్మాను.. వాళ్లకూ ఈ పాయింట్ కనెక్ట్ అయ్యింది. ఆ పాయింట్ ఏంటనేది ట్రైలర్‌లో మేం చూపించలేదు.. థియేటర్‌లో చూడాలి. నేను గతంలో నిన్నుకోరి, మజిలీలో ఫెయి ల్యూర్ లవ్‌స్టోరీస్ చూపించాను.. కానీ ఈసారి ఒక ఎంటర్‌టైనింగ్ ట్రెనింగ్, ఎనర్జిటిక్, సరదాగా ఉండే ప్రేమకథను రూపొందించాలని అనుకున్నాను.. నేను వ్యక్తిగతంగా సరదాగా ఉండే పర్సన్ ని.. ఈసినిమాకు సరదా అని , మరి కొన్ని టైటిల్స్ అనుకున్నాను. కానీ విజయ్, సమంతకు ఉన్న పాన్‌ఇండియా ఇమేజ్‌కు సినిమాను పాన్‌ఇండియాస్థాయిలో తీసుకెళ్లాలి అనుకున్నపుడు ఐదు భాషలకు కలిపి ఒకే ఒక టైటిల్ ఉంటే బాగుంటుందని అన్పించింది. అలా ఖుషి టైటిల్‌ను ఫిక్స్ చేశాం..ఈసినిమా హీరో అని, హీరోయిన్ అని ఎవరి వెర్షన్‌లో ఉండదు.. బ్యాలెన్స్‌గా ఉంటుంది. ఈసినిమా విజయ్‌తో స్టార్ట్ అయ్యింది.. ఆ తర్వాత సమంత లాంటి పెర్ఫార్మింగ్ హీరోయిన్ ఉంటే సినిమా మరింత స్ట్రాంగ్‌గా అవుతుందని చెప్పి ఆమెను అడిగాం.. ఈసినిమాలో విజయ్‌ను లేడీ ఆడియెన్స్ బాగా ఇష్టపడతారు.. ప్రేమ కథను ఎంత కొత్తగా చెప్పాలి అనే ఆలోచన నుంచి పుటిందే కాశ్మీర్ బ్యాక్‌డ్రాప్.. కథ రాసినపుడు సెకండాఫ్ రడెఈ అయ్యింది. కానీ పస్టాఫ్‌లో లవ్‌స్టోరీని కాలేజీలో చూపించకుండా ఒక ఫీల్ గుడ్ ప్లేస్, ప్లెజెంట్‌గా ఉండే ప్లేస్ నుంచి మొదలుపెడితే బాగుంటుంది అన్పించింది. అలాగే హీరో హీరోయిన్ల మధ్య పరిచయం ఫన్‌తో సాగాలి అనుకున్నాం.. సమంత షూటింగ్ కోసం ఎంతో కోఆపరేట్ చేస్తుంది. చాలా డెడికేటెడ్ హీరోయిన్.. అలాంటి హీరోయిన్‌కు ఒక హెల్త్ ప్రాబ్లమ్ వస్తే మేమంతా సపోర్ట్ చేయకుంటే ఎలా . ఆమె ట్రీట్‌మెంట్ మధ్యలో వస్తా..అని చెప్పింది.. కానీ మధ్యలో గ్యాప్ ఇస్తూ షెడ్యూల్స్ చేయటం ఇబ్బందిగా ఉండి. పూర్తిగా నయమైన తర్వాతే రమ్మని చెప్పాం.. మైత్రీ ప్రొడ్యూసర్స్ డైరెక్టర్లకు ఎంత ఫ్రీడమ్ ఇస్తారో మీకు తెలుసు.. వాళ్లు ఇచ్చిన రిసోర్సెస్‌ను బాగా ఉపయోగించుకోవాలే గానీ ఎంతైనా క్రియేటివిటీ చూపించుకోవచ్చు.. నేను కాదు ప్రతి దర్శకుడు మైత్రీ వాళ్ల గురించి మంచిగా చెబుతారు. ఇపుడు మైత్రీతో అనుబంధం ఏర్పడింది. ఖుషిలో వింటేజ్ సమంతను చూస్తారు.. ఆమె ఫ్యామిలీ మ్యాన్ వంటి డిఫరెంట్ జానర్స్ చేసింది.. ఇపుడు లవ్‌స్టోరీలో సమంతను చూడటం మంచి ఫీల్ కల్గిస్తుం ది.. స్పీడ్‌గా సినిమాలు చేయటం నా చేతుల్లో లేదు డెస్టినీ..రెండేళ్లకోసినిమా చేస్తూ వచ్చా.. మధ్యలో కోవిడ్ వచ్చింది. అపుడు కూడ కష్టపడి ఎలాగో టక్ జగదీష్ కంప్లీట్ చేశాం..అది ఓటిటికి వెళ్లింది.. ఖుషి సినిమా కథకు సమంత రియల్ లైఫ్‌కు ఎలాంటి పోలికలు ,సంబంధం లేదు.. నేను మూడేళ్ల క్రితం రాసుకున్న కథ ఇది. ఆమెతో మజిలీ సినిమాచేశాను కాబటిన బాగా నటించగలదు అని ఇందులోకి తీసుకున్నాం.. నేను రాసిన కథలో ఆమె తన క్యారెక్టర్‌ను ప్లే చేసింది. అంతే . మరో హీరోయిన్ ఈసినిమాలో నటిస్తే ఇలాంటి ప్రశ్నలకు అవకాశం ఉండదు.. నేను దర్శకుడు మణిరత్నం అభిమానిని.. ఆయన సినిమాలను ఇషష్టపడతాను.

# 'జవాన్' నుంచి 'నాట్ రామయ్యా వస్తావయ్యా..' సాంగ్ రిలీజ్...

కింగ్‌ఖాన్ షారూఖ్‌ఖాన్ హీరోగా అట్లీ దర్శకత్వంలో తెరకెక్కిన భారీ బడ్జెట్ యాక్షన్‌థ్రిల్లర్ జవాన్.. సెప్టెంబర్ 7న రిలీజ్ అవుతున్న ఈసినిమానుంచి మంగళవారం నాట్ రామయ్యా.. వస్తావయ్యా.. సాంగ్‌ను మేకర్స్ విడుదల చేశారు. రీసెంట్‌గా షారూఖ్ తనఅభిమానులతో మాట్లాడుతూ, ఈ సాంగ్ గ్లింప్స్‌ను విడుదల చేసి ఆశ్చర్యంలో ముంతెచ్చారు.. దీంతో మూడో





సాంగ్ ఎపుడు రిలీజ్ అవుతుందా.. అని అందరూ ఆసక్తిగా ఎదురు చూశా రు.ఎట్టకేలకు ఈ నిరీక్షణకు తెరపడు తూ నాట్ రామయ్యా వస్తావయ్యా... సాంగ్ విడుదలైంది.. ప్రేక్షకుల అంచనాలకు తగ్గట్టు ఈ పాటను అద్భుతంగా తెరకెక్కించారు. పాట చూస్తుం టే పార్టీ నెంబర్‌లా ఉంది.. ప్రోమో లో షారూఖ్ ఎనర్జీ, చార్మ్ అందరినీ ఆకట్టుకుంది.. ఇపుడు సాంగ్‌లో అది రెట్టింపుగా కన్పిస్తుంది.. డాన్స్ మూవ్స్ ట్రండ్ సెట్టింగ్‌గా ఉన్నాయి.. పాటను హిందీ, తెలుగు, తమిళ భాషల్లో మేకర్స్ విడుదల చేశారు. సాంగ్ పార్టీ వైబ్స్‌తో అలరిస్తుంది. రెడ్ చిల్లీస్ ఎంటర్‌టైన్ మెంట్ బ్యానర్‌పై అట్లీ దర్శకత్వంలో గౌరీఖాన్ నిర్మిస్తున్నారు. గౌరవ్ వర్మ ఈ సినిమాకు సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. సెప్టెంబర్ 7న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా హిందీ,తెలుగు, తమిళ భాషల్లో రిలీజ్ కానుంది.


vaartha.com



లేటెస్ట్ ఫొటోషూట్: కళ్యాణి ప్రియదర్శన్

# రాకింగ్ రాకేష్ కొత్తచిత్రం ప్రారంభం

గ్రీన్ ట్రీ ప్రొడక్షన్స్ ఆధ్వర్యంలో విభూది క్రియేషన్స్ పతాకంపై గరుడవేగ మేకింగ్స్ ప్రొడక్షన్ నెం1 మంగళవారం పూజాకార్యక్రమాలతో ప్రారంభమైంది..రాకింగ్ రాకేష్ ఈచిత్రంతో హీరోగా పరిచయం అవుతున్నారు.. గరుడవేగ లాంటి అద్భుతమైన చిత్రాలకు డిపిఓగా పనిచేసిన అంజి ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు.. అనన్య హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈచిత్రం లాంచింగ్ ఈవెంట్ గ్రాండ్‌గా జరిగింది. తెలంగాణ రాజ్యసభ సభ్యుడు సంతోష్‌కుమార్ తొలిసన్నివేశానికి క్లాప్



ఇచ్చారు.. ఎపి పర్యాటక శాఖ మంత్రి రోజా సెల్వమణి కెమెరా స్విచ్చాన్ చేశారు. తొలి సన్నివేశానికి తనికెళ్ల భరణి గౌరవ దర్శకత్వం వహించారు. సాయికుమార్ మేకర్స్‌కు స్క్రిప్టు అందజేశారు. తెలంగాణ ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ఫౌండర్ రాఘవ, విఎన్ ఆదిత్య, ప్రవీణ,అనిల్ కడియాల, ధనరాజ్, తాగుబోతు రమేష్,అదిరే అభి తదితరులు పాల్గొన్నారు.

# ఫేస్‌వాష్ అదేపనిగా వద్దు !



సీజన్‌తో సంబంధం లేకుండా తమ ముఖం తాజాగా ఉండాలన్న ఉద్దేశంతో కొంతమంది రోజులో ఎక్కువసార్లు ముఖం శుభ్రం చేసుకుంటుంటారు. అయితే దీనివల్ల ప్రయోజనాల కంటే నష్టాలే ఎక్కువంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో ఎక్కువసార్లు ఫేస్‌వాష్ చేసుకుంటే ఏమవుతుందో తెలుసుకుందాం..

**ఈ పొరపాటు చేయద్దు!** ఈ పొరపాటు చేవద్దు... మాటిమాటికీ ముఖం కడుక్కోవడం వల్ల చర్మంపై పేరుకున్న దుమ్ము పోయి శుభ్రపడుతుందని చాలామంది అనుకుంటారు. కానీ, అది పొరపాటు, ఎందుకంటే ఎక్కువసార్లు ముఖం కడుక్కోవడం వల్ల చర్మాన్ని పొడిబారకుండా కాపాడే జీబమ్ అనే నూనె పదార్థం తొలగిపోతుంది. ఫలితంగా చర్మ సంబంధిత సమస్యలు తలెత్తే ప్రమాదం ఎక్కువ. అంతేకాకుండా చర్మం మరింత పొడిబారిపోయి పొలుసులుగా ఉండిపోవచ్చు. అందుకే రోజుకు రెండుమూడు సార్లకు మించి ముఖం కడుక్కోకపోవడమే మేలంటున్నారు నిపుణులు. అది కూడా గాఢత తక్కువ ఉండే సబ్బు లేదా లిక్విడ్ ఫేస్‌వాష్‌తో మాత్రమే.

**చర్మతత్వాన్ని బట్టి..** ఒక్కక్కరి చర్మతత్వం ఒక్కోలా ఉంటుంది. కొందరిది జిడ్డు చర్మమైతే, మరికొందరిది పొడిగా ఉంటుంది. ఇంకొందరు సాధారణ చర్మతత్వాన్ని కలిగి ఉంటారు. అయితే చర్మతత్వాన్ని బట్టే రోజుకు ఎన్నిసార్లు ముఖం కడుక్కోవానలేది ఆధారపడి ఉంటుందంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో సాధారణ చర్మతత్వం గల వారు రోజులో ఒకటి లేదా రెండుసార్లు ఫేస్‌వాష్ చేసుకుంటే చాలు. అలాగే జిడ్డు చర్మతత్వం ఉన్నట్లయితే రెండుమూడుసార్లు ఫేస్‌వాష్ చేసుకున్నా. ఆ తర్వాత టోనర్‌ని ఉపయోగిస్తే ఎక్కువ సమయం తాజాగా కనిపించే అవకాశం ఉంటుంది. ఇక పొడి చర్మం ఉన్న వారు ఒకట్రెండుసార్లు ముఖం కడుక్కొని.. వెంటనే మాయిశ్చరైజర్ రాసుకుంటే ఫలితం ఉంటుంది.



**ఎలాంటి ఫేస్‌వాష్ మంచిది ? ....**
మీ చర్మ తత్వానికి తగిన ఫేస్‌వాష్‌లను ఎంచుకోవడమూ ముఖ్యమే! అయితే కొందరికి ఎలాంటి ఫేస్‌వాష్‌లైనా నప్పుతాయి. మరికొందరికి గాఢత తక్కువగా ఉండే ఫేస్‌వాష్‌లను ఉపయోగించినా సమస్యలొస్తాయి. కాబట్టి మీరు వాటిని కొనే ముందు దానిపై ఉండే లేబుల్‌ని ఓసారి పరిశీలించాలి. తద్వారా అది ఏ చర్మతత్వానికి సరిపోతుందో తెలుస్తుంది. అలాగే వాడే ముందు ఓ సారి ప్యాచ్ టెస్ట్ చేయడమూ మర్చిపోవద్దు.

**ఎలాంటి ఫేస్‌వాష్ మంచిది ..?**
మీ చర్మ తత్వానికి తగిన ఫేస్‌వాష్‌లను ఎంచుకోవడమూ ముఖ్యమే! అయితే కొందరికి ఎలాంటి ఫేస్‌వాష్‌లైనా నప్పుతాయి. మరికొందరికి గాఢత తక్కువగా ఉండే ఫేస్‌వాష్‌లను ఉపయోగించినా సమస్యలొస్తాయి. కాబట్టి మీరు వాటిని కొనే ముందు దానిపై ఉండే లేబుల్‌ని ఓసారి పరిశీలించాలి. తద్వారా అది ఏ చర్మతత్వానికి సరిపోతుందో తెలుస్తుంది. అలాగే వాడే ముందు ఓసారి ప్యాచ్ టెస్ట్ చేయడమూ మర్చిపోవద్దు.

**తేమ కోల్పోకుండా ...** చర్మం తేమగా ఉన్నప్పుడే తాజాగా కనిపిస్తుంది. ఎక్కువసార్లు ముఖం కడుక్కోవడం వల్ల చర్మంలోని తేమ శాతం తగ్గిపోయి లేనిపోని సమస్యలొస్తాయి. అలా జరగకుండా ఉండాలంటే.. ముఖాన్ని పదే పదే శుభ్రం చేసుకోకపోవడంతోపాటు ఈ చిట్కాను పాటించడం మంచిదంటున్నారు నిపుణులు.
స్నానం చేయడానికి ముందు బాదం నూనెను ముఖానికి, శరీరానికి బాగా పట్టించాలి. అలా గంట పాటు వదిలేస్తే చర్మ పోషణకు అవసరమయ్యే పోషకాలు చర్మంలోకి ఇంకుతాయి. ఫలితంగా చర్మం మృదువుగా, ప్రకాశవంతంగా మారుతుంది. అలాగే ఇక్కడ గుర్తుంచుకోవాల్సిన మరో విషయం ఏంటంటే.. ఫేస్‌వాష్ చేసుకోవాలనుకున్నప్పుడు పదే పదే నీటతో ముఖ్య కడుక్కోవడానికి బదులుగా.. ఒక్కోసారి తడిగా ఉండే వైప్స్‌ని ఉపయోగించచ్చు. లేదంటే మరికొన్ని సార్లు టిష్యూస్‌తోనూ ముఖాన్ని శుభ్రంగా తుడుచుకోవచ్చు. ❑

# రంగురంగుల రాఖీలను అందిస్తూ..




రాఖీ పండుగ వస్తుందంటే రక్షాబంధన్లు అమ్మే చిన్న చిన్న దుకాణాలు చాలానే వెలుస్తాయి. మొదట్లో అలాంటి దుకాణాన్నే నడిపేవారు రజని. ఆమె అక్కడితో ఆగిపోతే మనమిప్పుడు మాట్లాడుకొనేవాళ్లమే కాదు. తోటి మహిళలకు ఉపాధినిస్తూ, దక్షిణాది మొత్తానికి రాఖీలను అందిస్తూ కోట్లలో టర్నోవర్‌ని సాధిస్తున్నారు పెద్దపల్లెకు చెందిన ఇల్లెందుల రజనీ. ఆమె స్ఫూర్తి తెలుసుకుందాం.

జీవనోపాధికోసం చిన్నచిన్న వ్యాపారలు చాలానే చేశారు రజనీ. ఆమె భర్త కృష్ణమూర్తి. అవన్నీ నష్టాలనే మిగిల్చాయి. ఈ క్రమంలోనే ఓ చిన్న రాఖీ దుకాణం నిర్వహించేవారు కృష్ణమూర్తి. దాంట్లో పెద్దగా లాభాలు రాకపోవడంతో దాన్ని వదిలేసి దీపావళి టపాసులవైపు దృష్టిపెట్టారాయన. లాభం లేదు అని భర్త వదిలేసిన ఆ వ్యాపారాన్నే రజనీ ముందుకు నడిపించారు. ఆమె చదివింది పదో తరగతి మాత్రమే. మొదట్లో కోల్‌కతా, రాజ్‌కోట్, అహ్మదాబాద్, ఢిల్లీ, జోధ్‌పూర్ ప్రాంతాల్లో వాళ్లు తయారు చేసిన రాఖీలను కొనుగోలు చేసి, స్థానిక మార్కెట్లో అమ్మేవాళ్లం. పదిహేనేళ్ల పాటు ఇదే పద్ధతి. అంతదూరం వెళ్లడం, పెద్దగా లాభాలు రాకపోవడంతో.. మనమే సొంతంగా ఎందుకు చేయకూడదు అని ఆలోచించా. అలా ఏడెనిమిదేళ్ల క్రితం మొదటుపెట్టిన ఈ వ్యాపారం. ఇప్పుడు ఎంతోమంది మహిళలకు ఉపాధినిచ్చే కుటీర పరిశ్రమగా మారిందంటారు రజనీ.

**ఏడాది పొడవునా పనే...** మొదట్లో భర్త సహకారం తీసుకున్న రజనీ తర్వాత తాను సొంతంగా అడుగులు వేయడమే కాకుండా మరో 250 మందికి ఉపాధినందించారు. 'అమ్మగా మిగిలిపోయిన రాఖీలూ, పాడయినవాటిని విప్పి ఎలా చేశారో గమనిస్తే చేయడం సులువే అనిపించింది. వాటితోనే కొంత సాధన చేసి తర్వాత కొత్త డిజైన్లనూ ప్రయత్నించడంతో మా రాఖీల ప్రయాణం మొదలైంది. వీటి తయారీలో.. నూలు, పాలిస్టర్ దారాలు ముఖ్యమైనవి. ఇవి కాక పెండెంట్లు, పూసలు, రాళ్లు అవసరమవుతాయి. దారాలని గుజరాత్, రాజస్థాన్,ఢిల్లీ, అహ్మదాబాద్‌ల నుంచి కొనుగోలు చేస్తా. పెండెంట్లు ముంబయి, రాజ్‌కోట్, ఢిల్లీ నుంచి తెస్తాం. ఇక పూసలు, రాళ్లు వంటివి చైనా నుంచి దిగుమతి చేసుకుంటాం. వీటితో పాటు ప్యాకింగ్ మెటీరియల్స్‌ని ముంబయిలో కొనుగోలు చేస్తా. మాకో వర్క్‌షాప్ ఉంది. అందులో నిత్యం 50 మంది ఆడవాళ్లు రాఖీలు తయారుచేస్తారు. వేసవిలో ఈ సంఖ్య రెట్టింపు అవుతుంది. కావాల్సిన డిజైన్ ఒకటి నేను చేసిచ్చి.. కొందరికి ముడిసరకును వాళ్లింటికే పంపించి పని ఇస్తా. ఇలా పనిచేసే వారందరూ రోజుకి రూ.400 నుంచి రూ.800 వరకు సంపాదిస్తారు. ఏడాది పొడవునా పని ఉంటుంది. దేశవ్యాప్తంగా వీటిని అమ్మేందుకు మార్కెటింగ్ సిబ్బందీ ఉన్నారు. తెలంగాణతోపాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర కర్ణాటక, చత్తీస్‌గఢ్ ప్రాంతాల నుంచి మాకు ఆర్డర్లు వస్తుంటాయి. తర్వాత



వారంలోగా సరకు వాళ్లకి చేరవేసేందుకు రవాణా సంస్థలతోనూ ఒప్పందం కుదుర్చుకున్నాం. ఒక్క రాఖీలు మాత్రమే కాకుండా సంక్రాంతి సమయంలో రంగులూ, ముగ్గు పొడులు కూడా చేస్తాం. ఏటా రూ.4 నుంచి 5 కోట్ల విలువైన వ్యాపారం చేస్తున్నాం. ప్రతి వ్యాపారంలోనూ ఉన్నట్టే ఇందులోనూ సవాళ్లు ఉంటాయి. సరిగా చేయకపోతే చాలా రాఖీలు పాడవుతుంటాయి. కొన్ని అమ్ముడుపోవు. ఆ నష్టమంతా మాదే. మాకోబాబు, పాప. ఇద్దరికీ పెళ్లిళ్లయ్యాయి. బాబు మావారి వ్యాపారంలో తోడుగా ఉంటున్నాడు. ఎక్కడో తయారు చేసినవి ఇక్కడ అమ్మడం కంటే. ఇక్కడ తయారు చేసి ఇతర ప్రాంతాల్లో విక్రయించడం ద్వారా వ్యాపారాభివృద్ధి చేసుకోవచ్చు. మరికొందరికి ఉపాధి ఇవ్వగలుగుతున్నానన్న సంతృప్తి మిగిలిందంటారు రజని. ❑

## చెలి చిట్కా

నెయిల్ పాలిష్ రిమూవర్‌ను తరచూ వాడటం వల్ల గోళ్లు నునుపూ.. మరుపూ కోల్పోయి రంగుమారినట్లు కనిపిస్తున్నాయా. ఈ సారి గోళ్లకు రంగువేయకంఉడా నాలుగైదు రోజుల పాటు ఆలివ్ అయిల్‌తో గోళ్ల చుట్టూ మెల్లగా మర్దన చేసి చూడండి. ❑

# బఠాణీ బర్ఫీ



**కావలసినవి :** పచ్చి బఠాణీలు-పావుకిలో, పాలపొడి, జీడిపప్పు పొడి, ఎండుకొబ్బరి పొడి- కప్పు చొప్పున, పంచదార-2 కప్పులు, నెయ్యి-అరకప్పు, బాదం పలుకులు-చెంచా

**తయారీ :** పచ్చి బఠాణీలను ఉడికించి చల్లారాక నీళ్లు తీసేసి గ్రైండ్ చేయాలి. ఒక పాత్రలో నెయ్యివేసి బఠాణీ గుజ్జును వేయించి పక్కన పెట్టుకోవాలి. అదే పాత్రలో పంచదార తీగ పాకం తయారుచేసి.. అందులో వేయించిన బఠాణీ పేస్టు వేసి, సన్న సెగ మీద ఉడికిస్తూ తర్వాత పాలపొడి వేయాలి. ఉండ కట్టకుండా తిప్పుతుండాలి. దగ్గరపడిన తర్వాత ఎండుకొబ్బరి పొడి, జీడిపప్పు పొడి వేయాలి. పాత్రకు అంటుకోకుండా ఉన్నప్పుడు దించేయాలి. పళ్లెంలో నెయ్యి రాసి ఈ మిశ్రమాన్ని సమంగా సర్ది, పైన బాదం పలుకులు వేయాలి. చల్లారాక ముక్కలుగా చేసుకోవడమే. ❑

# పిల్లల్లో ఫిట్‌నెస్..

స్కూలు, ట్యూషన్లు, హోంవర్క్.. సమయం మిగిలితే వీడియాగేమ్స్. వీటితో పిల్లలకు శారీరక శ్రమ ఉండటం లేదు. ఆటలాడాలనే ఆసక్తి కొరవడి వారిలో ఫిట్‌నెస్ తగ్గుతోంది. ఒకేచోట గంటల తరబడి కూర్చోవడంతో కండరాలకూ కదలిక ఉండదు. దీంతో జీవక్రియలన్నీ మందకొడిగా మారుతున్నాయి. వీటిలో మార్పు రావాలంటే చిన్నారులకు వ్యాయామం తప్పనిసరి అంటున్నరు.
పెద్దవాళ్లకు శారీరక వ్యాయామం ఎంత ముఖ్యమో, పిల్లలకూ అంతే అవసరం. అప్పుడే వాళ్లు చురుగ్గా ఉంటారు. జ్ఞాపకశక్తి, ఏకాగ్రత మెరుగుపడతాయి. జీర్ణాశయ పనితీరు బాగుంటుంది. పిల్లల్లో చురుకుదనం పెంచాలంటే మైదానం, పార్కులో అవుట్‌డోర్ గేమ్స్ ఆడటంపై ఆసక్తి పెంచాలి. అది జరగాలంటే మనమూ వాళ్లతో కలిసి మైదానంలోకి వెళ్లాలి. అమ్మానాన్నతోపాటు కసరత్తులు చేయడానికి పిల్లలు కూడా సరదాగా ముందుకొస్తారు. చెమటపట్టేలా ఆడినప్పుడే శరీరంలోని వ్యర్థాలు బయటకు పోయి, అవయవాల పనితీరు బాగుంటుంది.



**వ్యాయామాలను....** ఉదయం నిద్ర లేచిన వెంటనే చిన్నచిన్న వ్యాయామాలు చేయడమెలానో పిల్లలకు చెప్పించాలి. దాంతో వాళ్ల ఆవయవాలన్నింటికీ రక్తప్రసరణ బాగా జరుగుతుంది. తేలికైనవాటిని ఎన్నిక చేసి వారికి నేర్పిస్తే చాలు. నాలుగైదు రోజుల్లో ఆసక్తి పెరిగికొనసాగిస్తారు. దీనివల్ల కండరాలు, ఎముకలు బలోపేతమై వయసుకు తగిన ఎదుగుదల కనిసిస్తుంది.

**ధ్యానంతో...** బాల్యం నుంచీ ధ్యానం, యోగా వంటివి నేర్పించాలి. పది నిమిషాలు చేసినా ఏకాగ్రత చేయడమెలాగో శిక్షణ నివ్వాలి. ఇది వారిని మానసికంగానూ బలంగా మార్చి ఆత్మవిశ్వాసాన్ని అందిస్తుంది. ఆందోళన, ఒత్తిడి వంటి వాటికి దూరంగా ఉంచుతుంది. అలాగే వ్యాయామాలను డ్యాన్స్ రూపంలోకి తీసుకొచ్చి.. ఆ వీడియోలను ఇప్పుడు యూట్యూబ్‌లో ఉంచుతున్నారు. వాటిని టివిలో పెట్టి అంతా కలిసి చేద్దాం అని మీరు ముందుకొస్తే పిల్లలూ ఉత్సాహం కనబరుస్తారు. ఇది ఆరోగ్యాన్ని పెంచడమే కాదు, పిల్లలతో మంచి అనుబంధాన్ని ఏర్పడేలా చేస్తుంది. ❑

# మొహమాటమొద్దు !

**ఇంటర్న్‌షిప్, అప్రెంటిస్‌షిప్.. చదువుకుంటూనే సంస్థల తీరును తెలుసుకోగల మార్గాలు. వీటిని రెజ్యూమ్‌కు అదనపు వెయిటేజీని ఇచ్చే మార్గాలుగానే భావించొద్దు. ఎందుకంటే ఇవి కెరియర్‌ను నిర్మించుకునే మార్గాలు కూడా కాబట్టి..**

- సంస్థనీ కళాశాలగానే భావించొద్దు. వెళ్లి కూర్చుంటే చాలు.. నేర్పుతారన్న భావనా వద్దు. తెలియని విషయమేదైనా నేరుగా వెళ్లి తెలుసుకోండి. అమ్మాయిలు.. ఏమనుకుంటారోనని వెనకాడొద్దు. ఇచ్చిన పనిని ఉత్సాహంగా సమయానికి పూర్తి చేయండి. మొత్తంగా ఉద్యోగంలానే భావించండి.
- చాలామంది వీటిని సెలవుల్లోనే ఎంచుకుంటారు. కళాశాలకు వెళుతూనే చేస్తుంటే ఆ వివరాలను సంస్థకు తెలియజేయండి. నేర్చేసుకోవాలన్న ఆరాటంలో చదువునూ నిర్లక్ష్యం చేయొద్దు. రెంటినీ సమన్వయం చేసుకోవాలి.
- నిపుణుల, అనుభవజ్ఞులతో పనిచేసే అవకాశం ఇంటర్న్‌షిప్, అప్రెంటిస్‌షిప్‌లతో దొరుకుతుంది. వాళ్లతో పరిచయం పెంచుకోండి. అలాగని వాళ్ల సమయాన్ని వృథా చేయొద్దు. వాళ్ల పని, హోదా మొదలైనవి తెలుసుకోండి. తర్వాత కనిపించినప్పుడు పలకరించినా సరి పోతుంది. కావాలంటే కెరియర్‌పరమైన సందేహాలనూ అడగొచ్చు.
- ఇక్కడ మీ ఉద్దేశం నేర్చుకోవడమే. కాబట్టి, తెలియదు అనడానికి సందేహించొద్దు. అర్థం కాని విషయాలను ప్రశ్నించండి. పైగాఇది ఎదుటివారికి మీ ఆసక్తిని తెలియజేస్తుంది. ❑

# కడుపు ఉబ్బరానికీ ముద్ర

ఆహారపు అలవాట్లు, జీవన శైలి కారణంగా వయసుతో నిమిత్తం లేకుండా ఈ మధ్య కాలంలో చాలామంది కడుపుబ్బరం బాధ పడుతున్నారు. దీన్నుంచి బయటపడటానికి మండూకీ ముద్ర ప్రయత్నించండి.
రెండు కాళ్లూ ముందుకు మడిచి వజ్రాసనంలో నిటారుగా కూర్చోవాలి. రెండు చేతులూ పిడికిలి బిగించి ఫొటోలో చూపిన విధంగా పొత్తికడుపు వద్ద ఆనించాలి.



నెమ్మదిగా శ్వాస వదులుతూ మెల్లగా ముందుకు వంటి నుదురు కింద ఆనేలా చూడాలి. ఒకవేళ మొదట్లో తల కింద ఆనించడం కష్టంగా అనిపిస్తే దిండు లాంటిది పెట్టి, దాని మీద నుదురు ఉంచాలి. అంత కూడా వంగలేదంటే సాధ్యమైనంత వరకూ వంగి మెల్లగా శ్వాసా తీసుకుంటూ యథా స్థితికి రావాలి. ఇలా మూడు నుంచి నాలుగు సార్లు చేయాలి. పొట్టఎక్కువగా ఉన్నవాళ్లు పొత్తి కడుపు మీద పిడికిలి తాకించడం ఇబ్బందిగా అనిపిస్తే అరచేతులు రెండూ ఆనించి కొన్ని రోజులు ప్రాక్టీస్ చేస్తే, తర్వాత శరీరం తేలిగ్గా వంగుతుంది. పిడికితలి ఆనించడం తేలికవుతుంది. ❑



# ఆత్మీయబంధనం



శ్రావణమాసంలో వచ్చే పౌర్ణమి విశేషమైంది. ఆ రోజు సోదరి చేత రక్షాబంధనం కట్టించుకుంటే సకల దేవతల రక్షణ ఉంటుందని మన సంప్రదాయంలో ప్రగాఢ విశ్వాసం. సనాతన ధర్మం ప్రకారం ఇంటి ఆడపడుచు శ్రీమహాలక్ష్మికి ప్రతిరూపం. సాక్షాత్తూ శక్తిస్వరూపిణి. ఆమె కట్టే రక్ష అన్ని అరిష్టాలనూ తొలగిస్తూందని నమ్మకం. దీనికి సంబంధించి మన పురాణాలు ఎన్నో దృష్టాంతాలను ఉన్నాయి. ఓసారి దేవతలు, రాక్షసులకు మధ్య సాగిన పోరులో దేవేంద్రుని శక్తి సన్నగిల్లింది. అది గమనించిన ఆయన భార్య శచీదేవి గరికపోచలను దారంలా పేని, పార్వతీపరమేశ్వరులు, లక్ష్మీపారాయణులను ప్రార్థించి, వీక్షణాది సంస్కారంతో మంత్రించి, భర్త ముంజేతికి రక్షా బంధనం కట్టింది. ఆ బంధనం ప్రభావంతో దేవేంద్రుడు విజయకేతనం ఎగురవేశాడు. ఆ నేపథ్యంలో

**యేన బద్ధో బలీ రాజా దానవేంద్రో మహాబలం ః**
**తేనత్వా మభిజధ్నామి రక్ష మా చల మా చల**

మహర్షులు ప్రతిపాదించిన ఈ ఈ రక్షాకవచ మంత్రానికి ధానశీలుడు, బలసంపన్నుడైన రాక్షసరాజు బలిచక్రవర్తిని దేవతల కోరికపై విష్ణుమూర్తి బంధించాడు. అంతటి విష్ణుశక్తిని రక్షాబంధన రూపంలో నీకు కడుతున్నాను. నీ చేతిని అంటిపెట్టుకొని ఉండే ఈ రక్షాకవచ ప్రభావంతో దేవతలందరూ నీ పక్షాన నిలిచి, ఏ ప్రమాదమూ లేకుండా నిన్ను చల్లగా చూడాలని కోరుకుంటున్నాను అనేది భావం. లోకంలో పరమపవిత్రమైన సంబంధాల్లో సోదర బంధం ఒకటి. సాక్షాత్తూ శ్రీకృష్ణపరమాత్ముడు కూడా చెల్లెలు ద్రౌపతి ఆపద వేళ 'అన్నా' అని ఆర్తితో పిలవగానే అభయహస్తమిచ్చి అదుకున్నాడు. కంసుడు ప్రాణభయంతో కఠినాత్ముడై తమకు ముప్పు తలపెట్టనప్పుడు. వసుదేవుడు అతనికి సోదర సోదరి బంధాన్ని గుర్తుచేశాడు. బావా నువ్వు ఈమెకి సోదరుడివి కదా! నీ చెల్లెలికి కానుకలు ఇవ్వాలి. చీరలు పెట్టాలి. ఆడపడుచు అని గౌరవించాలి. ఆత్మీ వచనాలతో ఆదరించాలి. కానీ ఇదేంటి? ఏవో గాలిమాటలు విని ఆ అమాయకురాలిని వధించాలని చూస్తున్నావు. అయో.. ఎంత అన్యాయం మాకు ప్రాణభిక్ష పెట్టు అంటూ వేడుకున్నాడు. ఆ మాటలకు అంతటి క్రూరాత్ముడు కూడా కరిగిపోయాడు. రామకృష్ణ పరమహంస విషయం తీసుకుంటే.. ఆయన దివ్యాంశ సంభూతడని వారి సోదరే తొలుత గుర్తించింది. ఆ ఆరాధనాభావంతో ఆమె ఆయనను బాలుడిగా ఉన్నప్పుడే పుష్ప, చందనాలతో పూజించేది. సోదరి మీది ప్రేమతో-ఆమె కాశీలో మరణించి ముక్తిని పొందే భాగ్యాన్ని కల్పించారు పరమహంస. ❑

ఆధ్యాత్మికం

# నిమిషాల్లో అలంకరిద్దాం..

**పూజలకు,వ్రతానికి ముందు నుంచీ ఎంత సన్నద్ధమయినా.. హడావుడి తప్పదు. ఇలాంటప్పుడు కొన్ని పనులను స్మార్ట్‌గా పూర్తిచేసు కోగలిగితే సమయం ఆదా అవుతుంది.**

- ఉదయం గడపలకు పసుపురాసి బొట్లు పెట్టడం తప్పదు. కానీ దానికి ఇరువైపులా పసుపు, కుంకుమ పడి పోతుంటుంది. అలా కావొద్దంటే పసుపులో కాస్త గంధం కలిపి బ్రష్ సాయంతో గడపకు రాయండి. అక్కగా అతుక్కుంటుంది దానిపై కుంకుమ పెట్టినా నిలబడుతుంది.
- గుమ్మం ముందు రంగుల ముగ్గు వేయటం కష్టంగా కనిపిస్తే చిన్న ముగ్గువేసి, పూలు, రంగులను చల్లినా అదే కళ వస్తుంది. అదీ కుదరకపోతేచిన్న ముగ్గు వేసి మధ్యలో ఉర్లి లేదా ఏదైనా ఇత్తడి పాత్ర పెట్టి నీళ్ల పోయండి. రెండు మూడు రకాల పూల రేకలు చల్లేయండి. ఎంత కళగా ఉంటుందో..
- ఒక్కోసారి పూజలకు పూలు లేకపోవచ్చు. లేదంటే తెచ్చినవి సరిపోకపోవచ్చు అలాంటప్పుడు చందనంలో ముంచి కాటన్ ఇయర్ బడ్స్‌తో దేవుడి పటాలపై పూలమాలను గీస్తే సరి. నిండుగా కనిసిస్తాయి.
- గుమ్మాలకు తోరణాలు కట్టడానికీ, అలంకరణకీ తాజా పూలు దొరక్కపోతే కంగారు పడిపోవద్దు. రెడీమేడ్ పూల మాలలు వాడేయొచ్చు. వాటిని గుమ్మాలకూ, పూజ వెనుక గోడకూ వేలాడదీసిన అందంగా కనిపిస్తాయి. అవీ లేకపోతే మామిడి ఆకులను ఒకదాని మీద ఒకటి ఉంచి, మధ్యలో ఓ పువ్వు ఉంచి కుట్టినా అందంగా కనిపిస్తుంది. కుట్టడం ఇబ్బంది అనుకుంటే స్టాప్లర్‌తో కుట్టినా చిటికెలో పని పూర్తవుతుంది. అయితే తర్వాత వాటిని జాగ్రత్తగా తొలగించడం మాత్రం తప్పనిసరి. ❑



# కొలాజెన్ క్యారెట్



**వయసు పెరిగేకొద్దీ ముఖంపై ముడతలు, గీతలు సాధారణమే. దీనికి క్యారెట్ మంచి పరిష్కారమంటున్నారు ని**

- క్యారెట్‌లో ఎ, కె,బి 6 విటమిన్లు, బయోటిన్, మినరల్స్, బీటా కెరొటిన్ గుణాలెక్కువ. దీన్ని రోజూ ఆహారంలో భాగం చేసుకుంటే మధుమేహ ప్రమాదమండదు. పీచు యాసిడ్లను అదుపులో ఉంచడమే కాదు.. అజీర్తినీ నిరోధిస్తుంది.
- దీనిలో ఉండే కెరొటినాయిడ్స్, బయోయాక్టివ్ ఫ్లెవనాయిడ్లు కణాల ఆరోగ్యానికి చాలా మంచిది. నేరుగా తీసుకున్నా, ఉడికించి తీసుకున్నా చర్మానికి మంచిదే. విటమిన్ ఎ.. కణాలు, కొలాజెన్ ఉత్పత్తికీ సాయపడుతుంది. కళ్ల ఆరోగ్యానికీ మేలు చేస్తుంది. విటమిన్ సి ఇమ్యూనిటీని పెంచుతుంది.
- క్యారెట్‌లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, పొటాషియం గుండె, మెదడు, మూత్రపిండాల ఆరోగ్యానికి చాలా మంచివి. రక్తపోటును అదుపులో ఉంచుతాయి. ఒత్తిడిని దూరంగా ఉంచడమే కాకుండా టాక్సిన్లను బయటికిపంపి కాలేయాన్నీ ఆరోగ్యంగా ఉంచుతాయి. ❑

బిడబ్ల్యూఎఫ్ ర్యాంకింగ్స్..

# కెరీర్‌లో ఉత్తమ ర్యాంక్ అందుకున్న హెచ్‌ఎస్ ప్రణయ్

**హైదరాబాద్, ఆగస్టు 29:** ఇటీవల ముగిసిన ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో కాంస్య పథకం సాధించిన భారత షట్లర్ హెచ్‌ఎస్ ప్రణయ్ కెరీర్‌లో అత్యుత్తమ ర్యాంక్ అందుకున్నాడు. మంగళవారం బ్యాడ్మింటన్ వరల్డ్ ఫెడరేషన్ (బిబ్ల్యూఎఫ్) విడుదల చేసిన ర్యాంకింగ్స్‌లో ప్రణయ్ మూడు స్థానాలకు ఎగబాకి ఆరో ర్యాంక్‌కు చేరుకున్నాడు. కెరీర్‌లో అతడికిదే అత్యుత్తమ ర్యాంక్ గతంలో అతడు ఏడోర్యాంక్‌లో నిలిచాడు. ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్స్ క్వార్టర్స్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ విక్టర్ అక్సెల్సెన్ (డెన్మార్క్)పై సంచలన విషయం సాధించి సెమీస్ చేరిన ప్రణయ్ .కున్లావత్ వితిద్సన్ (థాయ్‌లాండ్ )చేతిలో ఓడి కాంస్యతో సరిపెట్టుకున్నాడు. ఇక, పురుషుల సింగిల్స్‌లో ఇతర భారత షట్లర్ల ర్యాంకింగ్స్ విషయానికొస్తే.. లక్ష్యసేన్ ఒకస్థానం నష్టపోయి 12వ స్థానంలో నిలిచాడు. కిదాంబి శ్రీకాంత్ ప్రపంచ ఛాంపియన్స్‌లో మొదటిరౌండ్‌లోనే నిష్క్రమించినా 20వ స్థానాన్ని నిలబెట్టుకున్నాడు. మహిళా సింగిల్స్‌లో పివిసింధు ఒకస్థానం ఎగబాకి 14వ ర్యాంక్‌లో నిలిచింది. రెండుసార్లు ఒలింపిక్స్ పతకాలు సాధించిన సింధు ఈఏడాది ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో ఒక్క విజయమైనా సాధించకుండానే ఇంటిముఖం పట్టింది. తొలిరౌండ్‌లో బైలభించడంతో నేరుగా రెండోరౌండ్‌లో ఆడేందుకు అవకాశం దక్కించుకున్న సింధు..నొజోమి ఒకుహార (జపాన్)తో మ్యాచ్‌లో ఒక్కగేమ్ అయినా నెగ్గకుండానే పరాజయం పాలైంది. పురుషుల డబుల్స్‌లో సాత్విక్ -చిరాగ్ ద్వయం ప్రపంచ రెండోర్యాంకు నిలబెట్టుకోగా మహిళా డబుల్స్ గాయత్రి గోపిచంద్ -ట్రీసా జాలీ జోడి రెండు స్థానాలు మెరుగై 17వ ర్యాంకు దక్కించుకుంది.



## మెదటిరెండు మ్యాచ్‌లకు కె.ఎల్ రాహుల్ దూరం



**హైదరాబాద్, ఆగస్టు 29:** నేటినుంచి ఆసియాకప్ 2023 పోటీలు ప్రారంభం కానున్నాయి. వికెట్ కీపర్ కెఎల్ రాహుల్ ఐపిఎల్‌లో గాయపడినా ఆసియాకప్‌లో జట్టులో చోటు దక్కించుకున్నాడు. అయితే ఈటోర్నిలక్ష మొదటిరెండు మ్యాచ్‌లకు కెఎల్ రాహుల్ అందఉబాటులో ఉండట్లేదు. ఈవిషయూన్ని ప్రధాన కోచ్ రాహుల్ ద్రవీడ్ వెల్లడించారు. "ు కెఎల్ రాహుల్ వేగంగా కోలుకుంటున్నాడు. కానీ , పాకిస్థాన్ ,నేపాల్‌తో జరిగే మొదటిరెండు మ్యాచ్‌లకు అందుబాటులో ఉండడు "అని పేర్కొన్నాడు. అసియా కప్‌లో భారత్ ...సెప్టెంబర్ 2న పాకిస్థాన్‌తో , అదెనెల 4న నేపాల్‌తో తలపడనుందది. ఆసియాకప్ జట్టును ప్రకటించినప్పుడు కెఎల్‌రాహుల్ చిన్నగాయంతో బాధపడుతున్నాడని ఛీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ పేర్కొన్న సంగతి తెలిసిందే. ఈసారి ఆసియాకప్‌కు పాకిస్థాన్ ,శ్రీలంక ఆతిథ్యం ఇవ్వనున్నాయి. పాక్‌లో నాలుగు మ్యూచ్‌లు సెప్టెంబర్ 6నుంచి ఉంటాయి. సెప్టెంబర్ 17న ఫైనల్ మ్యూచ్ ఉంటుంది.



ఆట

# నేటి నుంచి ఆసియా కప్ ప్రారంభం

**హైదరాబాద్, ఆగస్టు 29 ప్రభాతవార్త:** మినీ టోర్నీకి సర్వం సిద్ధమైంది. ఆసియా ఖండంలోని ఆరు దేశాలు తలపడే ఆసియా కప్ బుధవారం నుంచి ప్రారంభం కానుంది. తొలిసారి 1984లో మొదలైన ఆసియా కప్ ఎన్నో కష్టాలను ఓర్చి మరీ ముందుకు సాగుతోంది. దాదాపు 40 ఏళ్ల కిందట మొదలై..అడ్డంకులు ఎదురైనా తన ఉనికిని కాపాడుకుంటూ ముందుకు సాగుతోంది. ఆసియా దేశాల మధ్య క్రికెట్ సంబంధాలు ఉన్నతస్థాయికి చేరుకొనేలా ఆసియా క్రికెట్ కౌన్సిల్ ఆలోచనల నుంచి పుట్టుకొచ్చిందే ఈ మినీ టోర్నీ. తొలుత కేవలం మూడు జట్లతోనే ప్రారంభమై..ప్రస్తుతం ఆరు టీమ్‌లతో నిర్వహించే స్థాయికి ఎదిగింది. ప్రతి రెండేళ్లకొకసారి ఆసియా కప్‌ను నిర్వహించాలని తొలుత భావించినా..కొన్నిసార్లు ఇతర కారణాల వల్ల వాయిదా పడిన సందర్భాలు ఉన్నాయి. మరి ఇలాంటి మినీ టోర్నీ ఎప్పుడెప్పుడు జరిగింది..అత్యధిక మ్యాచ్‌లు ఆడిన భారత క్రికెటర్లు ఎవరు?

తొలిసారి 1984లో ఆసియా కప్ ప్రారంభమైంది. ఆ తర్వాత 1986, 1988, 1990 వరకు ప్రతి రెండేళ్లకొకసారి నిర్వహించేవారు. అయితే, దాదాపు ఐదేళ్ల తర్వాత 1995లో మళ్లీ టోర్నీ పునర్‌ప్రారంభమైంది. మళ్లీ రెండేళ్లకు 1997లో జరిగిన టోర్నీని.. మూడేళ్ల వ్యవధి తర్వాత 2000వ సంవత్సరంలో నిర్వహించారు. వివిధ కారణాల వల్ల టోర్నీని 2004లో నిర్వహించారు. మరో నాలుగేళ్లకు 2008లో జరిగిన ఆసియా కప్ ఆ తర్వాత ప్రతి రెండేళ్లకొకసారి 2010, 2012, 2014, 2016 నిర్వహించారు. మళ్లీ నాలుగేళ్ల వ్యవధి వచ్చేయడంతో 2022లో ఆసియా కప్‌ను నిర్వహించారు. కేవలం రెండుసార్లు మాత్రమే 2016, 2022లో టీ20 ఫార్మాట్‌లో ఆడారు.

**కెప్టెన్‌గా ధోనీ..ప్లేయర్‌గా మహేల...**

ఇప్పటి వరకు జరిగిన గోర్నీల్లో అత్యధిక మ్యాచ్‌లు ఆడిన ప్లేయర్ మహేల జయవర్ధెనె. మొత్తం 28 మ్యాచ్‌లు ఆడాడు. ఆ తర్వాత సనత్ జయసూర్య 25 మ్యాచ్‌లు ఆడి 1220 పరుగులు చేశారు. ఇతే ఆసియా కప్‌లో టాప్ స్కోరర్. ఇక కెప్టెన్‌గా ఎక్కువ మ్యాచ్‌లకు నాయకత్వం వహించిన రికార్డు ఎంఎస్ ధోనీ పేరిట ఉంది. ఆసియా కప్‌లో భారత్ ఆడిన 14 మ్యాచులకు కెప్టెన్సీ చేపట్టారు. రోహిత్‌శర్మ ప్లేయర్‌గా ఇప్పటి వరకు 22 మ్యాచ్‌లు ఆడాడు.ఇందులో గతేడాది కెప్టెన్‌గా చేసిన ఐదు మ్యాచ్‌లకు ప్రాతినిధ్యం వహించారు. ఈసారి కూడా రోహిత్ నాయకత్వంలోనే భారత్ ఆడనుంది.

**అత్యధికంగా మ్యాచ్‌లు ఆడిన భారత క్రికెటర్లు వీరే..**

-క్రికెట్ దిగ్గజం సచిన్ డెండూల్కర్ ఇప్పటి వరకు భారత్ తరపున అత్యధిక మ్యాచ్‌లు ఆడాడు. సచిన్ 23 మ్యాచ్‌లు 971 పరుగులు సాధించాడు. ఇవన్నీ వన్డేలు కావడం విశేషం.

-ప్రస్తుత కెప్టెన్ రోహిత్‌శర్మ ఆసియా కప్‌లో 22 వన్డేలు ఆడాడు. అయితే మరో పది మ్యాచ్‌లు టి20 ఫార్మాట్‌లో ఆడటం విశేషం. అన్ని మ్యాచ్‌లను లెక్కలోకి తీసుకుంటే మహేల జయవర్తెనె (28 మ్యాచ్) కంటే రోహిత్ శర్మనే అత్యధిక మ్యాచ్‌లు ఆడినట్లు

-కెప్టెన్ కూల్ ఎంఎస్ ధోని 19 వన్డేలు, ఐదు టీ20లు ఆడాడు. ఇందులో 14 వన్డేలకు కెప్టెన్‌గా చేశాడు. ఐదు టి20లూ అతడి సారథ్యంలోనే టీమ్‌ఇండియా తలబడంది.

-మాజీ కెప్టెన్ అజారుద్దీన్ కూడా 18 ఆసియా వన్డే మ్యాచ్‌లు ఆడాడు. మిడిలార్డర్‌లో వచ్చే అజారుద్దీన్ మొత్తం 468 పరుగులు చేశారు. కొన్ని మ్యాచ్‌లకు సారధిగా వ్యవహరించాడు.

-స్పిన్ దిగ్గజం అనిల్ కుంబ్లే ఆసియా కప్‌లో 15 మ్యాచ్‌లు ఆడాడు. అయితే, ఇక్కడ కుంబ్లే ప్రదర్శన ఏమంత గొప్పగా లేదు. కేవలం 14 వికెట్లను మాత్రమే పడగొట్టాడు.

-ప్రస్తుత ఆసియా కప్ జట్టులో ఉన్న రవీంద్ర జడేజా ఇప్పటి వరకు 14 వన్డేలు ఆడాడు. ఆల్‌రౌండర్ పాత్ర పోషించే జడ్డూ 157 పరుగులు, 19 వికెట్లు తీశాడు. ఈసారి కప్‌ను సాధించడంలో జడేజా కీలక పాత్ర పోషించాలని అభిమానులు ఆశిస్తున్నారు. అలాగే ఏడు టీ20లూ అడాడు.

-ప్రస్తుత ప్రధాన కోచ్ రాహుల్ ద్రవిడ్ (13)తోపాటు గౌతమ్ గంభీర్, సౌరభ్ గంగూలీ, వీరేంద్ర సెహ్వాగ్ కూడా పదమూడేసి మ్యాచ్‌లు ఆడాడు. ఇర్ఫాన్ పఠాన్ (12), దినేశ్ కార్తిక్ (12)లు తర్వాతి స్థానాల్లో ఉన్నారు.

-టీమ్‌ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ 11 వన్డేలు ఆడాడు. మరో పది టీ20ల్లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించాడు. ఇందులో కొన్ని మ్యాచ్‌లకుఉ కెప్టెన్‌గా వ్యవహరించాడు. వన్డేల్లో మొత్తం 613 పరుగులు చేసిన విరాట్ ఈసారి మరింత దూకుడుగా ఆడతాడనడంలో సందేహం లేదు.

# ప్రపంచ పోలీసు క్రీడల్లో ఐదు పతకాలు సాధించిన మహిళా డిసిపి శ్రీబాల

## ఘనంగా సత్కరించిన డిజిపి అంజనీ కుమార్

**హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** కెనెడాలోని విన్నిపెగ్‌లో జూలై 28వ తేదీ నుంచి ఆగస్టు ఆరవ తేదీ వరకు జరిగిన ప్రపంచ పోలీసు, అగ్నిమాపక విభాగం క్రీడల్లో రాచకొండ కమిషనరేట్‌లో రోడ్ సేఫ్టీ విభాగం డిసిపిగా వున్న శ్రీబాల ఐదు పతకాలు సాధించారు. ఈ సందర్భంగా శ్రీబాలను మంగళవారం నాడు డిజిపి అంజ నీ కుమార్ తన కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. తెలంగాణకు చెందిన మహిళా డిసిపి ప్రపంచ పోలీసు క్రీడల్లో పోటీపడి ఐదు పతకాలు సాధించడంపై డిజిపి ఈ సందర్భంగా సంతోషం వ్యక్తం చేయడంతో పాటు ఆమెను అభినందించారు. భవిష్యత్తులో శ్రీబాల మరిన్ని పతకాలు సాధించి తెలంగాణ పోలీసు శాఖ పేరును మరి ంత ఎత్తుకు తీసుకువెళ్లాలని ఈ సందర్భంగా డిజిపి ఆకాంక్షించారు. ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాలకు చెందిన ఎనిమిది వేల మందికి పైగా పోలీసు, అగ్నిమాపక వి భాగాల క్రీడాకారులు పాల్గొన్న ఈ పోటీల్లో డిసిపి శ్రీబాల టేబుల్ టెన్నిస్‌లో 40 ఏళ్ల పైబడిన విభాగంలో మహిళల డబుల్స్, మిక్స్‌డ్ డబుల్స్‌లో రజత పతకాలు, సింగిల్స్ విభాగంలో కాంస్య పతకం, బ్యాట్మింటన్‌లో 40 ఏళ్ల పైబడిన విభాగంలో సింగిల్స్‌లో బంగారు పతకం, మిక్స్‌డ్ డబుల్స్‌లో కాంస్య పతకం సాధించారు. కాగా 2022లో ప్రపంచ పోలీసు క్రీడల్లో శ్రీబాల టేబుల్ టెన్నిస్‌లో రజత, కాంస్య పతకాలు సాధించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పోలీసు సంక్షేమ క్రీడల విభాగం అదనపు డిజి అభిలాష్ బిస్త్, శాంతి భద్రతల అదనపు డిజి సంజయ్ కుమార్ జైన్ తదితరులు పాల్గొన్నారు.



ఐదు పతకాలు సాధించిన మహిళా డిసిపి శ్రీబాలను సత్కరిస్తున్న తెలంగాణ డిజి పి అంజనీ కుమార్

# బైజూస్ నుంచి ఉన్నతోద్యోగులు ఔట్

**బెంగళూరు, ఆగస్టు 29:** ఆర్థిక కష్టాలతో సతమత మవుతున్న ప్రముఖ ఎడ్‌టెక్ సంస్థ బైజూస్‌లో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. సంస్థ 'చీఫ్ బిజినెస్ ఆఫీసర్ (సిబిఒ)' ప్రత్యూష అగర్వాల్ సహా మరో ఇద్దరు ఉన్నతోద్యోగులు రాజీనామా చేశారు. బైజూస్ వ్యాపారం, కార్య కలాపాలను పునర్ వ్యవస్థీకరిస్తున్నట్లు కంపెనీ అధికార ప్రతినిధి మంగళవారం వెల్లడించారు. ప్రత్యూష 2022 ఫిబ్రవరిలో బైజూస్‌లో చేరారు. అంతకుముందు ఆమె జీ ఎంటర్‌టైన్‌మెంట్ ఎంటర్‌ప్రైజెస్‌లో పనిచేశారు. మరో ఇద్దరు ఉన్నతోద్యోగులు హిమాన్షు బజాజ్, ముకుట్ దీపక్ కూడా కంపెనీని వీడారు. ఒకప్పుడు భారత్‌లో అత్యంత విలువైన అంకుర సంస్థగా ఉన్న బైజూస్ గత కొంతకాలంగా తీవ్ర ఒడుదుడుకులు ఎదుర్కొంటున్న విషయం విదితమే. ఈ క్రమంలోనే పునర్వ్యవస్థీకరణ ప్రణాళికను అమలు చేస్తోంది. అందులో భాగంగా నాలుగు బిజినెస్ విభాగాలను కె-10, ఎగ్జామ్ ప్రెప్ అనే రెండు భాగాలుగా మార్చారు. గత కొంతకాలంగా ఆర్థిక కష్టాలతో పాటు పలు న్యాయపరమైన చిక్కులు కూడా బైజూస్‌ను చుట్టుముట్టాయి. కరోనా నుంచి కోలుకోవడంతో ఆన్‌లైన్ విద్యకు గిరాకీ తగ్గుతున్న తరుణంలో ఈ పరిణా మాలు చోటు చేసుకున్నాయి. దీంతో కష్టాలు మరింత తీవ్రమయ్యాయి. ఈ క్రమంలో ఈ యేడాది అనేక మంది ఉద్యోగులను కంపెనీ తొలగిం చింది. 2025 వరకు కొనసాగాల్సిన ఆడిట్ సంస్థ డెలాయిట్ కూడా మధ్యలోనే నిష్క్ర మించింది. అంతర్గతంగా పాలనాపరమైన లోపాల ను అధిగమించేందుకు ప్రముఖ వ్యాపారవేత్త మోహన్‌దాస్ పాయ్, ఎస్‌బిఐ, మాజీ చైర్మన్ రజనీష్ కుమార్‌తో కంపెనీ ఈ సలహా మండలిని ఏర్పాటు చేసింది.

## కొత్త బ్రాండ్‌తో టాటా 'ఈవీ'లు

**న్యూఢిల్లీ, ఆగస్టు 29:** విద్యుత్ వాహనాలకు ఆదరణ పుంజుకుంటున్న నేపథ్యంలో వాహన తయారీ సంస్థ టాటా మోటార్స్ కీలక నిర్ణయం తీసుకుంది. తమ సంస్థ నుంచి వచ్చే ప్రయాణికుల విద్యుత్ వాహనాను 'టాటాడాట్‌ఈవీ' పేరిట తీసుకు రానున్నట్లు ప్రకటించింది. 2026 నాటికి పది రకాల విద్యుత్ వాహనాలను విడుదల చేయాలని కంపెనీ ఇప్పటికే లక్ష్యంగా నిర్దేశించుకుంది. ఈవీలకు ఆదరణ పెరుగుతున్న నేపథ్యంలో వినియోగదారులు కొత్తదనాన్ని కోరుకుంటున్నారని టాటా మోటార్స్ తెలిపింది. ఈనేపథ్యంలో బ్రాండ్ నుంచి కార్లలోని ఫీచర్ల వరకు అన్నీ కొత్తగా ఉండాలని ఆశిస్తున్నారని వివరించింది. టాటాడాట్‌ఈవీ అనే కొత్త బ్రాండ్ తమ విద్యుత్ వాహన వ్యాపారానికి కొత్త గుర్తింపునిస్తుందని ఆశిస్తున్నట్లు తెలిపింది. దీంతో తాము కొత్త శకంలోకి అడుగుపెడుతున్నట్లు 'టాటా ప్యాసింజర్ ఎలక్ట్రిక్ మొబిలిటీ' మార్కెటింగ్ విభాగాధిపతి వివేక్ శ్రీవాస్తవ అన్నారు. టాటా మోటార్స్‌కు అనుబంధ సంస్థగా ఉన్న 'టాటా ప్యాసింజర్ ఎలక్ట్రిక్ మొబిలిటీ లిమిటెడ్' 2026 నాటికి రెండు బిలియన్ డాలర్లు పెట్టుబడిగా పెట్టాలని లక్ష్యంగా పెట్టుకుంది. తద్వారా పది కొత్త విద్యుత్ వాహనాలను తీసుకొచ్చేందుకు ప్రణాళికలు రచించింది. వీటితో పాటు దేశవ్యాప్తంగా విద్యుత్ వాహనాలకు కావాల్సిన మౌలిక సదుపాయాలను కూడా అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. 2023 నాటికి తమ వాహన విక్రయాల్లో సగం వాటా ఎలక్ట్రిక్ వాహనాలదే ఉండాలని లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుతం ఈ కంపెనీ నెక్సాన్, టియాగో, టిగోర్, ఎక్స్‌ప్రెస్-టి వంటి మోడళ్లలో విద్యుత్ వేరియంట్లను విక్రయిస్తోంది.

## టయోటా తయారీ ప్లాంట్ల మూసివేత..


**టోక్యో, ఆగస్టు 29:** ప్రముఖ కార్ల తయారీ సంస్థ టయోటా జపాన్‌లోని తమ 14 తయారీ కేంద్రాలను మంగళవారం మూసివేసింది. విడిభాగాల ఆర్డర్లను పర్యవేక్షించే కంప్యూటర్ వ్యవస్థలో లోపం తలెత్తడమే అందుకు కారణమని కంపెనీ తెలిపిం ది. ప్రాథమిక పరిశీలన తర్వాత ఇది సైబర్ దాడి కాకపోవచ్చునని సంస్థ ఓ అంచ నాకు వచ్చింది. అయితే ఈ సాంకేతిక లోపా నికి కారణ మేంటనే విషయంపై విచారణ జరుపుతున్నామని తెలిపింది. తయారీ కార్యకలాపాలను తిరిగి ఎప్పుడు పునరుద్ధరిస్తారనే విషయాన్ని మాత్రం టయోటా స్పష్టంగా వెల్లడించలేదు. ఏయే మోడల్ కార్ల తయారీ నిలిచి పోయిందో చెప్పడానికి నిరాకరించింది.



ఆసియా లో పలు దేశాల్లోని టయోటా తయారీ కేంద్రాల్లో ఇప్పటికే ఉత్పత్తి నెమ్మదిగా సాగుతోంది. కరోనా ఆంక్షలు, సెమీ కండక్టర్ల కొరతతో తయారీ నెమ్మదించింది. గతంలోనూ ఓ సారి టయోటా ఇదే తరహాలో తయారీని నిలిపి వేసింది. అప్పుడు దాదాపు 13వేల కార్లను తయారు చేయగలిగే సమయాన్ని నష్టపోయినట్లు కంపెనీ అప్పట్లో ప్రకటించింది. విడిభాగాలు సరఫరా చేసే ఓ కంపెనీ అంతర్గత సాఫ్ట్‌వేర్‌పై సైబర్‌దాడి జరగటమే అప్పటి మూసివేతకు కారణం.

# సుప్రీంలో అదానీ కేసు విచారణ వాయిదా!


**న్యూఢిల్లీ, ఆగస్టు 29:** ఈ యేడాది జనవరి నెలలో అమెరికాకు చెందిన హిండెన్‌బర్గ్ రీసెర్చ్ చేసిన ఆరోప ణలపై సెబి విచారణ చేస్తోంది. ఇందులో అదానీ గ్రూప్ స్టాక్ మానిప్యులేషన్, మోసపూరిత లావాదేవీలు, ఇతర అంశాలను ఎత్తిచూపింది. ఈ విచారణపై ఆగస్టు 25న సెబి కోర్టుకు తన స్టేటస్ రిపోర్ట్ సమర్పించిన విషయం విదితమే. అయితే మార్కెట్ రెగ్యులేటర్ సెబి సమర్పించిన స్టేటస్ రిపోర్ట్‌కు సంబంధించి అదానీ-హిండెన్‌బర్గ్ కేసులో విచారణను సుప్రీంకోర్టు వాయిదా వేసింది. భారత ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం ఆర్టికల్ 370 రద్దును సవాలు చేస్తూ దాఖలైన విచారణను కొనసాగిస్తోంది. తొలుత సుప్రీం ధర్మాసనం ఆగస్టు 14లోపు దర్యాప్తు నివేదికను సమర్పించాలని కోరగా, సెబి అందుకు అదనంగా మరో 15 రోజుల పాటు గడువును కోరింది. సెబి నివేదిక లోని అంశాలు ఇంతవరకు బహిరంగ పరచబడలేదు. అయితే అదానీ గ్రూప్ కార్యకలా పాల్లోని వివిధ అంశాలకు సంబంధించి మొత్తం 24 పరిశోధనలను కలిగి ఉన్న విస్తృతమైన దర్యాప్తు పురోగతిపై సెబి దర్యాప్తు పత్రం వెలుగునిస్తుందని వివిధ నివేదికలు తెలిపాయి. మొత్తం 24 పరిశోధనల్లో 22 ఇప్పటికే వాటి ముగింపుకు చేరుకున్నాయి. ఫలితంగా తుది విచారణ నివేదికలు జారీ చేయబడ్డాయి. సమ్మేళనంలో విదేశీ పెట్టుబడిదారులు పెట్టుబడులు పెట్టడం వెనుక ఉన్న అసలు యజమానులపై 5 టాక్స్ హెవెన్స్ నుంచి అందాల్సిన సమాచారం కోసం వేచి ఉన్నట్లు సెబి సుప్రీంకోర్టుకు తెలిపింది. విదేశీ రెగ్యులేటర్ల నుంచి ముఖ్యమైన సమాచారాన్ని స్వీకరించడంపై మధ్యంతర నివేదికకు సంబంధించిన చర్య కొన సాగుతోంది. ఈ కీలకమైన విదేశీ డేటా అందుబాటులోకి వచ్చిన తర్వాత తన చర్యలను ఖరారు చేస్తామని సెబి వెల్లడించింది. సెబి దర్యాప్తు ప్రారంభ దశలో అదానీ సంస్థలకు సంబంధించిన 13 అంతర్జాతీయ సంస్థలపై దృష్టిసారించింది.



# వాణిజ్యం

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఆగస్టు 29:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం స్వల్ప లాభాలతో ముగిసాయి. దీంతో వరుసగా రెండో రోజూ లాభాలు నమోదయ్యాయి. ఉదయమే స్వల్ప లాభాలతో ట్రేడింగ్ ప్రారంభించిన సూచీలు, చివరికి సెన్సెక్స్ 79.22 పాయింట్లు పెరిగి 65,075.82 పాయింట్ల వద్ద నిలవగా, నిఫ్టీ కూడా 36.60 పాయింట్లు పుంజుకొని 19,342.65 పాయింట్ల వద్ద నిలిచింది. టాటా స్టీల్, టెక్ మహీంద్రా, ఎన్‌టిపిసి, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, అల్ట్రాటెక్ సిమెంట్స్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, టైటాన్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. భారతీ ఎయిర్‌టెల్ హిందూస్థాన్ యూనిలీవర్, యాక్సిస్ బ్యాంకు, రిలయన్స్ ఇండస్ట్రీస్, సన్ ఫార్మా, కోటాక్ మహీంద్రా బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఐసిఐసిఐబ్యాంకు, ఐటిసి షేర్లు నష్టాల్లో ముగిసాయి. యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియాకు చెందిన 21.6 లక్షల షేర్లు మంగళవారం చేతులు మారాయి. కంపెనీ షేరు విలువ 5.98శాతం క్షీణించి రూ.86.55 వద్ద నిలిచింది. యుఎఇ కేంద్రంగా పనిచేస్తున్న వస్త్ర తయారీ కంపెనీ అట్రాకోను గోకల్‌దాస్ ఎక్స్‌పోర్ట్స్ 55 మిలియన్ డాలర్లకు కొనుగోలు చేయనుంది. ఈ నేపథ్యంలో గోకల్ దాస్ షేరువిలువ 20శాతం పెరిగిరూ.735.35 వద్ద అప్పర్ సర్క్యూట్‌కి చేరింది. హీరోమోటో కార్ప్ మంగళవారం కరిజ్మా ఎక్స్‌ఎంఆర్ బైక్‌ను విడుదల చేసింది. కంపెనీ షేరు 1.80 శాతం పెరిగి రూ.2,984.55 వద్ద నిలిచింది.




## వారానికి 3 రోజులు ఆఫీస్‌కు రావాల్సిందే: అమెజాన్ హెచ్చరిక

**న్యూఢిల్లీ, ఆగస్టు 29:** కరోనా పరిస్థితుల కారణంగా కార్పొరేట్ సంస్థలు ఉద్యోగులను వర్క్ ఫ్రమ్ హోం చేసేందుకు అనుమతించాయి. ప్రస్తుతం కరోనా ప్రభావం తగ్గుముఖం పట్టడంతో వారు ఆఫీసులకు వచ్చి పనిచేయాలని సంస్థలు సూచిస్తున్నాయి. అయితే కొన్ని సంస్థల ఉద్యోగులు మాత్రం కంపెనీ ఆదేశాలను పట్టించుకోవడం లేదు. ఈ క్రమంలోనే ఆయా సంస్థలు ఉద్యోగులకు ఆదేశాలు జారీచేస్తున్నాయి. తాజాగా అమెజాన్ సిఇఒ యాండీ జెస్సీ ఉద్యోగులకు హెచ్చరికలు జారీచేశారు. వారంలో మూడు రోజులు తప్పనిసరిగా ఆఫీస్‌కు రావాలని ఆదేశించారు. ఒకవేళ ఎవరైనా ఉల్లంఘిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. 'ఇకపై వర్క్ ఫ్రమ్ హోం చేయడం కుదరదు. వారంలో మూడు రోజులు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఆఫీసుకు రావాలి. ఇది సంస్థ నిబంధన. ఈ నియమావళి పాటించడం ఇష్టం లేని వారు సంస్థ నుంచి వెళ్లిపోవచ్చు' అని కంపెనీ అంతర్గత సమావేశంలో ఉద్యోగులకు హెచ్చరికలు జారీచేసింది. ఈ యేడాది ఫిబ్రవరి లోనే ఉద్యోగులు మే నెల నుంచి వారంలో మూడు రోజులు కార్యాలయాలకు రావాలని అమెజాన్ సూచించింది. అయితే కంపెనీ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ అప్పట్లో కొంత మంది ఉద్యోగులు రాజీనామా చేశారు. దీంతో కంపెనీ ఆ నిర్ణయంపై కాస్త వెనక్కి తగ్గినా, మరోసారి ఉద్యోగులు ఆఫీసుకు రావాల్సిందేనని స్పష్టమైన ఆదేశాలు జారీచేసింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.